701737

VISALAANDHRA, VIJAYAWADA-4. Phone 376

* * * Regd No. M- 203

మీకిష్టమైన నూనెలోనాడబెట్టుడు
కాష్మీర్-కుసుం
తేజములను పెరిగించును అకాలనెరసుమాయమగును.
చర్మము ఉపద్రవములకు సౌంటులక్స్ చర్మము అపాయములకు
మ్యులాయ్
కొద్ది లేక్షణమైన ఉదువర్తులు మరువాసనలు ఉపయోగించు ఉత్పత్తులకు
సంజీవగూడు వంట్లపాడి ఓ అపూర్వ ఔషధములు
మీకు స్టాకిస్టుగా వుండుటకు మీకిష్టమేనా ?

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 121] విజయవాడ • 15-7-1964 బుధవారం [4 పేజీలు 7 పై.

తీండిగింజల టోకువ్యాపారాన్ని, బ్యాంకులనూ, జాతీయంచేయాలని దేశవ్యాపిత ఉద్యమం

భారత కమ్యూనిస్టుపార్టీ త్వరలోనే ప్రారంభించనున్నదని చైర్మన్ శ్రీ డాంగే ప్రకటన

జలంధర్, జూలై 13

ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనీ, బ్యాంకులను జాతీయం చేయాలనీ, కమ్యూనిస్టుపార్టీ త్వరలోనే దేశ వ్యాపిత ఉద్యమం ప్రారంభిస్తుందని భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్ ఏ డాంగే నేడిచ్చట ప్రకటించారు

ఆహారధాన్యాల చట్టా వ్యాపారం నిషేధంకోసం కూడా పార్టీ ఆందోళన సాగిస్తుందని శ్రీ డాంగే తెలియజేశారు

నిన్న ఇచ్చట జరిగిన పంజాబురాష్ట్ర పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ యీ విషయం చెప్పాడు

ఏడవ పార్టీ మహాసభకు జాతీయసమితి తయారుచేసిన ముసాయిదా కార్యక్రమాన్ని వివరిస్తూ, సోషలిజం స్థాపించటానికి భారత దేశం తన స్వంత విప్లవకర మార్గాన్ని చేపట్టాలనీ, ఇతర దేశాలను అనుకరించటంద్వారా ఏ దేశమూ సోషలిజం స్థాపించలేదనీ శ్రీ డాంగే నొక్కి వక్కాణించారు.

పార్టీలో తీవ్ర అభిప్రాయ భేదాలు ఉన్నప్పటికీ పార్టీలోచీలికకు యివేకారణాలనటం నిజం కాదన్నారు పార్టీలోని మైనారిటీవర్గం మెజారిటీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలనే సూత్రాన్ని అందరూ పాటించినందుననే గతంలో పార్టీలో ఇటువంటి భేదాభిప్రాయాలు ఉన్నా, అవి పార్టీ చీలిపోవటానికి దారితీయలేదనీ, కాని నేటి పరిస్థితి పూర్తిగా వేరనీ శ్రీ డాంగే తెలియజేశారు.

వివిధ దేశాలలోని కమ్యూనిస్టుపార్టీలలో చైనా కమ్యూనిస్టు నాయకుల సిద్ధాంతాలు అంగీకరించివారు, మైనారిటీగావున్నకారణాన తమతమ పార్టీల నాయకత్వాన్ని చేజిక్కించుకోలేక పోయినట్లయితే, వారంతా చీలిపోయి పోటీపార్టీలు స్థాపించ వలసిందిగా చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకులు పిలుపివ్వడమే భారత కమ్యూనిస్టుపార్టీలో ఇప్పుడేర్పడిన చీలికకు అసలు కారణమని శ్రీ డాంగే అన్నారు.

పార్టీలో చీలికను అరికట్టటానికి జాతీయ సమితి తన శక్తి కొలదీ కృషి చేసిందనీ, వప్పెందు చేయబడిన నాయకులు, భారత కమ్యూనిస్టు పార్టీనే కమ్యూనిస్టుపార్టీగా గుర్తించాలనీ, విజయవాడ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న జాతీయ సమితి అమలుజరిపే క్రమశిక్షణకు వారు కట్టుబడిఉండాలని కోరదుతన్న మరేవరకూ పెట్టలేదనీ శ్రీ డాంగే తెలియజేశారు.

లెనిన్‌కు చైనా నాయకులకు తేడా

చైనాపార్టీ నాయకులు మార్క్సిజం నుండి వీడిదంగా వేరుపడిందీ వివరిస్తూ, ఒక విషయంలో లెనిన్‌కూ వారికీ ఉన్న తేడాను తెలిపాడు రష్యాలో అక్టోబరువిప్లవం పూర్తి అయిన వెంటనే కొరుసామ్రాజ్యంలో భాగంగా ఉన్న ఫిన్లాండ్, లాట్వియా, పోలెండ్ మొదలైన భాగాలు విడిపోయి స్వతంత్రంగా ఉండటానికి సోవియట్ ప్రభుత్వం అంగీకరించిందనీ, చైనా ప్రభుత్వం, చైనాలో విప్లవం జరిగిన కొద్ది సంవత్సరాలకే, వందల సంవత్సరాలకు పూర్వం చైనా రాజులు ఒకసారి ఆక్రమించి పెట్టిన ప్రాంతాలు తమకు చెందాలని ప్రకటించడమే కాకుండా, వాటిని బలవంతంగా సంపాదించటానికి ప్రయత్నంకూడా చేశారనీ, ఇందుకు నిన్న ఇచ్చట జరిగిన పంజాబురాష్ట్ర పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ యీ విషయం చెప్పాడు

ఏడవ పార్టీ మహాసభకు జాతీయసమితి తయారుచేసిన ముసాయిదా కార్యక్రమాన్ని వివరిస్తూ, సోషలిజం స్థాపించటానికి భారత దేశం తన స్వంత విప్లవకర మార్గాన్ని చేపట్టాలనీ, ఇతర దేశాలను అనుకరించటంద్వారా ఏ దేశమూ సోషలిజం స్థాపించలేదనీ శ్రీ డాంగే నొక్కి వక్కాణించారు.

పార్టీలో తీవ్ర అభిప్రాయ భేదాలు ఉన్నప్పటికీ పార్టీలోచీలికకు యివేకారణాలనటం నిజం కాదన్నారు పార్టీలోని మైనారిటీవర్గం మెజారిటీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలనే సూత్రాన్ని అందరూ పాటించినందుననే గతంలో పార్టీలో ఇటువంటి భేదాభిప్రాయాలు ఉన్నా, అవి పార్టీ చీలిపోవటానికి దారితీయలేదనీ, కాని నేటి పరిస్థితి పూర్తిగా వేరనీ శ్రీ డాంగే తెలియజేశారు.

వివిధ దేశాలలోని కమ్యూనిస్టుపార్టీలలో చైనా కమ్యూనిస్టు నాయకుల సిద్ధాంతాలు అంగీకరించివారు, మైనారిటీగావున్నకారణాన తమతమ పార్టీల నాయకత్వాన్ని చేజిక్కించుకోలేక పోయినట్లయితే, వారంతా చీలిపోయి పోటీపార్టీలు స్థాపించ వలసిందిగా చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకులు పిలుపివ్వడమే భారత కమ్యూనిస్టుపార్టీలో ఇప్పుడేర్పడిన చీలికకు అసలు కారణమని శ్రీ డాంగే అన్నారు.

పార్టీలో చీలికను అరికట్టటానికి జాతీయ సమితి తన శక్తి కొలదీ కృషి చేసిందనీ, వప్పెందు చేయబడిన నాయకులు, భారత కమ్యూనిస్టు పార్టీనే కమ్యూనిస్టుపార్టీగా గుర్తించాలనీ, విజయవాడ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న జాతీయ సమితి అమలుజరిపే క్రమశిక్షణకు వారు కట్టుబడిఉండాలని కోరదుతన్న మరేవరకూ పెట్టలేదనీ శ్రీ డాంగే తెలియజేశారు.

మారిస్‌థోరేకు వేలాది కార్మికుల శ్రద్ధాంజలి

పారిస్ జూలై 13

ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ నాయకుడు మారిస్‌థోరే మృతదేహాన్ని నేడు వేలాది ప్రజలు కార్మికులు కడసారి దర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

తుద్రునాగంతో చేసిన శవపేటికలో ఆయన భౌతిక కాయాన్ని ఉంచారు. మృతదేహాన్ని ప్రెంచి జాతీయ పతాకంతో కప్పారు.

మెదడులో రక్తనాళాలు పగిలిపోవడం వల్లను, దమనులు గడ్డకట్టడంతోను ఆయన చనిపోయారని శవపరీక్ష చేసిన అయిదుగురు డాక్టర్లు ప్రకటించినట్టు టాస్ వార్తా సంస్థ తెలియచేసింది.

దేశ సమైక్యతకు థోరే నిర్వహించిన పాత్రను మరువలేను

డిగోల్ జోహార్లు

పారిస్, జూలై 13

ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ నాయకుడు మారిస్ థోరే మృతికి తన గాఢసంతాపాన్ని వ్యక్తంచేస్తూ ఫ్రాన్స్ అధ్యక్షుడు డిగోల్ నేడు థోరే కుమారుడు జీన్‌థోరేకు ఒక లేఖ పంపారు.

ఆ లేఖలో ఇలా ఉంది.

"మీ తండ్రి మృతికి నా గాఢసంతాపాన్ని తెలియజేస్తున్నాను. ఫ్రాన్సు చరిత్రలో నిర్లక్ష్యాత్మకమైన దశలో, నేనిచ్చిన పిలుపు సరిపోనిచ్చిన ప్రభుత్వం సత్యముగా దేశసమైక్యతకు ఆయన నిర్వహించిన పాత్రను నేనెన్నటికీ మరువలేను."

ఆసియా - ఆఫ్రికా మహాసభలో రష్యాకు ప్రాతినిధ్య అవకాశం

న్యూఢిల్లీ, జూలై 13

మార్చిలో జరుగనున్న ఆసియా-ఆఫ్రికా దేశాల ద్వితీయ మహాసభలో, ప్రాతినిధ్యంగల దేశంగా సోవియట్ పాల్గొనగల అవకాశాలు ఇప్పుడు బలంగా ఉన్నాయని ఇక్కడి దౌత్య వర్గాలు భావిస్తున్నారు. సోవియట్ ఆసియా దేశం కాదనీ, అందుచేత ఆ మహాసభలో పాల్గొనే హక్కు దానికి లేదని, ఇటీవల జకార్తాలో జరిగిన సన్నాహక సమావేశంలో చైనా ఆక్షేపణం చెప్పిన విషయం పాఠకులకు తెలిసినదే. అప్పుడా సమస్యను పాలుంతా వేశారు

ఈ సమావేశంలో సోవియట్ పూర్తిప్రాతినిధ్య, ఇన్వాలని ట్యునీషియా, మొరాకో దేశాలుకూడా ఇప్పుడు కోరుతున్నట్లు ఢిల్లీకి సమాచారం అందింది. ఇండోనేషియా కూడా ఇందుకు అంగీకరించగలదని, ఇటీవల ఆ దేశం సందర్శించిన సోవియట్ ప్రధాన ఉపప్రధాని అనస్తాస్ మికోయాన్ అన్నారు.

ఈ నెల 17వ తేదీని కైరోలో జరిగే ఆఫ్రికా రాజ్యాధిపతుల సమావేశంలో ఈ విషయం తేలగలదనీ, మహాసభను ఎక్కడ జరిపేదీకూడా ఆ సమావేశంలో నిర్ణయిస్తారనీ తెలుస్తుంది.

20 కోట్ల మంది చదువురాని పిల్లలు

మూడవ ప్రణాళికాంతానికికూడా ఉంటారని అధికారుల అంచనా

న్యూఢిల్లీ, జూలై 14

ప్రస్తుత ప్రణాళికాంతానికి మన దేశంలో 14-15 సంవత్సరాల వయస్సు బాలు, బాలికలు 20 కోట్ల మంది నిరక్షరాస్యులుగా వుంటారని 1962 లో మాక్ మోహన్ రేఖను దాటి దాడి సాగించడమే విదర్శనమనీ ఈ విషయంలో చైనా నాయకులు మార్క్సిస్టు విధానాన్ని అనుసరించటంలేదనీ, వంకుచిత జాతీయ తత్వంతోనూ, జాతీయ దురహంకారంతోనూ వ్యవహరిస్తున్నారని శ్రీ డాంగే తెలియజేశారు.

దేశ జనాభా 49 కోట్ల 20 లక్షలకు పెరుగుతుందనీ కేంద్రప్రభుత్వం అధికారులు అంచనా వేస్తున్నారు

ఇంత పెద్దపెట్టునవుండే నిరక్షరాస్యత సమస్యను పరిష్కరించలంటే, అనవ ప్రణాళికాంతం వరకూ క్రమానుగతమైన బృహత్తర విద్యాపథకాల నేర్పాటు చేసుకోవలసి వుంటుందని వారు చెబుతున్నారు

నాల్గవప్రణాళికాంతానికి 80 కోట్లవ్యయంతో 5 కోట్లమందిని అక్షరాస్యులుగా చేయవచ్చని, సాధారణ విద్యా సమస్యలను అధ్యయనం చేసిన ఒక బృందం ప్రభుత్వానికి ప్రతిపాదించింది.

ప్రాథమిక విద్య కీలకంగావున్న సాంఘిక విద్యాపథకాలు నిమిత్తం రాష్ట్రాలకయ్యే ఖర్చునంతటినీ కేంద్ర ప్రభుత్వమే భరించాలని కూడా యీ అధ్యయన బృందం సిఫార్సు చేసింది.

గత రెండు ప్రణాళికల్లోనూ, యిందుకోసం సమాజ వికాస పథకాలకోసంపెట్టిన ఖర్చు పెద్దగా ప్రయోజనకారి కాలేదు అందుకని సాంఘిక విద్యాపథకాలకు, సాధారణ విద్యకు వేరు వేరుగా డబ్బు కేటాయించి, విడి విడిగా పథకాలు అమలు జరపాలని వారు ప్రతిపాదించారు.

అందుకని 4వ ప్రణాళికలో 5 కోట్ల మందిని ఆ తదుపరి రెండు ప్రణాళికల్లో 7½ కోట్ల మంది చొప్పున వయోజనులను విద్యావంతులను చేసే పథకాలు చేపట్టాలి. దానికోసం 6-14 సంవత్సరాల మధ్య వయస్సులో వుండే బాలబాలికలందరినీ నిర్బంధ సార్వజనిక, విద్యాపథకాలు అమలుజరిపేగాని యీ సమస్య పరిష్కరింద బడదని వారు అభిప్రాయ పడుతున్నారు.

ఆహార ధాన్యాల వర్తకంలో లాభాలకు పరిమితి విధింపు

దేశరక్షణ చట్టం క్రింద మహారాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తర్వు జారీ

బొంబాయి జూలై 13

బియ్యం, జొన్నలు, గోధుమల వర్తకంలో నగదు అమ్మకం అయితే 1½ శాతం, అరువు అమ్మకం అయితే 2 శాతం మించి ఏ లోకు వర్తకుడు కూడా లాభం తీసుకోరాదనీ, చిల్లర వర్తకుడైతే 5 శాతంమించి లాభం తీసుకోరాదనీ పరిమితి విధించుతూ మహారాష్ట్ర ప్రభుత్వం దేశరక్షణ చట్టంక్రింద అధికారాలను పురస్కరించుకొని ఒక ఉత్తర్వు జారీ చేసింది

మహారాష్ట్ర ఆహారధాన్యాల (కంట్రోలు-లాభాల పరిమితి) నిబంధనలను సవరించుతూ ప్రభుత్వం జూలై 11వ తేదీన ఈ ఉత్తర్వు జారీ చేసింది. 1963 డిసెంబరు 1వ తేదీన జారీచేసిన పరిచయపత్రం ప్రకారం ఇప్పటికు బియ్యం, బియ్యం నూకలకు మాత్రమే ఈ పరిమితి వర్తించేది. ఇప్పుడు గోధుమలకు, గోధుమపిండి, నూకలకు జొన్నలకు కూడా ఈ లాభాల పరిమితిని వర్తింపజేశారు.

ఈ ఉత్తర్వు ప్రకారం అధికారపీఠాల్ప ప్రభుత్వాదేశం పొందిన ఏజంట్లుగా దోకు వర్తకు లెవరూ ఆహారధాన్యాల అమ్మకంలో 1 శాతం మించి లాభం తీయరాదు ఇతరత్రా అయినప్పటికి నగదు అమ్మకం అయితే 1½ శాతం, అరువు అమ్మకం అయితే 2 శాతం మించి లాభం తీసుకోరాదు

అదేవిధంగా చిల్లర వర్తకుల సందర్భంలో అయితే అయిదు శాతం మించి లాభం తీసుకోడానికి వీలులేదు

అక్టోబరు 5 నుండి తటస్థ దేశాల రెండవ మహాసభ

కైరో, జూలై 13

తటస్థ దేశాల రెండవ మహాసభ అక్టోబరు 5 నుండి ఇక్కడ జరుగుతుందని తెలుస్తుంది

మహాసభ నిర్వహణకు పర్యటనచేసిన రాయబారుల స్టాయీ కమిటీ ఈ తేదీని నిర్ణయించి ఆ యా ప్రభుత్వాలకు సమాచారాన్ని అందచేసింది.

తటస్థదేశాల విదేశాంగ మంత్రులనెన్నైందుకు 23 నుండి ఇక్కడ సమావేశం కానున్నారు.

65 దేశాధిపతులకు అధ్యక్షుడు నాజర్ త్వరలోనే ఆహ్వానాలు పంపుతారు.

తెనాలి సదస్సులో మావో చిత్రపటం

శాసనసభలో ముఖ్యమంత్రి సమాధానం

హైదరాబాద్, జూలై 14

భారతదేశంపై, చైనా దురాక్రమణజరిపిన దృష్ట్యా, చైనా నాయకుల చిత్ర పటాలను ప్రదర్శించే అది ప్రజలలో ఆగ్రహాన్ని కలిగి చుతుందని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో అన్నారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ యల్. లక్ష్మణదాస్, శ్రీ వి శ్రీరామమూర్తి మరికొందరు కలిసి ప్రతిపాదించిన కార్ ఎటెన్షన్ మోషన్‌కు సమాధానంయిస్తూ, మార్క్స్, లెనిన్, ఎంగెల్స్, స్టాలిన్ చిత్రపటాలతోపాటు మావో చిత్రపటాన్ని తెనాలిలో జరిగిన 'అతివాదా' కమ్యూనిస్టుల మహాసభలో ప్రదర్శించినట్లు తెలుస్తున్నదన్నారు. ఈ మహాసభ జూలై 7వ తేదీనుండి తెనాలిలో జరిగింది.

సదస్సుదాల రహస్యంగా జరిగిందనీ, ప్రతినిధులు మినహా ఎవ్వరినీ, లోపలికి రానీయలేదనీ చెప్పారు. మొదటి రోజున సభ ప్రారంభానికి మాత్రమే పత్రికలవారిని రానిచ్చారన్నారు.

"మావో చిత్రాన్ని ప్రదర్శించటం తీవ్రమయిన విషయం"అని ముఖ్యమంత్రి అన్నారు. చైనా నాయకుల పటాలను, ఇండ్లలోపల, జేబులలోనూ పెట్టుకుంటే కేంద్రప్రభుత్వం ఎటువంటి దర్యాప్తీసుకుంటుందో తా నేమీ చెప్పలేనని అన్నారు

అటువంటి చిత్రపటాలను ప్రదర్శించినా, లేక ఊరేగింపులలో ఎట్టుకువచ్చినా, ప్రజలలో ఉద్రేకం పెరిగి శాంతికి భంగంకలుగుతుందేమోననేది రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన అని చెప్పారు. అటువంటప్పుడు శాంతిభద్రతల రక్షణకు తగుచర్యలు తీసుకొంటుందని హామీ యిచ్చారు.

భారత - చైనాలు ప్రత్యక్ష తర్కలు ప్రారంభించాలని తెనాలి సదస్సు చేసిన తీర్మానాన్నికూడా ముఖ్యమంత్రి ప్రస్తావించి, ఈ తీర్మానం భారత ప్రభుత్వ అభిప్రాయానికి విరు

(మిగతా 8వ పేజీలో)

తిరువనంతపురం మేయర్‌గా పి.యస్.పి. అభ్యర్థి ఎన్నిక

తిరువనంతపురం, జూలై 14

తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులుగా ప్రజాసోషలిస్టుపార్టీ అభ్యర్థి వి. కృష్ణమూరార్ కార్పొరేషన్ నిన్నటి తొలి సమావేశంలో ఎన్నికైనారు.

శ్రీ మురారి ఒక స్థానిక ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు.

ఈయనకు రెండవదఫా జరిగిన లెక్కింపులో 23 ఓట్లు వచ్చాయి. పోటీ కమ్యూనిస్టు పార్టీవారిదోసహా మేర్పడిన పొరపంపుకు బలపరిచిన ఇండిపెండెంటు అభ్యర్థికి 19 ఓట్లు వచ్చాయి. ఒక ఓటుమాత్రం మురిగిపోయింది.

కాంగ్రెస్‌అభ్యర్థి గిర్వర్డ్ మొదటిసారి ఓట్ల లెక్కింపులోనే ఓడిపోయారు.

ప్రస్తుత కార్పొరేషన్‌లో ప్రజాసోషలిస్టులకు 13 కాంగ్రెస్‌కు 10, పొరపంపుటకు 10, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీకి 4, ఇండిపెండెంట్లకు 8 స్థానాలు వున్నవి.

తటస్థరాజ్యాల మహాసభను గురించి భారత విదేశాంగ శాఖ ఉద్యోగులతో యుగోస్లావియా అనిస్టెటుకార్యదర్శి ఢిల్లీలో రెండోసారి సంధానాలు జరిపారు.

సమితులసవరణబిల్లుకు నిరసనగా శాసనసభలో ప్రతిపక్షాల వాకౌట్

బిల్లుకు శాసనసభ ఆమోదం

ప్రతిపక్షాల అభ్యంతరాన్ని త్రోసివేస్తూ స్పీకర్ రూలింగ్

హైదరాబాద్, జూలై 14

పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్‌లు చట్టం, సవరణ బిల్లును రాష్ట్ర శాసనసభ నేడామోదించింది తాము చేసిన సమంజస సూచనలను సహితం మన్నించకుండా ప్రజాస్వామ్య వ్యతిరేక, అభివృద్ధి నిరోధకమైన ఈ బిల్లును ఎలాగయినా నెగ్గించుకోవాలనే ప్రభుత్వ ధోరణికి నిరసనగా, శివ పథకం దళలో ప్రతిపక్షాల వారందరూ వాకౌట్ చేశారు

సవరణ బిల్లులో కొత్తఅంశాన్ని చేర్చేహక్కు ప్రాంతీయ కమిటీకి లేదని నిన్న పలువురు ప్రతిపక్షసభ్యులు లేవదీసిన అభ్యంతరాన్ని స్పీకరు నేడు త్రోసివేశారు

రెండవ పక్షన దళలో ప్రతిక్షాజులైనా, సెక్షన్‌పైనా తీవ్ర చర్చలు జరిగాయి వాదోపవాదాలు రేగాయి. పాయింట్ ఆఫ్ ఆర్డర్లు, అభ్యంతరాలు ఎన్నో వచ్చాయి.

దజను సార్లకు పైగా ప్రతిపక్ష సభ్యులు డివిజన్ కోరారు.

వాకౌట్ చేసేముందు ప్రతిపక్షం తరపున, శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఒక ప్రకటన చేస్తూ ప్రతిపక్షం ఎంత సహనభావాన్ని, ఓర్పును ప్రదర్శించినా, ప్రభుత్వం మొండిగా, సమంజస సూచనలను సహితం తిరస్కరించింది ఈ బిల్లు ప్రజాస్వామ్య వ్యతిరేకమయినదేగాక న్యాయశాస్త్రరీత్యా సమగలుగుతుందో లేదో తెలియని దుస్థితిలో వుంది. తమ పార్టీని బలపరుచుకోవటం మినహా అధికార పార్టీకి వేరే ఏమీ పట్టనట్టువుంది" అన్నారు.

బిల్లులో ప్రస్తావించిన విషయాలతో సంబంధించినదే అసవరణ అనీ, అందువల్ల, అసవరణ చేసేహక్కు ప్రాంతీయ కమిటీ కున్నదని స్పీకర్ ప్రకటించారు.

బిల్లుకు చర్చకు తిరిగి నేడు అభ్యంతరం

పంచాయతీసమితులు, పరిషత్‌లబిల్లుసవరణ లక్ష్యాలను, కారణాలను వివరించిన భాగంలో హైకోర్టు తీర్పుదృష్ట్యా సవరణ తెస్తున్నట్లున్నదని, కాని హైకోర్టు తీర్పు ప్రకారం సభ్యులు కదింపలేదని పలువురు ప్రతిపక్ష సభ్యులు స్పీకరు దృష్టికి తెచ్చారు.

ఒక విషయమై చర్చ జరుగుతున్నప్పుడు దానికి సంబంధించిన వివరాలు సభ్యులవద్ద లేకుండా చర్చ జరగరాదనివాడు తమ అభ్యంతరంలో పేర్కొన్నారు. ఈ విషయమై వెనుక స్పీకర్ ఒక రూలింగ్ యిచ్చారనికూడా తెలిపారు.

ప్రశ్నోత్తరాల సమయం పూర్తికాగానే ప్రతిపక్ష నాయకులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, పెల్లంకి విశ్వేశ్వరరావు, నాగిరెడ్డి, సుందరయ్య తదితరులు ఈ అభ్యంతరాన్ని లేవదీశారు.

ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ హైకోర్టు యిచ్చిన తీర్పు నకలు ప్రభుత్వానికి అందలేదనీ "అవరేటివ్ ఆర్డర్, మాత్రం అందినదనీ అన్నారు. ఆ ఆర్డర్‌ను టేబుల్‌పై వుంచారు దానితోపాటు మరికొన్ని తీర్పులను కూడా యిచ్చారు.

సభ్యుల అభ్యంతరాన్ని స్పీకరు త్రోసివేసిన తర్వాత బిల్లుపై చర్చ ప్రారంభమయ్యింది.

కమ్యూనిస్టు ప్రజాతంత్ర పక్ష సభ్యులు

(మిగతా 8వ పేజీలో)

ఆహార సమస్యపై ఐక్య సత్యాగ్రహం

20 నుండి జరపడానికి నాగపూర్‌లో కార్యాచరణ కమిటీ ఏర్పాటు

నాగపూర్, జూలై 11

ఏడు పార్టీలతో కలిసిన ఒక కార్యావరణ సంఘం జూలై 20 వ తేదీనుండి ఆహార సమస్యపై సత్యాగ్రహం ప్రారంభించ నున్నది ప్రభుత్వ గోదాములలోని సరకును స్వాధీనపర్చుకోడానికి వలంటీర్లు ఆ గోదాముల వద్ద ఫికెటింగ్ ప్రారంభిస్తున్నారు

ఇందులో రిపబ్లికన్ పార్టీ కమ్యూనిస్టు పార్టీ, జనసంఘ్, పార్వర్డ్‌బ్లాకు, పెజంట్స్ అండ్ వర్కర్సు పార్టీ, నాగ విదర్భ ఆదివాసి మండలి, నాగ విదర్భ ఆందోళన సమితి ఉన్నాయి.

తణుకులో బియ్యం దొంగవర్తకం

ప్రభుత్వం నిర్ణయించిన ధరలను మించి అమ్ముతున్నా, దిక్కూ మొక్కూ లేని స్థితి

తణుకు జూలై 10

తణుకులో చాక బియ్యం డిపోల అవసరం గురించి ఎట్టా కమ్యూనిస్టు కమిటీ ప్రభుత్వానికి దిగువ తీర్మానాలు చేసి పంపింది. బియ్యంవర్తకులు చేస్తున్న అక్రమాలను అరికట్టాలని కమిటీ కోరింది.

'తణుకులో ఉన్న బియ్యం వర్తకులు ఎవరూ తమ బియ్యం డిపోలో ఉన్న బోర్డుపై వ్రాసిన రేట్లకు బియ్యం అమ్ముటలేదు. కిలో 58 న పైసలు ఉన్న అక్కుబ్బ75నయూపైసలకు అమ్ముతున్నారు 66 నయాపైసలకు అమ్మవలసిన కృష్ణకాటుకల బియ్యం 88 నయాపైసలకు అమ్ముతున్నారు వర్తకులు. అధిక ధరలకు బియ్యం అమ్ముతున్న ఈ విషయాన్ని కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి తానీలోదాయకు తెలియజేశాను దీనిపై బియ్యం వర్తకులు తమవద్ద బియ్యం లేకుండాచేసి ప్రజలలో గగ్గోలు తీసుకొచ్చుటకు ప్రయత్నించారు కాని ట్లాకు మార్కెట్టులో బియ్యం దొరుకు చున్నవి.

ప్రభుత్వం కనిలి బియ్యం వర్తకులచే కొట్టులలో బియ్యం పెట్టి చి బోర్డుపై వ్రాసిన ధరలకు అమ్మించవలసి దిగా కోరుచున్నాము, ప్రభుత్వం వర్తకులచే ఆలాచేయు దలేని ఎడల తమకు తానుగా 12 చొక బియ్యం డిపోలు పెట్టించి ప్రజలు ఇబ్బందులు తీర్చాలని, కోరుతున్నాము"

విజయవాడ గృహదహనకాండమీద న్యాయవిచారణ జరపాలని మరొక తీర్మానం చేశారు.

వినుకొండలో చౌకడిపోలకు అభ్యర్థన

వినుకొండ, జూలై 9

గుంటూరుజిల్లా వినుకొండ పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ వీరశెట్టి సీతయ్య ఇలా ప్రకటిస్తున్నారు.

"వినుకొండ పట్టణ ప్రజాసీకము పెరిగిపోతున్న ధరలను గురించి చాలా ఆందోళన చెందుతున్నారు వినుకొండ తాలూకాలో నూటికి 90 శాతము మెట్టభూములు. తాలూకాలో ఒక ప్రక్కన వానిలుకురిస్తే రెండవ వేపున వర్షములులేక పంటలు దెబ్బతింటున్నాయి ఎనుకొండ పట్టణముం యేరకమైన పరిశ్రమలు లేకపోవటవలన, ప్రజలకు స్థిరమైన పని దొరకనిత్యము బాధపడవలసి వస్తున్నది. భిన్న జీవితావసర వస్తువుల ధరలు ఇప్పటికే విపరీతంగా పెరిగి ఆకాశాన్నంటుతున్నాయి. దాల చేత కుటుంబాలు అర్ధ ఆకలితో అలమటిస్తూ అవస్థలు పడుతున్నారు

వినుకొండ పట్టణంలో ధాన్యం ధరలు ఈ విధంగా నున్నాయి.

బియ్యం 1 మానికి 1-50; సజ్జలు 1మా! 00 జొన్నలు 1 మానిక రు 1-00, రాగులు 1 మానిక 0-80, వరిగలు 1 మానిక రు 1-00, చింతపండు 1 వీశె రు 1-50, శనగనూనె 1 వీశె రు 4-00 కొబ్బరినూనె 1 వీశె రు 5-26 కందిపప్పు 1 మానిక రు 3-12

పై విధంగా ధాన్యం, గృహ సంబంధమైన నూనెలు మొదలైన వాటి ధరలు యింత విపరీతంగా పెరిగాయంటే పేద ప్రజానీకం పరిస్థితి యెంత దుర్భరంగా వున్నదో అర్థమవుతుంది కనుక ప్రభుత్వం వెంటనే ఈ పరిస్థితి గమనించి వాస్తవ వాస్తవాలకు చొక డిపోలను స్థాపించ వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను

(వి వి)

ఎ. పి. టి. యు. సి కార్యవర్గ సమావేశం జూలై 18, 19 తేదీలలో

హైదరాబాద్ జూలై 14

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ఈ నెల 18 19 తేదీలలో హైద్రాబాద్‌లో జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ యస్ సత్యనారాయణరెడ్డి ప్రకటిస్తున్నారు

18వ తేదీ ఉదయం 10 గంటలకే సమావేశం ప్రారంభమవుతుంది.

అధిక ధరలు, ఆహార పరిస్థితి తదితరఅంశాలపైన చర్చలు జరుగుతాయి.

-వి వి.

పశ్చిమ పాకిస్తాన్‌లో సమ్మెకొనసాగింపు

కరాచీ జూలై 13

తంతి వార్తాహరులు, లైన్‌మెన్ సాగిస్తున్న సమ్మె నేటితో మూడు రోజులు పూర్తయ్యాయి

వివాదాస్పదంగా ఉన్న కొన్ని అంశాలపై రేపు కార్మికులు, అధికారుల మధ్య ఒప్పందం కుదరవచ్చునని పశ్చిమ పాకిస్తాన్ ప్రభుత్వ ప్రతినిధి తెలియచేశారు.

ఐక్య అరబ్ రిపబ్లిక్ ఎమెన్‌ల మధ్య సైనిక ఒప్పందం

కైరో జూలై 13

రాజకీయ, సైనిక ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, వివిధ రంగాలలో తమ నాలను సమన్వయపరచే ఒప్పందంపై ఐక్య అరబ్ రిపబ్లిక్, ఎమెన్ దేశాలు నేటి రాత్రి సంతకాలు చేసాయి.

ఈ రెండు దేశాల సమైక్యతకై ఇది తొలి మెట్టని అప్రకటనలో ఉంది

ఉభయ దేశాల సైనికులను శిక్షణ గరపేందుకు, సైనిక పథకాలను, యుద్ధ సమయంలో రిహార్సల్ కార్యకలాపాలను నిర్వహించేందుకు సమిష్టి సర్వసైన్యాధ్యక్ష వర్గాన్ని ఏర్పాటు చేయాలని కూడ ఆ ఒప్పందంలో ఉంది.

ఏదేశం మీద దాడి జరిగిన తన మీద ఆ దాడి జరిగినట్టుగా రెండోదేశం పరిగణిస్తుందని ఆ ఒప్పందం తెలియ చేసింది.

ఆర్థిక సహాయం ఆశచూపడానికి బ్రిటన్ ఎత్తుగడ

లండన్, జూలై 13

కామన్వెల్తులోని ధనిక రాజ్యాలైన ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్‌ల సహాయం తీసుకొని కామన్వెల్తులోని బడుగుదేశాల ఆర్థికాభివృద్ధికి తాము తోడ్పడతామని బ్రిటన్ ప్రధాని డగ్లస్ హోమ్ నేటిసాయంత్రం జరిగిన కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు ఇందుకు అరుబంగాల ప్రణాళిక నొకదానిని ఆయన ప్రకటించుతూ కామన్వెల్తులోని ధనిక - నిర్ధనిక దేశాలమధ్య అఖాతాన్ని పూడ్చడానికి, ఈ ప్రణాళిక తోడ్పడు తుందన్నారు

ఈ సందర్భంలోనే హోమ్ 1962 ప్రధానుల సమావేశం తదుపరి కామన్వెల్తు స్వరూపంలో విస్మయ కరమైన వినూత్న పరిణామం సంభవించి దని ఒప్పుకున్నారు. కామన్వెల్తులో ప్రస్తుతం విభిన్నదృక్పథాలు ఉన్నవనీ, అవిదురుగా ఉ డటమే కామన్వెల్తుకు బలవర్ధకమని డగ్లస్ హోమ్ అన్నారు.

శ్రీ జయసూర్య చిత్రపటాన్ని రాజమండ్రివద్ద గోదావరినదిలో జూలై 15వ తేదీన నిమజ్జనం చేస్తారు.

శాసనమండలికి విజయరామరాజు ఎన్నిక:

పశ్చిమ రాయలసీమ నియోజకవర్గంనుండి

హైదరాబాద్ జూలై 14

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ నియోజకవ

విశాలాంధ్ర

పాక్ నియంత తీయనికబుర్లు?

ఇండియా - పాకిస్తాన్‌ల మధ్య శత్రుత్వాన్ని కొనసాగించడం "పూర్తి ఉన్మాదంగా" పరిగణించవలసిపుంటుందని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నిర్వచించారు 'ఇండియాతో మేము శాంతిని కోరుతున్నాం. మాదేశాన్ని అభివృద్ధి చేసుకోవాలను కుంటున్నాం'' అని కూడ లండన్ నగరంలోని పాకిస్తానీయుల సమావేశంలో ఉపన్యసించుతూ అతడు చెప్పుకున్నారు

"మాతో ఒప్పందం చేసుకుంటే ఇండియాదేశం సైనిక ఖర్చును 50 శాతం తగ్గించుకోవచ్చునని'' పాక్ నియంత భారత ప్రభుత్వానికి హితోపదేశం చేశారు

పాక్ నియంత లండన్‌నగరంలో కామన్‌వెల్తు సమావేశ సందర్భంలో చెబుతున్న తీయని కబుర్లకు, పాకిస్తాన్ ప్రభుత్వ ఆచరణ ఏ మాత్రమైనా అనుగుణంగా వుంటే ఉభయ దేశాల శ్రేయస్సు కోరే నిజాయితీ పరులందరూ సంతోషించుతారు కాని ఉభయదేశాలమధ్య వున్న తగాదాల విషయంలో పాక్ ప్రభుత్వం నేటికీ అనుసరించుతున్న వైఖరి పైకబుర్లకు పూర్తిగా విరుద్ధంగా వుంటోంది సరిహద్దు గ్రామాలపై నిత్యంజరుగుతున్న సాయుధదాడులు దోపిడులు, విధ్వంసక చర్యల సంఖ్య పెరుగుతూ వుండటమే అందుకు నిదర్శనమని చెప్పవచ్చు

అందుచేత అయూబ్‌ఖాన్‌తో లండన్‌లో సంప్రదింపులు జరిపిన ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారికి అయూబ్‌ఖాన్ "ఆకర్షణీయంగా" కన్పించినప్పటికీ, పాక్ ప్రభుత్వ చర్యలను జాగ్రత్తగా పరిశీలిస్తున్న విజ్ఞులెవ్వరూ అలా భావించలేక పోతున్నారు. ఒక వైపున సరిహద్దు ఘర్షణలను హెచ్చుచేయడం ద్వారా పాకిస్తాన్ ప్రభుత్వం కాశ్మీర్ తదితర విషయాల్లో తమ గొంతెమ్మ కోర్కెలను అంగీకరించకపోతే తగాదా నిత్యం రగులుతూనే వుంటుందిసుమా! అని బెదిరించుతూంది రెండోవైపున తమవాదనలకు తలవొంచితే భారతదేశం సైనిక ఖర్చును 50 శాతం తగ్గించుకోవచ్చని పాక్ నియంత అయూబ్‌ఖాన్ ఆన్నునిపలే హితోక్తులు చెబుతున్నారు

పాకిస్తాన్ అధ్యక్షుడు, భారత ప్రధాని త్వరలోనే సమావేశం కావాలనే విషయాన్ని ఉభయ ప్రభుత్వాలు అంగీకరించాయి ఇరుగు పొరుగు దేశాలమధ్య తగాదాలను శాంతియుతంగా పరిష్కరించు కోడానికి ఉన్నతస్థాయిలో సంప్రదింపులు అవసరమనడంలో సందేహంలేదు కాని సంప్రదింపులు జయప్రదం కావాలంటే ఉభయపక్షాలు స్నేహపూర్వక వైఖరిని అవలంబించాలిసి వుంటుంది

ఉదాహరణకు తూర్పు పాకిస్తాన్‌లో మైనారిటీలపై హింసాకాండ ఫలితంగా లక్షలకొలది కాందిశీకులు భారతదేశం వస్తున్నారు. వారి ఆక్రందనాలను భారతదేశంలో కూడ మతకలహాలను రెచ్చగొట్టడానికి అభివృద్ధి నిరోధకులు చినియోగించుకుంటున్నారు అంతేగాక తూర్పు పాకిస్తాన్ ముస్లింపౌరులు చేలకొలదీ అనుమతిలేకుండా అస్సామ్‌లో ప్రవేశించుతున్నారు వారిని వెనక్కి పంపితే భారత ముస్లిములనే తరిమివేస్తున్నట్లుగా పాక్ ప్రభుత్వం చిత్రించుతోంది ఈ సమస్యలను చర్చించడానికి ఇండియా - పాకిస్తాన్ హోం మంత్రులు గతంలో సమావేశమయ్యారు కాని పాకిస్తాన్ ప్రభుత్వం వాస్తవాన్ని గుర్తించనిరాకరించుతూ మొండిగా వ్యవహరించి నందువల్లనే ఆ సంప్రతింపులు విఫలమయ్యాయి.

పై సమస్యలు అలావుండగానే ఈ నెలలో జమ్మూ కాశ్మీర్ సరిహద్దు గ్రామాలపై కొన్ని వందల సాయుధదాడులు జరిగాయి. అందుచేతనే అయూబ్‌ఖాన్ లండన్ కబుర్లు నిజోద్దేశ్యాలను తెలియ జేయడం లేదనీ, కేవలం ప్రచారం కొరకు భారతదేశానిదే తప్పిద మైనట్లుగా మధ్యపరచేందుకు పలికిన మాటలని ఎంచవలసి వస్తుంది

అంతేకాదు గతంలో ఉభయ దేశాల ప్రజలను వలస పాలనిరసత్వం క్రింద తొక్కిపెట్టివుంచిన సామ్రాజ్యవాదుల చెప్పుడు మాటలకు తలయొగ్గి యుద్ధ కూటాల్లో చేరడంవల్లనూ, భారతదేశంపై సైనిక దాడి జరిపిన చైనా తమకు ఆప్త మిత్రుడైనట్లుగా వ్యవహరించడంవల్లనూ పాకిస్తాన్ పాలకవర్గం యెడల తీరని అనుమానాలు భారత ప్రజాస్వామ్యవాదులకు వున్నాయి స్నేహ సంబంధాలను ఏర్పరచుకోడం తన లక్ష్యమైతే అయూబ్‌ఖాన్ తమ ప్రభుత్వ వైఖరిలో నిజమైన మార్పుందని నిరూపించుకోవాలి

ఏమైనప్పటికీ శాంతియుత సంప్రదింపులకు భారతదేశం ఎల్లపుడూ సిద్ధంగా వుంటుంది పాక్ ప్రజల శ్రేయస్సు, భారతప్రజల శ్రేయస్సు కూడ ఉభయదేశాల స్నేహసంబంధాలపై ఆధారపడి వుంటాయి. అందుకొరకు నిరంతరం కృషిజరుగవలసిందే.

మంగోలియా పై ఒత్తిడికి చైనా యత్నం

సోషలిస్టు దేశాల కుటుంబంనుండి తమ్మువేరు పరచలేవని ఉప ప్రధాని ఉద్ఘాటన

ఉలాన్‌బటోర్, జూలై 13

మంగోలియా అనుసరిస్తూన్న ప్రస్తుత విధానాన్ని మార్చటానికిగాను మంగోలియాపై ఆర్థిక, వాణిజ్య ఒత్తిడులను తీసుకొస్తున్నందుకు మంగోలియా ఉపప్రధాని, ప్లానింగ్ కమిషన్ అధ్యక్షుడు రుఖా చైనా నాయకత్వాన్ని నిశితంగా విమర్శించారు

చైనాగుండా విదేశాలతో మంగోలియాచేసే వ్యాపారాన్ని చైనా నిలిపివేసింది.

మంగోలియా 43 వ విప్లవ వార్షికోత్సవ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ, చైనా నాయకులు తీసుకొన్న ఈ చర్య మంగోలియా ప్రజలలో తీవ్ర ఆగ్రహాన్ని కల్గించిందని, మంగోలియా చైనా దేశ ప్రజల స్నేహ సహకారాల మధ్య అగాధాన్ని సృష్టించడానికి చైనా నాయకులు ప్రయత్నిస్తున్నారనిఅన్నారు

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి వ్యతిరేకంగా చైనా కమ్యూనిస్టు నాయకులు కరుడుగట్టిన దారులను సాగిస్తున్నారని, నీలాపనిందలు ప్రచారంలో పెట్టుతున్నారని ఆయన అందించారు.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం నుండీ సోవియట్, తదితర సోవర్టిపు దేశాలతో తమ దేశానికిగల దృఢతరమైన మైత్రి సంబంధాల మంటి వేదుచేయటానికి చైనా నాయకులు చెస్తూన్న ప్రయత్నాలను మంగోలియా పీపుల్స్ రిపబ్లికన్‌పార్టీ దృఢచిత్తంతో ఎదుర్కొని త్రోసిపుచ్చిందని ఆయన అన్నారు.

సమానత్వం పరస్పర విశ్వాసంపై మంగోలియా, సోవియట్ దేశాల మధ్య సంబంధాలు ఆధార పడ్డాయని రుఖా అన్నారు.

భారత-పాక్ హోం మంత్రుల సభ

విదేశాంగ శాఖ వివరణ

న్యూఢిల్లీ, జూలై 14

భారత-పాకిస్తాన్ దేశాల హోం మంత్రులు రెండవసారి సమావేశం జరిపే విషయం పాకిస్తాన్ ప్రభుత్వం నుండి యి తరలకు లేఖ యేదీ అందలేదని విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నిన్న యిక్కడ తెలియజేశారు

లండన్ కామన్వెల్తు సభ సందర్భంలో భారత ఆర్థికమంత్రి శ్రీ టి. టి కృష్ణమాచారి పాక్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్ సమావేశమైన సందర్భంలో యీ సమావేశం జరగాలని నిర్ణయించినట్లూ యిది ఈ నెల చివరిభాగంలో గానీ, ఆగస్టు మొదటివారంలో గాని జరుగుతుందని ప్రకటించారు.

గత ఏర్పాటు ఏప్రిల్ మాసంలో జరిగిన ఉభయదేశాల మంత్రుల సమావేశంలో మరుసటి సమావేశం పాకిస్తాన్‌లో జరగాలని నిర్ణయమైంది. అందుకని యీ సారి సమావేశానికి ఆహ్వానం అటువైపునుండే రావలసి వుంటుందని ఆ ప్రతినిధి వివరించారు.

ప్రతిపక్షం తీర్మానానికి స్పీకర్ నిరాకరణ

హైకోర్టు తీర్పుపై చర్చ జరగాలనే అంశంపై

హైద్రాబాద్, జూలై 13

బ్లాకుల పునర్ వ్యవస్థీకరణ చెల్లదని హైకోర్టు తీర్పుయిచ్చిన దృష్ట్యా తిరిగి ఎన్నికలు జరపాలని కోరే ప్రతిపక్ష సభ్యులు యిచ్చిన తీర్మానంపై చర్చకు అనుమతించడానికి శాసన సభ స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు తిరస్కరించారు

ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు శ్రీయుతులు టి నాగిరెడ్డి, తెన్నేటి విశ్వనాథం, జి. లచ్చన్న, వావిలాల గోపాలకృష్ణయ్య సి బాలిరెడ్డి, కలిసి నోటీసు ఇచ్చిన తీర్మానం యిలా వుంది

బ్లాకుల పునర్వవస్థీకరణ చెల్లనేరదని జూలై 7 వ తేదీన హైకోర్టు యిచ్చిన తీర్పు దృష్ట్యా, మే 15 వ యిచ్చిన జి. ఓ. కు అర్హతనెస్సుకుముందున్న నిబంధనల ప్రకారం తిరిగి పంచాయతీ సమితులకు ఎన్నికలు జరపవలసిందిగా శాసనసభ ప్రభుత్వాన్ని కోరుతోంది, హైకోర్టు చెల్లనేరదని చెప్పిన ఎన్నికలకు చెల్లేటట్లు సి ఏ కార్యక్రమ తీసుకోకుండా తిరిగి ఎన్నికలు జరపాలి

శాసనసభ 95 వ నిబంధనక్రింద తీర్మానానికి నోటీసు యిచ్చారు.

ఇటీవల జరిగిన ఎన్నికలు చెల్లేటట్లు పంచాయతీ సమితి, జిల్లా పరిషద్ బిల్లులోని 3 వ క్లాజును ప్రాంతీయకమిటీ సవరించింది ఆ సవరణను ఆమోదించిం కూడా.

ఈ తీర్మానంపై స్పీకర్ తన రూలింగ్ యిస్తూ, ప్రాంతీయకమిటీ నివేదికతో సహా బిల్లు సభముందుకు వస్తున్నది. ఆ సందర్భంలో సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయవచ్చు. అందువల్ల ఈ తీర్మానాన్ని 98 ఎ నిబంధనక్రింద తోసివేస్తున్నాను,

తెన్నేటి: మీరు రూలింగ్ యిచ్చేముందు దయచేసి మేము చెప్పేది వినండి

స్పీకర్: రూలింగ్ యిచ్చేశాను.

పిల్లలమర్రి మా తీర్మానం సవ్యమయిందని ప్రభుత్వానికి సభ్యులెత్తడానికి వీలుగా జూలై 15, 16 న కూర్చొని చర్చించుదాం.

తెన్నేటి: ఇది చాలా ముఖ్యమయిన విషయం, హైకోర్టుకు కూడా వెళ్లింది. హైకోర్టు నిర్ణయం తెలియలేదు గనుక సమావేశాన్ని వాయిదావేస్తే బాగుంటుందని మొదట సభ్యులు భావించారు, ఇప్పుడు అలెంబ్లీ సమావేశాన్ని పొడిగిస్తే బాగుంటుంది.

రాజగోపాల్ నాయుడు, తెన్నేటి సూచనను బలపరిచారు.

స్పీకరు ముఖ్యమంత్రి అభిప్రాయాన్ని కోరారు.

ముఖ్యమంత్రి: దర్బను పూర్తిచేయాడానికి ఈరోజు సాయంత్రం కూర్చోగలం. సమావేశం పొడిగించేది లేనిది అధ్యక్షులఅభీష్టానికే వదలివేస్తాం.

స్పీకరు: జూలై 15 న కూడా సమావేశం ఉంటుంది. 14 వుదయం మాత్రం సమావేశం వుంటుంది. జూలై 15 న ఉదయం, సాయంత్రం కూడా ఉంటుంది.

మానవ సేవనే తన మతంగా ఎంచిన వివేకానంద

విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ రాష్ట్రపతి ప్రసంగం

మద్రాసు, జూలై 12

"ప్రజలపట్ల నిర్లక్ష్యభావం చూపిన పరిపాలనా సమాజంలో స్త్రీలను, క్రింది కులాలను అధోగతిలో ఉంచి, అణచివేసిన పరిణామాలను దేశం ఎంతో నష్టపోయింది స్వామి వివేకానంద ఎంతో వ్యధ చెందారు.

సార్వజనీనత, సామాజిక సేవ, మత సాధన, మానవుని పరివర్తన ఇవి అన్ని మతాల లక్ష్యాలనీ, ఆయన తన మహోన్నత జీవితం ద్వారా మనకు నేర్పారు, అందుచే, ఈ నాడు ఈ గుణపాఠాలను మనం నేర్చుకోవాలి" అని రాష్ట్రపతి రాధాకృష్ణ నేడిక్కడ 10 అడుగుల ఎత్తుగల వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించుతూ అన్నారు.

ప్రస్తుతం మెరినాబీచ్‌లో "బిన్‌హౌస్" వద్ద గల వివేకానంద భవనం ముందు 14 అడుగుల ఎత్తున నిర్మించిన మంటపంపై ఈ విగ్రహాన్ని నెలకొల్పారు.

జనవరి 1 వ తేదీన ఈ విగ్రహాన్ని శ్రీ॥ శ్రీ॥ ప్రభాస్ నెహ్రూ ఆసలు ఆవిష్కరించి ఉండవలసింది, కాని ఆయన అప్పుడు అనారోగ్యంగా ఉండటంవలన వాయిదా పడిపోయింది.

శ్రీ రాధాకృష్ణ మాట్లాడుతూ స్వామివివేకానంద బోధనలు ఈ నాటికి ప్రయోజకరంగాను వాస్తవికంగాను ఉన్నవనీ, ఒక సమాజ ప్రజలకేగాక యావద్భారత ప్రజలకు ఈ బోధనలు అవసరమనీ అన్నారు

ఇంకా ఇలా అన్నారు:

ఈ నాడు యావత్తు ప్రపంచము విశ్వాస, అవిశ్వాసాలమధ్య, స్థిర అస్థిర దృక్పథాల మధ్య వూగిసలాడి పోతూ వుంది. అన్ని చోట్లా ప్రజలు చిక్కుల్లోపడి కొట్టుకలాడుతున్నారు, ఈ చిక్కులు కష్టాలు మానవుని విశ్వాసాలను అస్థిరపరిచేశక్తి గురిచేస్తున్నాయి మానవుడు ప్రస్తుత సంక్షోభంనుండి బయటపడి ప్రపంచాన్ని పూనినుండి బైటికి తీయాలంటే సామాజిక పరివర్తనకు దారితీసే మానవ పరివర్తనకు మతం కృషిచేయాలి.

దేవుని గురించిన ఈ 'చైతన్యం" ఎవరికి వారు అనుభవంలో పొందవలసిందేనని అన్ని మతగ్రంథాలు చెబుతున్నాయి. ప్రాణుభవంలో ఆధ్యాత్మిక శిక్షణ, తపస్సులద్వారా మన స్వామివివేకానంద ఈ "సమాధి" పొందిగలరాడు. స్వామిజీ అనుష్ఠించిన ఇట్టి మతం వలన ఆయన సార్వజనీన దృష్టిని అలవర్చుకున్నారు అయిన ఏ ఒక విశ్వాసానికీ, నమ్మకానికీ పరిమితం కారేదు తన్నాడు అవలంబించుతున్న మూఢ పద్ధతులను ఆయన అవలంబించలేదు.

మానవ సేవకు తావులేని ఏమతాన్ని స్వామి వివేకానంద విశ్వసించలేదు, మతాన్ని విశ్వసిస్తూ, మానవులపై అత్యాచారాలను, దారుణ కృత్యాలను అమోదించేవారు ఎవరూ నిజమైన మతవాదులు కారని స్వామి వివేకానంద చెబుతూ దేవాలు కాని దురదృష్టవశాత్తు అనేక శతాబ్దాలుగా మతాలను అన్వేషించుతున్న వ్యక్తికి తమ నైతిక నిష్ఠలకు విరుద్ధమైన అమానవ కృత్యాలకు వారు సహించేవారు వీటన్నిటిని దేవుడు ఆమోదించుతున్నాడనే వారి వాదం.

ప్రజలపట్ల అలక్ష్యభావం చూపడం వలన ఈ దేశం చాలా నష్టపోయింది. స్త్రీలను క్రింది కులాలవారిని సమాజంలో అణచివేయడం వలన మన దేశం ఎంతో నష్టపోయిందని స్వామి వివేకానంద ఎంతో వ్యధ చెందారు.

సార్వజనీనత, సామాజిక సేవ, మత సాధన, మానవుని పరివర్తన ఇవి అన్ని మతాల లక్ష్యాలనీ, ఆయన తన మహోన్నత జీవితం ద్వారా మనకు నేర్పారు, అందుచే, ఈ నాడు ఈ గుణపాఠాలను మనం నేర్చుకోవాలి" అని రాష్ట్రపతి రాధాకృష్ణ నేడిక్కడ 10 అడుగుల ఎత్తుగల వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించుతూ అన్నారు.

ప్రస్తుతం మెరినాబీచ్‌లో "బిన్‌హౌస్" వద్ద గల వివేకానంద భవనం ముందు 14 అడుగుల ఎత్తున నిర్మించిన మంటపంపై ఈ విగ్రహాన్ని నెలకొల్పారు.

జనవరి 1 వ తేదీన ఈ విగ్రహాన్ని శ్రీ॥ శ్రీ॥ ప్రభాస్ నెహ్రూ ఆసలు ఆవిష్కరించి ఉండవలసింది, కాని ఆయన అప్పుడు అనారోగ్యంగా ఉండటంవలన వాయిదా పడిపోయింది.

శ్రీ రాధాకృష్ణ మాట్లాడుతూ స్వామివివేకానంద బోధనలు ఈ నాటికి ప్రయోజకరంగాను వాస్తవికంగాను ఉన్నవనీ, ఒక సమాజ ప్రజలకేగాక యావద్భారత ప్రజలకు ఈ బోధనలు అవసరమనీ అన్నారు

ఇంకా ఇలా అన్నారు:

ఈ నాడు యావత్తు ప్రపంచము విశ్వాస, అవిశ్వాసాలమధ్య, స్థిర అస్థిర దృక్పథాల మధ్య వూగిసలాడి పోతూ వుంది. అన్ని చోట్లా ప్రజలు చిక్కుల్లోపడి కొట్టుకలాడుతున్నారు, ఈ చిక్కులు కష్టాలు మానవుని విశ్వాసాలను అస్థిరపరిచేశక్తి గురిచేస్తున్నాయి మానవుడు ప్రస్తుత సంక్షోభంనుండి బయటపడి ప్రపంచాన్ని పూనినుండి బైటికి తీయాలంటే సామాజిక పరివర్తనకు దారితీసే మానవ పరివర్తనకు మతం కృషిచేయాలి.

దేవుని గురించిన ఈ 'చైతన్యం" ఎవరికి వారు అనుభవంలో పొందవలసిందేనని అన్ని మతగ్రంథాలు చెబుతున్నాయి. ప్రాణుభవంలో ఆధ్యాత్మిక శిక్షణ, తపస్సులద్వారా మన స్వామివివేకానంద ఈ "సమాధి" పొందిగలరాడు. స్వామిజీ అనుష్ఠించిన ఇట్టి మతం వలన ఆయన సార్వజనీన దృష్టిని అలవర్చుకున్నారు అయిన ఏ ఒక విశ్వాసానికీ, నమ్మకానికీ పరిమితం కారేదు తన్నాడు అవలంబించుతున్న మూఢ పద్ధతులను ఆయన అవలంబించలేదు.

మానవ సేవకు తావులేని ఏమతాన్ని స్వామి వివేకానంద విశ్వసించలేదు, మతాన్ని విశ్వసిస్తూ, మానవులపై అత్యాచారాలను, దారుణ కృత్యాలను అమోదించేవారు ఎవరూ నిజమైన మతవాదులు కారని స్వామి వివేకానంద చెబుతూ దేవాలు కాని దురదృష్టవశాత్తు అనేక శతాబ్దాలుగా మతాలను అన్వేషించుతున్న వ్యక్తికి తమ నైతిక నిష్ఠలకు విరుద్ధమైన అమానవ కృత్యాలకు వారు సహించేవారు వీటన్నిటిని దేవుడు ఆమోదించుతున్నాడనే వారి వాదం.

ప్రజలపట్ల అలక్ష్యభావం చూపడం వలన ఈ దేశం చాలా నష్టపోయింది. స్త్రీలను క్రింది కులాలవారిని సమాజంలో అణచివేయడం వలన మన దేశం ఎంతో నష్టపోయింది.అందుచేత భవిష్యత్తులో ఈ సాంప్రదాయాలను, పద్ధతులను విడనాడి, దేవునియందు తమకుగల నమ్మకం నిజాయితీతో కూడిందని ప్రపంచానికి చాటాలి."

బెంగాల్లో తిండిదొంగల ఎత్తుల పట్ల ప్రభుత్వ ఉపేక్షాభావం

మార్కెట్లో సరుకు లేకుండా వర్తకులు దాచివేసినా ఏమీ చేయని పరిస్థితి

కలకత్తా, జూలై 13

చిల్లర వర్తకులు ఆహార ధాన్యాలను ఎక్కువ ధరకు అమ్ముతున్నారని టోకు వర్తకులు, టోకు వర్తకులు ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే ఎక్కువ ధరకు తమకు అమ్ముతున్నారని చిల్లర వర్తకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ అసలు మార్కెట్లో బియ్యం లేకుండా చేస్తున్నప్పటికీ ప్రభుత్వాధికారులు చేతులు ముడుచుకొని కూచుంటున్నారు.

నగరంలోను, పట్టణములలోను నవరించిన పద్ధతిని రేషనింగ్ అమలు జరుపుతున్నారు గాని గ్రామసీమలలో ప్రభుత్వం ఏమీ బాధ్యత వహించకపోవడం వలన అక్కడి ప్రజలకు తిండి గింజలు కరువు ఏర్పడింది నాడియా జిల్లా అంతటా, ముర్షిదాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలోను యింతమించి జిల్లా పరిస్థితులు ఏర్పడినాయి, షాపులలో ఎక్కడా సరుకు లభ్యం కావడంలేదు

ఈ ప్రాంతాలకు తక్షణం బియ్యం సంపాలని రాష్ట్ర ప్రభుత్వం ఆహార శాఖను ఆదేశించిందట పట్టణాల్లో యిప్పుడు అమలు జరుగుతున్న నవరించిన రేషనింగ్ విధానాన్ని గ్రామసీమల్లో కూడా అమలు జరుపనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ ఏ సి. సేన్ పత్రికల వారికి తెలియజేశారు

ప్రభుత్వ వర్గాలు ఈ విధంగా వత్తగుల్ల నడక నడుస్తూంటే మరో వైపున మార్కెటు పరిస్థితులు విషమిస్తున్నాయి. నవరించిన రేషనింగు పద్ధతిని అమలు జరుపుతున్నామని వారు చెప్పినప్పటికీ కలకత్తా నగరంలోను, శివారు ప్రాంతాలలోను ధరలు అధికారులు అదుపులో లేవు.

చిల్లర వర్తకులు ధరలు పెంచివేసి ఎక్కువ ధరలకు అమ్ముతున్నారు, అదేమంటే టోకు వర్తకులు తమకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే ఎక్కువ ధరలకు యిస్తున్నారని అంటున్నారు. ఈ విధంగా వర్తకులు పరస్పరారోపణలు చేసుకొంటూ మార్కెట్లో సరుకు కనబడకుండా చేస్తున్నారు. మార్కెట్లో ఒరిస్సా బియ్యం కనబడుతున్నాయిగాని బెంగాల్ బియ్యం కన్పించడంలేదు ఈ సరుకు ఏమైందో ఎవరికీ అంతుచిక్కడం లేదు.

దాచివేసిన ఈ సరకును ముందు బైటికి తీయిందడానికి పూనుకొనేందులు ప్రభుత్వం తనవద్దనున్న సరకును అమ్మిందడం తప్ప వేరు మార్గంలేదని అనుకుంటూందని తెలుస్తూంది.

సాంకేతిక డిప్లోమాలు

కేంద్రం గుర్తింపు

న్యూఢిల్లీ, జూలై 13

కేంద్రప్రభుత్వం క్రింద గల క్రింది తరగతి ఉద్యోగాలలోనూ, శాఖలలోనూ, అభ్యర్థులను చేర్చుకొనే నిమిత్తం కాకినాడలోని ఆంధ్రా పాలిటెక్నిక్ కళాశాలలో శిక్షణపొంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మాజీ పాంశేతిక డిప్లమా పరీక్షల మండలి కేడియో ఇంజనీరింగులో నిర్వహించిన అంతిమ పరీక్షలో ఉత్తీర్ణులైన వారి డిప్లమాలను తాత్కాలికంగా గుర్తించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది

సాంకేతిక వృత్తి విద్యార్థుల సమీక్ష మండలి సుద్దేశించిన నిబంధనావళికి అనుగుణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఢిల్లీలో ఇర్విన్ విగ్రహం తొలగింపు

న్యూఢిల్లీ, జూలై 13

ఢిల్లీలో పార్లమెంటు భవనం యెదుట ఉన్న నిలువెత్తు లార్డ్ ఇర్విన్ విగ్రహాన్ని రేపు తొలగించివేస్తున్నారు.

పార్లమెంటు భవనం దక్షిణద్వారం వద్దనున్న లార్డ్ విల్లింగ్డన్ విగ్రహాన్నీ, కృష్ణ భవన్ ఎదుటనున్న లార్డ్ చెమ్స్‌ఫర్డ్ విగ్రహాన్నికూడా ఒక వారంరోజుల్లో తొలగించి వేస్తున్నారు.

రాజధానిలోని విదేశీయుల విగ్రహాలన్నిటినీ తొలగించి వేయాలని ప్రభుత్వం చేసిన నిర్ణయం ప్రకారం వీటిని తీసివేస్తున్నారు ఇప్పటికన్నదే పదివిగ్రహాలను తీసివేశారు.

ఆఫ్రికాదేశాల మంత్రుల సమావేశం

కైరో జూలై 13

ఆఫ్రికాదేశాల రెండవ శిఖరాగ్ర సమావేశ సన్నాహాలకుగాను నేడిక్కడ 34 దేశాల ఆఫ్రికా ఏకైక్య సంస్థ మంత్రుల సమావేశమయ్యారు.

విజయవాడ సెంట్రల్ స్టోర్సు

ముఖ్యమంత్రికి పురప్రముఖుల విజ్ఞప్తి

విజయవాడ జూలై 14

విజయవాడ సెంట్రల్ కోఆపరేటివ్‌స్టోర్సు పాలకవర్గంనుండి పోటీపడుతున్న వివిధ రాజకీయ గ్రూపులను అవతలకునెట్టి స్టోర్సువిర్వహణను వ్రస్తుతానికి రాజకీయపక్షాలకు సంబంధం లేకుండా నిజాయితీతో కృషిచేసేవారికి అప్పగించ వలసిందిగా విజయవాడలోని కొంతమంది న్యాయవాదులు, స్టోర్సు వాటావారులూ ముఖ్యమంత్రికి ఒక విజ్ఞప్తి చేశారు.

ఇలా విజ్ఞప్తి చేసిన వారిలో శ్రీ సి చక్రవర్తి, శ్రీ సి వి. రామకృష్ణ, శ్రీ పాటిబండ అప్పారావు, శ్రీ యమ్. వెంకటేశ్వరరావు, శ్రీ పాటిబండ మందరావు మొదలుగాగల వారున్నారు.

వారి విజ్ఞప్తిలో యిలావుంది:

విజయవాడకు సంబంధించిన వ్యవహారాలు ఇటీవలి కాలంలో వార్తా ఎత్రికల్లో ఏతాక శీర్షికల్లో ప్రచురింపబడుతూ వచ్చాయి.

మొదటి విపరీతమైన వేనవిమందు పెంచడం, ఆ తరువాత అగ్నిప్రమాదాలు, ఆ పిమ్మట కోఆపరేటివ్ సెంట్రల్‌స్టోర్స్ ఎన్నికలతగాదాలు

ఈ దుస్సంఘటనలు అందుకు సంబంధించిన వ్యక్తులకుగాని, ఆ వ్యక్తులు సంబంధించిన పార్టీలకుగాని ఏమాత్రం ప్రతిష్ఠను తెచ్చేవిగా లేవు

మేమంతా కోఆపరేటివ్ స్టోర్సులో వాటాదార్లుగా వున్నవారమే. అసలు ఈ స్టోర్సును నెలకొల్పి నప్పటి నుండే పోటీ గ్రూపులవారు స్టోర్సును తమతమ స్వాధీనంలో వుంచుకొనే ప్రయత్నంలో వాటాలను తమ ఆనుమయాలచే విస్తారంగా కొనిపించారు. ఈ విషయం ప్రతి పత్రికలకూ తెలిసి యుండవచ్చు. అయినప్పటికీ ప్రభుత్వం పోటీ గ్రూపులకు సంబంధించిన వ్యక్తులనే డైరెక్టర్లుగా నామినేట్ చేసింది ఆ విధంగా తగాదాలు స్టోర్సులో కొనసాగడానికి ప్రభుత్వం దోహదం చేసింది జూలై 5 వ తేదీన జరిగిన విషయాలు పత్రికల్లో ప్రముఖ శీర్షికలతో వచ్చాయి.

తగాదాలకు బాధ్యతను ఏ వొక్కరిపైన వేయడం మా ఉద్దేశం కాదు. మా సంకల్పం అద్దూ అంతా వాటాదార్ల ప్రయోజనాలను కాపాడటమే సాధ్యమయితే విజయవాడ పేరు ప్రతిష్ఠలను నిలబెట్టడం తప్ప మాకు వేరే ఉద్దేశాలు లేవు.

అందువలన ఉద్రేకాలు తగ్గేంతవరకూ కొత్త డైరక్టర్లను నామినేట్ చేయడం మంచిదని సూచించుతున్నాం.

ఇప్పుడున్న పోటీగ్రూపులను వైదొలగవలసిందిగా ముఖ్యమంత్రి మందలించాలని మేము అభ్యర్థించుతున్నాం. రాజకీయ పక్షాలకు ప్రత్యక్ష సంబంధంలేని, నిజాయితీతో పనిచేసే ప్రజా సేవకులకు స్టోర్సు నిర్వహణకు డైరక్టర్లుగా నియమించాలని సూచించుతున్నాం.

కోఆపరేటివ్‌స్టోర్సు ఒక వ్యాపారసంస్థ ఇది ప్రజల మంచికోసం ఉద్దేశించబడింది. అందువలన దీనిని తగాదాలకు నిలయంకాకుండా చేయాలని, విజయవాడలోని పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రయత్నించవలసిందిగా ప్రభుత్వానికి, ముఖ్యంగా ముఖ్యమంత్రికి మేము విజ్ఞప్తి చేస్తున్నాం.

పదవులపంపకం ద్వారా కాంగ్రెస్ ముఠా తగవుల పరిష్కారం: విజయవాడ సెంట్రల్ కో-ఆపరేటివ్‌స్టోర్స్ ఎన్నికలవ్యవహారం

హైద్రాబాద్, జూలై 13

విజయవాడ సెంట్రల్ కో-ఆపరేటివ్ స్టోర్సు డైరెక్టర్లబోర్డు ఎన్నిక సందర్భంలో, పట్టణకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె యస్ రావు, కానసనభ్యులు డాక్టర్ టి. వి యస్. రావు, దలవరిరావు వర్గాలమధ్య చెలరేగిన వివాదాన్ని ముఖ్యమంత్రి పద్దుదాటు చేసినట్లు తెలుస్తున్నది.

12 మంది డైరెక్టర్లలో శ్రీ దలవరిరావు వర్గానికి 5 సీట్లు ఇమ్మనీ, ఉపాధ్యక్ష పదవి, ఉద్యోగుల నియామకం, కొనుగోలు కమిటీలు దలవరిరావు వర్గానికి ఇమ్మని ముఖ్యమంత్రి చెప్పినట్లు తెలుస్తున్నది, ఉభయులూ ఈనూతనకు అంగీకరించారట. డి ప్యూటీ రిజిస్ట్రారు ముందున్న పిటీషన్లు ఇప్పుడు ఉపసంహరించుకుంటారని తెలుస్తున్నది.

కానసన సభలోని ముఖ్యమంత్రి గదిలో ఈ పరిష్కారం జరిగింది. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య సహకారశాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి శ్రీ జి. యస్ రాజు, శ్రీ దలవరిరావు, శ్రీ ఖుద్దూస్, శ్రీ వేముల కూర్మయ్యలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కానసన సభలో ప్రస్తావన

కానసన సభలో ఈ ఎన్నికల గందర గోళం ప్రస్తావనకు వచ్చింది. రేపు ఈ విషయమై కానొక ప్రకటన చేస్తానని సహకార శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి తెలిపారు.

శ్రీ కొల్లంకి విశ్వేశ్వరరావు (కమ్యూనిస్టు, ప్రకాశంజిల్లా) అడిగిన ప్రశ్నకు శ్రీ రామస్వామి సమాధానమిస్తూ, ఈ స్టోర్సు 1963 ఏప్రిల్ 11 వ తేదీన ప్రారంభమయిం దన్నారు అదే రోజున ఒక జనరల్‌బాడీ సమావేశం జరిగిందని చెప్పారు

మొన్న జూలై 6 వ తేదీన ఇరువర్గాలు, పే ర్డేరు డైరెక్టర్లబోర్డును ఎన్నుకున్నారని తెలిపారు.

మంత్రి ఇంకా ఈ విషయాలు తెలిపారు.

"ఎలక్షన్ పిటిషన్ ఒకటి వచ్చింది. అది పెండింగులో వుంది. జి యస్. రాజు నాయకత్వానగల మొదటి డైరెక్టర్లజట్టు చేతిలో రికార్డులు వున్నాయి.

తెన్నేటి రికార్డులను డిప్యూటీ రిజిస్ట్రార్ ఎందుకు స్వాధీనం చేసుకోలేదు

స్పీకరు. మొదటి జట్టు డైరెక్టరు బలవంతంగా రికార్డు లాక్కున్నారని మంత్రి చెప్పారు.

పిల్లలమర్రి తగాదా

అధికధరలు-గృహిణులఆవేదనలు

మౌనంతో భరించి పూరుకొనడంకాదు; ఆందోళన చేయండి!

"ధరలు తగ్గించండి". అని సుంత్రులు ఒక వైపున వర్తకులకు విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నారు. మరొక వైపున ధరలు రోజు రోజుకు పెరిగి పోతూనే ఉన్నాయి.

బియ్యం, పప్పుదినుసులు, నూనె, కూరగాయలు, మొదలైన నిత్య జీవితావసర వస్తువుల ధరలు ఎంత ఎక్కువగా పెరిగిపోయాయంటే - నెలకు రెండు వందలు సంపాదించుకునే వారి దగ్గరనుండి తక్కువ ఆదాయాలుగల ప్రతివారూ దినదినగండంగా జీవితాలు గడుపుతున్నారు ఎంత డబ్బుపెట్టినా నాలు సరకులుకూడా ఇంటికి రావడంలేదు నిత్యం వాడుకునే కందిపప్పు ఇంతింతై, వటుడింతై అన్నట్టు కిలో రు 1, రు 1 2-0, రు 1-4-0, రు 1-8-0 దగ్గరకు నడిచింది, చేరు శనగ నూనె రు 2-8-0, రు 3 రు 4 లకు చేరింది ఏ కూర గాయాలూ వీశె 0-12-0, రు 1 తగ్గటంలేదు నల్గురున్న కుటుంబం అయితే ఏ విధంగా నిర్వహించడమూ? అని దిగులుచెందని గృహిణికానీ గృహస్తుడుకానీ ఉండరనడం అతిశయోక్తి కాదు

మరి, అడ్డు అదుపూలేకుండా ఈధరలు ఎందుకు పెరుగుతున్నట్లు? రక రకాలైన వాదనలు ప్రతివాదనలు - పడేళ్ళుగా చెబుతూనే ఉన్నారు. ధాన్యం పండని ప్రాంతాలైతే పోనీ, పంటలు పండక ధరలు పెరిగాయనుకుందాం, దేశానికే ధాన్యాగారం అనదగిన ఆంధ్ర దేశంలోను అందులోనూ కృష్ణాగోదావరి డెల్టా ప్రాంతంలోను బియ్యం దొరకని పరిస్థితి ఏమిటి? ఎంత హాస్యాస్పదం?

ఇదిఒక యేడా! రెండేళ్లు స్వాతంత్ర్యం వచ్చిన ఈ పదిహేను సంవత్సరాల కాలంలోను ఎన్నడు పెరగనంత హెచ్చుస్థాయికి ధరలు పెరిగిపోయాయని మన కొత్త ప్రధాన మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రిగారే చెబుతున్నారు!

ఈ ధరలను అరికట్టడానికి ప్రభుత్వానికి అధికారాలు లేవా? దేశ రక్షణ చట్టం లేదా? పోలీసులు జైళ్ళు ఏమైపోయాయి? ఇవన్నీ అందరినీ వేధిస్తున్న ప్రశ్నలు

పదేళ్లుగా వాదోపవాదులు

ధరలు పెరగడానికి ప్రణాళికలకు ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టడం కారణం అన్నారు. అభివృద్ధి పొందుతున్న అరికవిధానంగనుక తక్కువ మాత్రం ధరలు పెరగక తప్పదన్నారు ఆహార ధాన్యాలు మనకు పరిపడినన్ని పండటం లేదన్నారు రైతుకు ప్రోత్సాహం లేదన్నారు, వర్తకులు న్యాయమైన లాభం తీసుకొని ప్రజల క్షేమం దృష్టిలో పెట్టుకోవాలని హితబోధ చేశారు. అదిగో ధరలు అరికడతాం కఠినంగా శిక్షిస్తాం" అని అన్నారు కాని పరిస్థితి నానాటికీ తీవ్రతరం అయిపోతూండే కాని ధరలు కుదుట పడలేదు

ప్రణాళికల వలన జాతీయాదాయం పెరిగిందికదా! ఆ ఆదాయం ఎక్కడకుపోయింది? అభివృద్ధి పొందుతున్న ఆర్థిక విధానంలో ధరల తీవ్రవృద్ధికాని జీవిత ప్రమాణాల అభివృద్ధి అక్కరలేదా? ఆహార ధాన్యాలకివి ఎన్నాళ్లు విదేశాలమీద ఆధారపడతాం? రైతుకు ప్రోత్సాహం అంటున్నారు రైతు అమ్మబోతే ఆడవి కొనబోతే కొరివి అని దాన మనుతున్నాడు కదా! ఎనిమిదు రోజులలో ధరలు తగ్గించివేయడం, చౌకగా కొని వేయడం ఆ తర్వాత పెంచివేయడం ఇది రహస్యం కాదు బహిరంగ రహస్యమే కదా!

ఇంతకీ ఇప్పుడు తెలుగు దేశంలో, డెల్టా ప్రాంతాల్లోధాన్యం విల్వలేదంటారా? పల్లెటూళ్ళలోను పట్టణాల్లోను దొంగతనంగా సరకు దాచిఉంచినమాట నిజంకాదా?

సరిపెట్టుకొని ఊరుకోవడమేనా?

ఇదేదో, శాసనసభ్యులు, రాజకీయ సంస్థల నాయకులు, మంత్రులు చర్చించి తేల్చదగ్గ విషయాలనీ మనకు సంబంధంలేని విషయాలనీ సరిపెట్టుకొని పూరుకునే విషయమా?

ప్రతి గృహిణీ తెల్లవారి లేస్తే ఆందోళన గురి అవుతున్న సమస్యగా ఈ అధికధరల సమస్య తయారైంది. అందుచే ఎవరంతట వారు ఎక్కడి కక్కడ పూనుకొని దీనిఅంతు, దరీ ఏమిటో తేల్చుకోవాలి ముందు వివిధ ప్రాంతాలలో ఈ అధికధరల సమస్య ఎంత తీవ్రంగా ఉందో వత్రికా ముఖాన పదిమందికి తెలియజేయాలి, అందుకు మహిళలు తమతమ పట్టణాలలో వల్లె ఖూళ్ళలో ఏయే వస్తువులచిల్లర ధరలు ఏవిధంగా ఉన్నదీ, ఏ సరకులు కొంతగా ఉన్నదీ, అందువలన వడుతున్న అవస్థలను మహాభ్యుదయానికి వ్రాయండి. అంతటితోనేకాదు ఈ వాస్తవ పరిస్థితులను యింటింటా ఈ అధిక ధరల వలన కల్గుతున్న అవస్థలను ప్రభుత్వానికి తెలియజేయడమూ అవసరం:

"అడిగితేనే కాని అమ్మైనా పెట్టదు అందోళన చేస్తే కాని ప్రభుత్వమూ గుర్తించదు అన్న విషయం గుర్తుంచుకొని ఒక కార్డు మక్కు ఆంధ్ర ముఖ్యమంత్రికి కూడా వ్రాయండి

గౌరవనీయులైన ఆంధ్ర ముఖ్యమంత్రికి!

"గౌరవనీయులైన ఆంధ్ర ముఖ్యమంత్రికి. మహాశయా!

ఈ అధికధరలను తగ్గించడానికి మీరు ఇంతవరకు గట్టిగా పూనుకోలేదు ఇందువలన మేము ఎడే ఇబ్బందులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ప్రజల ఆహారం దాచివేయడం, దానిపై అధికలాభార్జన చేయడం సంఘ వ్యతిరేక చర్యను అరికట్టి ఆహార ఎదార్థాలను, ఇతర జీవితావసర వస్తువులన్నిటి ధరలను మాకు అందుబాటులోకి తేవాలనీ, అందుకు మీరు తక్షణదర్యాప్తుకోవాలనీ, కోరుకున్నాం"/అని వినతి చేయండి.

ముఖ్యమంత్రికి కార్డువ్రాస్తే, ఏమవుతుందని సందేహించకండి ఎది గడ్డి పోచలు కరిస్తే ఒక ఏనుగును నిలబెట్టగలవు పదిగొంతుకలు వినిపిస్తే జనవాక్యం ఏమిటో వ్యక్తం అవుతుంది జనవాక్యాన్ని, అందులో మహిళా జనవాక్యాన్ని ప్రభుత్వంవినకతప్పదు

—హైతి

నేటి సమాజ వ్యవస్థ

మన పూర్వులు అష్టవిధ వివాహాలు పేర్కొన్నారు. అందులోని గాంధర్వ వివాహము ఇప్పుడు అందరూ కోరుకొంటున్నారు ఈ వివాహంలో వధూవరుల ప్రేమే ప్రధానం, కాని ఇలాంటి వివాహాలలో చాలా మటుకు, కుల, ధన, మత తేడాలవల్ల వీరు సంఘాన్ని పెద్దలను యెదిరిందలేక భగ్నప్రేమికులవుతున్నారు. కొంతమంది ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు అందుకని చొరవ,సాహసం లేని వారు వీటి జోరికి పోకూడదు ముఖ్యంగా ఆడవారు వయస్సు ప్రభావంవల్ల యెదుట వ్యక్తి వివరాలు కనిపెట్టకుండా మాటలకు లొంగి మోసపోవుట మంచిదికాదు పుడుపుడు నేరం కప్పుకోగలదు. స్త్రీని ప్రకృతి బయట పెడుతుంది, అయినా ప్రేమించినవారిని పురుషుడు సులభంగా మర్చిపోగలడేమోగాని స్త్రీ సాధారణంగా జీవితంలో ఒకరినే ప్రేమించగలదు. స్త్రీ, కామం కన్నా పురుషుడినుంచి, ఆప్యాయత తన్నే సర్వస్వంగా ప్రేమిందాలని కోరుతుంది. ఈ ఆదరణలోపం చేతే చాలా పంపారాలు విషపూరితా లవుతున్నాయి

పెద్దలు చేసే వివాహాలలో కట్నాలబాధ, తాము ప్రేమించి చేసుకోడానికి మన సంఘ పరిస్థితులు (కలని మెలని వుండటానికి) అనుకూలంగా లేవు. అందుచే వయస్సు మీరిన

శ్రీమతి అడవికొలను పార్వతి

ఎల్లలు కూడా వివాహాలు లేక వుండిపోతున్నారు కొన్నిచోట్ల ఇలాంటివాడు కలని పని చేస్తూ స్నేహంవల్ల భార్య వున్నతనిని కట్టుకొనడం కూడా కద్దు స్త్రీలు తమసాటిస్త్రీల కేపరిస్థితులలోను అన్యాయం చేయకూడదు

'సవతిపోరు' కష్టంకదా! కానవాలు పున్నంతమాత్రాన లాభంలేదు ప్రజలలో పరివర్తన కల్గనంతదాకా యువకుల తలిదండ్రులు పెద్దవదుపు చదివించి అ బర్యంతా కట్నాల ద్వారా రాబట్టాలని చూస్తాడు చాలామంది పెద్దల మాటలను జవదాటలేదు, కన్య గుణం, రూపం కన్నా కనకానికే ప్రాధాన్యత ఇప్పుడవల్ల రూపవతులు సుగుణశీలురయిన ధనలేమిచే మనలవనికో అప్రయోజకునికో రోగిష్టికో భార్యలవుట తటస్థించుచున్నది. మన ప్రాచీన గ్రంథాలో వధూవరుల, ఆరోగ్యం మాదాలని, తీవ్ర వ్యాధులవారు, వివాహోత్సవులు కారని స్పష్టం చేశారు. నేడు పెళ్ళిచేయకపోతే ఓ పెద్ద నేరం అనుకోవటంవల్ల డాక్టర్లు వివాహానికి ఎనికిరారని చెప్పినా ఆఖరికి నపుంసకులయినా కూడా మళ్ళీవరచి, వివాహాలు జరుపుతున్నారు విప్పాకికమైన వైద్యుల ద్వారా వధూవరులు వివాహార్హత పొందితేగాని పెళ్ళి జరగకూడదని గట్టి నిబంధన లేర్పరచాలి ప్రజలలో మానవత్వం, పాపభీతి ప్రభుత్వభయంలేక పోవుట మూలాన్ని పెళ్ళి అనే పేరుతో యెదుటివ్యక్తిని నాశనంచేయగల్గుతున్నారు.

నేడు మనకిఉత్పత్తి తక్కువయి వున్నది అందరికీ సమంగా లేక అర్థికమాంద్య మేర్పడుటచే, ప్రతివారు ధనం అన్యాయంగానైనా సంపాయించాలని చూస్తున్నారు దానికోసం డాక్టరు ఇంజనీరింగు మొదలయిన చదువులు అభ్యసించే దదివించి పదిహేనువేలయినా కట్నం రాబట్టాలని చూస్తున్నారు. కనుక ఇలాంటి సంఘ వ్యవస్థ మారన తకాల వరకట్ను నిషేధ చిల్లు లాభ-లేదు నేడు న్యాయంగా వున్నందువల్ల అనేక కష్టాలు వెదుర్కొనవలసివస్తోంది. సంపాదన వదురాలైన యువతిని తేనుకొన్న తనకు చేదోడుగా వుంటుంది స్త్రీకు సమానంగా ఆస్తి హక్కుఉంటుంది రాలేదు ఇవి పున్న కట్నాలు పోవచ్చు, పూర్వం అమ్మమ్మలనాడు స్త్రీ మగవితోనైనా గట్టిగామాట్లాడి చదువు సంధ్యలు పెద్దగా నేర్చి యెరుగనిది, కాని ఇప్పుడు కొంతమటుకు, చదువు, ఉద్యోగాలు, మాకు ఇలాంటి హక్కులు కావాలనడం తప్పు కాదుగదా!

అలాగే ఉత్సాహవంతులైన యువకులు, యువకులు పెద్దలు కట్నాలు ప్రమేయం లేకుండా వివాహాలు చేసుకోవాలి. చాలామంది అలా చేసినవారు, అప్పుడు ఇప్పినవారు, పుచ్చుకొన్నవారు కూడా, మన స్వత్వంలో మార్పు తెచ్చుకోవచ్చు. కనుక మన మహిళా సంఘాలు కేవలం వినోద కార్యక్రమాలకి, ఆడంబరాలకి పోక, సమస్యా పరిష్కారానికి పూనుకోవాలి మనలో చైతన్యం, విజ్ఞానం మనమె తెచ్చుకోవాలి, ఈసుపోక కాలక్షేపాలతో, చింతలతో వృథా చేయక స్త్రీలందరు, తమకి సువర్ణమైన సమాజం యేర్పడేందుకు కృషి చేయాలి దానిన మన స్వత్వం, పౌరుత్వం వదలాలి సాటిస్త్రీని తామే, అవమానించకక్ష పరిస్థితులను, వారికి తొలగించి మరెవ్వరికీ ఇలాంటివి కల్గకుండా సంఘంలో మార్పు తేవాలి ఇలాంటివాటికి రచయితల సహకారం అవసరం ఇప్పటికీ, వివాహంలేని మగవాడు డబ్బుహీదబెట్టుఎని కన్యాకుల్కం. ఇప్పి వివాహం ఆడేవాడు లేకపోలేదు ఏదేశంలో అయినా డాక్టర్లు, ఇంజనీర్లు వృద్ధి అవడం ప్రగతికాదు వారి అవసరమెంతతక్కువగా వుంటే, అంత అభివృద్ధి సారించినట్టు యెక్కువ ధనవంతులు తమ సంపద నెవరు దోస్తారో అని అనుక్షణం కాపలా కాయలేక బాధపడితే చేదవారు "గంజిలోకి ఉప్పు' లేక బాధపడ్తున్నట్టు వుంది మన స్థితి జీవితావసర వస్తువులను, వ్యవసాయ క్షేత్రాలలో ఇతోధికంగా పండించి, పొగాకు లాంటి పంటలను తగ్గించాలి రైతులకు న్యాయం జరగాలి, వ్యవసాయంమీద మనందరికి మోజుపెరగాలి సాధ్యమైనంతవరకు మనదేశం స్వయంపోషకత్వంగా వుండి, ప్రజలలో దొంగతనం, లంచాలు, మోసరితనం, అన్యాయపు పనులు నశించినా దే మనం సంపదను వృద్ధిచేసుకోగలం జీవితావసరాలు అన్నినదుపాయాలు అందరికి సమానంగా కల్గే ప్రేమపూరిత నవసమాజంకోసం మనమందరం కృషిచేయాలి గవర్నమెంటు జూదాలు రేసులు ఇంకా ఇతర వ్యసనాలను నిషేధించాలి ధనవంతులు రేసులలో డబ్బు తగలేస్తే, పనిచేసే ఆప్యాయమ్మ రూపాయ కూలిలో అర్ధరూపాయి తన మొగుడు తాగుడికి తగలేసి ఆడుగుతే కొట్టాడనినోల.

కనుక ప్రజలు చిన్నతనం నుంచీ ఉత్తమ సాహిత్య పఠనం, పైచెప్పిన గుణాలు అలవరచుకోవాలి.

మగపిల్లలు కాలేజీలో తమతోటి ఆడపిల్లలకు పేర్లు పెట్టుట, లేఖలు రాయుట ఇంకా ఇతర అల్లరి వేషాలు మాని, మర్యాద ఇవ్వడం నేర్చుకోవాలి విద్యార్థి జీవితంలోక్రమశిక్షణ, గురువుల యెడనయంలేక పోతే యెలా? కనుక, మన వివాహ వ్యవస్థ ఎటువంటిదిగా వుండాలో మనం యెటువంటి సమాజం స్థాపనకు పూనుకోవాలో, ఇవన్నీ మనం చర్చించుకుని వాటికోసం కృషిచేయాలి అప్పుడే భారత స్త్రీ స్థానం పరిసంపదలతో ఆనందలతో తులతూగుతుంది

గ్రామాలలో, పట్టణాలలో మన మహిళ

ఆంధ్ర దేశము - ఆహార ధాన్యాలు

ఆంధ్ర దేశంలోని 20 జిల్లాలో తొమ్మిది మిగులు జిల్లాలు. నాల్గు స్వయం పోషకంగా ఉండే జిల్లాలు ఏడు తరుగు జిల్లాలు. రాష్ట్రంలో బియ్యం ఉత్పత్తి 1961-62 లో 44 లక్షల, 45 వేల టన్నులు. 1962-63 లో 41 లక్షల, 37 వేల టన్నులు 1963-64 లో 41 లక్షల 59 వేల టన్నులని ఎండాయి రాష్ట్రంలో అవసరాలు సుమారుగా 38 లక్షల 4 వేల టన్నులని అందనా

మనలో మనం

మహిళాభ్యుదయం ఇది వరకు ప్రతీ మంగళవారం ప్రచురించబడేది. ఇప్పుడు ప్రతీ గురువారం వెలువడుతుంది. కావున సోదరీమణులు తమ రచనలను సోమవారంనాటికే అందేటట్లు పంపించండి

* * *

ఇకనుంచి వారంవారం ఒక వర్తమాన సమస్యపై 'హైతైషి' వ్యాసం తప్పక ఉంటుంది ఇందుపై సోదరీమణులుతమఅభిప్రాయాలతెలుపండి

* * *

దేశదేశాలలో మహిళలు తమ జీవన పరిస్థితులను మెరుగు పరచుకొనేందుకు, సమాజంపట్లు, దేశంపట్ల తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించేందుకు ఏ విధంగా కృషి జేస్తున్నారో, వారి అనుభవాలేమిటో తెలిపే వ్యాసాలను వారం వారం మీకు అందజేయగలం

* * *

విద్యార్థినులకు వారి సమస్యలకు సంబంధించిన ప్రత్యేక శీర్షిక "కుమారీ!" మీరుచూస్తూనేఉన్నారు విద్యార్థినులు అందుపై తమ అభిప్రాయాలను తెలియ జేస్తారా?

కుమారీ...

కొత్త క్లాసు, కొత్త పుస్తకాలతోబాటు కొత్త బట్టలు కట్టించుకునే ప్రయత్నంలో ఉన్నవనుకుంటాను ఎంత క్లుప్తంగా యిదు దుదామనుకున్నా కనీసం నాలుగయిదు జతల బట్టలయినా లేకపోతే నిత్యం యిబ్బంది తప్పదు, ఈ రోజుల్లో నాల్గయిదు జతల బట్టలంటే కనీసం వంద రూపాయలైనా కావాలి, బట్టలధరలు అంత ఎక్కువగా పెరిగిపోయాయి ఇద్దరు, ముగ్గురు చదువుకునే అడ పిల్లలున్న కుటుంబమయితే కేవలం బట్టలకే రెండు మూడు వందలు కావాలి, అందుచేత బట్టలను ఎంచుకోవడంలోను, కట్టుకోవడంలోను సాధ్యమైనంత పొదుపుగా నిరాడంబరంగా ఉండాలి, అ విధంగా ఉండటంలోను పొదుపుగా వుండాలి.

నాల్గయిదు జతల బట్టలూ, నాల్గయిదు వందలు పెట్టికట్టించుకునే "ఖరీదైన జీవితాలు" గడిపేవారి తోటి మనకెందుకు? నూటికి 90 మందిగా ఉండే సామాన్యమైనవారి సంగతే మనకు కావాలి. అట్టి వారికి స్వంతాభ్యత లేవీ ఉండవు ఉండనక్కరలేదు.

అసలు కాలేజికి, స్కూలుకు ఎటువంటి బట్టలు కట్టుకొని వెళ్ళాలి? ఈ విషయం చాలామంది తమ రోజులలో ఆలోచించడం లేదు, విద్యాలయాలకు వెళ్ళేది విద్య నభ్యసించడానికి తప్పితే విలాసాలకు. సరదాలకు కాదు అందుచేత నిరాడంబరంగా, గౌరవనీయంగా,హుందాదుస్తులు ఉండాలి, బట్టలు ధరించడంలో సమవేశం అవుతూ, అశుభ్రంగావున్న పేటలలో అజ్ఞానులకు మంచి విషయాలు బోధిస్తూ, ప్రగతిపథంలోకి పయనిస్తున్న రచనలు సాగిస్తూ ఉద్యోగాలలో వున్నవారు మంచి జ్ఞానాలుచేస్తూ పురోగమింపాలి. ఈ నాటి స్త్రీ ప్రజాంధనాయకులా నిరహం ఆలాపం మూర్ఖపోయే సుకుమార పద్మంలాంటి మెత్తనయిన అవయవాలతో బలహీనులు కాక దృఢగాత్రిగా వుండాలి స్త్రీలో బలహీనత ఆసరాగా అరేబియన్ నైట్సులో రాజు రోజుకో స్త్రీని వారుకొని ప్రొద్దున్న చంపించడం, అవసరం లేకపోయిన, అందమైన స్త్రీందరిని తన భార్యలుగా చేసుకోవడం అమెను చెరపట్టడం లాంటి దుర్మార్గాలు జరిగాయి. మంచి వ్యాయామసరుకు రక్షణ కవసరమైన ఆయుధ విద్య తప్పక నేర్వాలి 'తిరిగి అడవి చెడింది" అన్న సామెతగా పురోగమిస్తున్న స్త్రీలని మనం అక్షేపణ చేయక ఈ మహా యజ్ఞంలో, మనం ఒక సమిధఅయి దేశంలోని క్లిష్టసమయ లో చేతనయినట్టు తోడ్పడి మన కష్టాలకి వివరణోపాయాలు మనం ఆలోచించుకుని ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మించుకుందాం

దంలో భిన్నాభిప్రాయాలు ఉండవచ్చు. అభ్యంతరం లేదు, కాని సమయం సందర్భం లేకుండా వస్త్రాలంకరణకు దిగితే అభాసు పాలవుతారు.

కాలేజికివెళ్ళే నీవు ఈ పాటికి గమనించే ఉండవచ్చు: అతి ఖరీదైన నిట్కూడు, నైలాన్లు కట్టుకొనివచ్చే విద్యార్థినులు అందరి దృష్టినీ అనుకోకుండా ఆకర్షిస్తారు అనవసరమైన ఆకర్షణ పట్టి ఫలితాలకు దారి తీస్తుందో మనకు తెలుసు.

అయితే ఖరీదైన బట్టలు కట్టుకున్నవారే లేనిపోని ఆకర్షణకు తావిస్తారనుకోకూడదు బట్టలు ధరించే తీరుకూడా ఒక వ్యక్తి అభిరుచికి గీటురాయి అవుతుంది స్కూలుకు, కాలేజీకి వెళ్ళేవాడు లోనెక్" చోళీలు, బ్యాక్‌లెస్" చోళీలు వేసుకొని వెళ్ళారనుకుందాం. ఆడపిల్లల కాలేజీ అయితే కాలేజీదాకా వెంటబడి 'పిగబెట్టే' వారు కొల్లలుగా తయారవుతారు, చౌకబారు రిమార్కులు, హేళనలుఎక్కువఅవుతాయి మగ పిల్లలున్న స్కూళ్ళు విద్యాలయాలైతే, విద్యార్థులు మరింత కోతి కొమ్మచ్చి ఆడతారు,

అందుచే ఎంత హుందాగా, నిండుగా బట్టలు ధరిస్తే చదువుకునే వీవంటివారికి అంత గౌరవ ప్రదంగా ఉంటుంది. తక్కువ ఖరీదు బట్టలు కట్టుకున్నంత మాత్రాన వీకువచ్చే నామోషీలేదు, ఎక్కువ ఖరీదు బట్టలు కట్టుకుంటే వచ్చే మర్యాదేలేదు అది నడవడికలో చదువులో, విజ్ఞానంలో, సంస్కారంలో, ఉన్నతదర్శాలలో ఉండే విషయం!

'డబ్బులేదు గనుక తక్కువ ఖరీదు బట్టలు కొనుక్కో, డబ్బుంటే పైలాన్ చీరలు, నిట్కూలు కొనుక్కో' అని కాదు, ఎంత కలవారైనా, పెళ్ళి పేరంటాలకు వెళ్ళే సందర్భం చదువుకునేందుకై స్కూలుకు, కాలేజీకి వెళ్ళే సందర్భం ఒకటే కాకాలపు కదా!

హైస్కూళ్ళలో ఇన్నాళ్ళకు యూనిఫారం దుస్తులు వచ్చి పరిస్థితిని చాలా మెరుగు పరచాయనికన్నప్పటికీ డబ్బుఎక్కువతక్కువలతో నిమిత్తం లేకుండా అందరూ ఒకేరకమైన జాకెట్టు పోజీలు పావడలు ధరించితే చూడ ముచ్చటగా ఉంటుంది. అతి ఖరీదైన బట్టలు కట్టుకొనివచ్చి తమ డబ్బును దర్పాన్ని ప్రదర్శించాలనుకునేవారికి అవకాశం లేదు అవిదంగా అందరూ "సమాను' లనే భావం పిల్లలందరిలోను ఏర్పడుతుంది. అందుచే కాలేజీలకుకూడా యూనిఫారం దుస్తులు పెడితే అది ఎంతో హర్షించదగిన విషయంగా ఉంటుంది మీరు "యూనిఫారం" డ్రెస్ మీరే ఎందుకు రూపొందించుకోకూడదు?

పిల్లలకు సుఖమయ భవిష్యత్తు చేకూర్చడంలో తల్లుల కర్తవ్యం

కడుపునిండా పాలు త్రాగి, కంటినిండా నిద్రపోతూ ఆ నిద్రలోనే చిరునవ్వులు చిందించే పసిపాపను చూసి, ఆ పాప భవిష్యత్తు గురించి మధురాతి మధురమయిన కలలు కంటూ ఏ మాతృమూర్తి మనసు సంతోషంతో నిండిపోదు; కాని నేటి ప్రపంచంలో అనేక దేశాలలో తల్లులు తమ పిల్లలకు తగినపాలు ఆహారం యివ్వలేక, ఆరోగ్యకరంగా పెంచలేక, సరియైన విద్యాబుద్ధులు చెప్పించలేక వ్యధ చెందుతున్నారు. సోవియట్ రష్యాలో గత సంవత్సరం ప్రపంచ మహిళా మహాసభ జరిగినప్పుడు, ఆ సభ జరిగిన క్రెమ్లిన్ సభాభవనానికి వందలాది సోవియట్ బాలబాలికలు/ ప్రతినిధులకు జేజేలు చెప్పడానికి వచ్చారు. సోవియట్ బాలల ఆరోగ్యం, ఆనందంతో తొణికిసలాడే ముఖాలు చూసి మహిళా ప్రతినిధులందరు ముగ్ధులయ్యారు మరి వివిధ దేశాలలో పాపలను కూడా అంత ఆదర్శవంతంగా పెంచడం ఎప్పుడు? ఎలాగ?

సంవత్సరం క్రితం ప్రపంచ మహిళా మహాసభ మాస్కోలోజరిగింది స్త్రీసమందున్న ముఖ్య సమస్యలు, పిల్లల ఆరోగ్యం, సుఖమయ జీవితాల గురించి అందులో చర్చించారు

ఈ మహాసభ గురించి 'సోవియట్ వుమెన్" పత్రికా కార్యాలయానికి ఇంకా ఉత్తరాలు వస్తూనే ఉన్నాయి. ఈ ఉత్తరాలలో వారు,సోవియట్ బాలలనుచూసి తాము పొందిన ఆనందాతిరేకత గురించి - ఆరోగ్యం, సంతోషం, ఉల్లాసం తొణికిసలాడుతున్న వారి జీవితాలను చూసినప్పుడు పొందిన మధుర భావనల గురించి ఎంతగానో వ్రాశారు. ఇతర దేశాలలో బాలలు కూడా సోవియట్ బాల బాలికల వలనే సుఖంగా, సంతోషంగా, భవిష్యత్తు పై విశ్వాసంతో జీవించే రోజు ఎప్పుడు వస్తుందా అని తాము కలలు కంటున్నట్లు ఈ ఉత్తరాలలో వ్రాస్తున్నారు

ఈనాడు ప్రపంచంలో అనేక మంది పిల్లలు తగిన ఆహారం లేక ఏడాది రాకముందే మరణించుతున్న అనేక రోగాలతో తీసుకుంటున్న దేశాలు ఎన్నో ఉన్నాయి. అనేక దేశాలలో పిల్లలకు పాలులేవు బాల్యంలోనే కష్టపడి పని చేసుకోకపోతే కడుపు నిండక పోవడం వలన పేలాది బాల బాలికలు స్కూళ్ళకుపోయి చదువుకోలేక పోతున్నారు, లేదా తగినన్ని స్కూళ్ళు, తగినంతమంది ఉపాధ్యాయులు లేక విద్యనభ్యసించలేక పోతున్నారు, అంతేకాక అనేకమంది తల్లులు పనిలోకి వెళ్ళినపుడు నగలంతా పని పాపలను వంటరిగా యింట్లో వదలిపెట్టి పోవలసి వస్తుంది, ఎందుకంటే ఈ పసిపాపలను ఉంచడానికి, క్రెచేలు, కిండర్ గార్టెన్లు లేవు.

ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం 1959 లో "బాలల హక్కుల ప్రకటన'ను అమోదించింది. కాని ఈ నాటివరకు పెట్టుబడిదారీ దేశాలు ఈ ప్రకటనను అమలు జరపడంలేదు.

ఈ దేశాలలోని బాలలు ఆరోగ్యవంతంగా సహజంగా పెరిగి పెద్దవారుకావడానికి తగిన అనుకూల పరిస్థితులు లేనందుకు ప్రపంచ మహిళా మహాసభ ప్రతినిధులు ఎంతో ఆందోళన పడుతున్నారు సోషలిస్టు దేశాలలో పిల్లలను ఆరోగ్యంగా పెంచడంలో, వారికి విద్యాబుద్ధులు చెప్పడంలో ప్రధానాభ్యతపడుతున్నదే, ఈ విషయాన్ని సోషలిస్టు దేశాలలోని స్త్రీలు మహాసభలో వివరించుతూంటే మిగిలిన ప్రతినిధు లందరూ ఎంతో శ్రద్ధాసక్తులతో విన్నారు. యావత్తు ప్రపంచంలోని బాలలందరకు సుఖమయమైన భవిష్యత్తు చేకూర్చడం తమ కర్తవ్యంగా భావించని మహిళ అంటూ ఆ ప్రతినిధివర్గంలో ఎవరూ లేరని చెప్పవచ్చు.

'వసుధైక మాతృమూర్తిమహిళా" అనే మహోన్నతమైన పదాన్ని ప్రపంచ మహిళా మహాసభ అన్ని ఖండాల స్త్రీలను ఉద్దేశించి చేసిన విజ్ఞప్తిలో ఉటంకించింది.

ఈనాడు ఏ తల్లీ ఒక్క తన పిల్లలగురించి మాత్రమే ఆలోచించదు వారి సంరక్షణ, సుఖమయ జీవితాలకే పరిమితం కాజాలదు. మన భూగోళంపై నివసించుచున్న పిల్లలందరికీ సుఖమయ జీవితాన్ని కోరుతూంది ఇందు కొరకు మొట్టమొదట ప్రపంచశాంతి అవసరం, సార్వత్రిక నిరాయుధీకరణ, అణ్వస్త్ర పరీక్షల నిర్బంధాల కూడా సాధించవలసి వుంది లేని పక్షంలో భావితరాలవారికి ఇవి ఎంతో విపత్కరంగా పరిణమిస్తాయి.

అంతర్జాతీయ బాలల దినోత్సవం, ప్రపంచ మహిళా మహాసభ వార్షికోత్సవాల సందర్భంలో ప్రపంచంలోని తల్లులందరూ ప్రపంచంలోని పిల్లలహక్కుల సంరక్షణకు పాటుపడతామని శపథం చేస్తారు. ప్రపంచంలోని తల్లులందరు ఎంత ఎక్కువ ఐక్యతను ప్రదర్శించితే వర్తమాన, భవిష్యత్ తరాలకు అంత ఎక్కువ మేలును చేకూర్చగలరు

ప్రతి గురువారం ప్రచురణ

వచ్చేవారం

ఇండోనేషియా స్త్రీల పురోగతి!

* * *

2000 వ. సంవత్సరంలో స్త్రీల జీవితం ఎలా ఉంటుంది?

ఆఫ్రికాదేశాలస్త్రీలలో అపూర్వ చైతన్యం

అంతర్జాతీయ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి కార్మెన్ జాంతి. నూతనంగా స్వాతంత్ర్యం పొందిన, ఘనా, మాలి, గినీ, నైగీరియా దేశాల్లో పర్యటించి, అక్కడ దేశ స్వాతంత్ర్యం సాధనతోబాటు స్త్రీల విముక్తికి జరుగుతున్న కృషిని పరిశీలించారు. వలసపీడననుండి విముక్తి పొందిన ఆఫ్రికా జాతి స్త్రీలలో ఎంత చైతన్యం వెల్లి విరుస్తూందో, ఈ వ్యాసంలో తెలియజేశారు.

మేము గినీనుండి మాలి, తర్వాత ఘనా, నైజీరియాలకు వెళ్ళాము.

బొమాకోలోనూ మాలిలోని ఇతర పట్టణాలలోను, పల్లెటూళ్ళలోను ప్రపంచ మహిళా సంఘంఅంటే ఎంతో ఉత్సాహాన్ని ప్రదర్శించాడు. విమానాశ్రయంలో మాకు స్వాగత యిచ్చిన ప్రతినిధి వర్గంలో సూడాన్ పార్లమెంటు సభ్యులలో పార్టీ

మహిళా విభాగం కార్యదర్శి అయిన శ్రీమతి అయోవాత్రె తదితరులు ఉన్నారు.

గినీ వలెనే మాలీలోకూడా వలస పరిపాలన వలన ఏర్పడిన దారిద్ర్యాన్ని, వెనుకబడిన తనాన్ని రద్దుచేయడానికి ఐక్య ప్రజాఉద్యమం ద్వారా కృషిచేస్తున్నారు, సామాజికాభివృద్ధికి సరియైన మార్గంలోనే కృషిచేస్తున్నారు

బకోలో వందలకొలది స్త్రీలను మేము కలుసుకొన్నాం, చాలా అమాయకత్వంనుండి అజ్ఞానంనుండి వారు యిప్పుడిప్పుడే బయటపడుతున్నారు కాని అందరిలోనూ ఒకలక్షణం సర్వసామాన్యంగా కనిపిస్తోంది, అది రైతు స్త్రీలోనేమి నర్సులు, టీచర్లు, ఆఫీసులో పని చేసే ఉద్యోగినులు, రాజకీయ, ట్రేడ్‌యూనియన్ ఉద్యమ కార్యకర్తలు, వృద్ధురాండ్రు, యువకులు ఎవరైనప్పటికీ తమ అభివృద్ధిపట్ల దేశంపట్ల వారు గర్వపడుతున్నారు.

ఎందుకంటే పిల్లలుగానీ, అమ్మమ్మలుగాని వ్రాయడం, చదవడం,చేతికాని వారుడబ్బు అంటే వారికి తెలిసివుండేదికాదు అయితే అదే సమయంలో స్త్రీలుకూడా పురుషులతో సమంగా చూడబడేవారట ఈ ఆఫ్రికా దేశాల్లో స్త్రీలకు, పురుషులకు సమానంగా పని నంచి ఇచ్చేవారని చూపులు వంటలు సమాజం యొక్క ఉమ్మడిఆస్తిగా వుండేవని నాకు చాలాసార్లు ఇక్కడ చెప్పారు

ప్రైవేటు ఆస్తి

భూములు ప్రైవేటు ఆస్తి అయినప్పుడు స్త్రీ పురుషుల మధ్య వివక్షత ఏర్పడింది, ఇంటికి అనుకుని చిన్నచిన్న పెరట్లు మాత్రమే వుంచారు మిగిలినభూమి యావత్తు పురుషుని యాజమాన్యంక్రింద వుంచబడినది; కాని తన ఇంటికి ఆనుకునివున్న ఈ చిన్న స్థలాలను విక్రయించే హక్కు స్త్రీకి వుండేది ఈ విషయంలో ఇ

రేడియో

శుక్రవారం, జూలై 17
శక 1888 ఆషాఢ 26

విజయవాడ

357.1 మీ (840 కి.హెర్ట్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు, 6-40 అం. వా. 6-45 హై. రిలే, 6-50 సూక్తిముక్తావళి 7-00 తె. వా 7-10 ఈనెలపాట, 7-20 గాంధీ మార్గము 7-45 వయొలిన్ 8-00 అం. వా 8-15 హై రిలే, 8-30 హై వలె, 9-00 సమాప్తి

మధ్యాహ్నం: 11-30 రాష్ట్ర గానం, 11-45 మాధ్యమిక పాఠశాలలకు; 12-15 వార్తలు - వ్యాఖ్యలు, 12-30 కార్మికులకు 1 00 పనితావాజీ 1-40 హిం. వా: 1-50 తె. వా 2-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాం. వా, 6-15 ప్రస్తుతాంశం, 6-20 గ్రామస్థులకు; 7.00 తె వా, 7-15 గ్రామస్థులకు; 7.30 జయభేరి (రూపకం) 7-45 మ. రిలే, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం వా, 9-15 ఆంగ్లమున 9-25 విరామ సంగీతం 9-30 సాహిత్యవీచిక, 9-45 వాద్యకదంబం, 10-30 అం. వా: 10-35 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఏ

405.4 మీ (740 కి.హెర్ట్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ; 6-40 అం. వా: 6-45 యాదగిరి లక్ష్మీనరసింహ సుప్రభాతం, 6-55 బురాన్-ఇ-షరీఫ్ 7-00 తె వా: 7-15 సంకీర్తనం. 7-20 గాంధీమార్గము; 7-45 వీణ 8-00 అం. వా, 8-15 బృందగానం. 8.30 వయొలిన్ 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 వి. రిలే; 12-15 లలితసంగీతం 12-30 వి. రిలే; 1-00 వి. రిలే, 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 హై వి వలె 2-10 ఉ వా: 2-20 హై వి వలె, 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా, 6-15 ప్రస్తుతాంశం; 6-20 మరాఠీ శ్రోతలకు; 7-00 తె వా. 7-15 బాటిక (హిందీ). 7-30 హై. వి వలె; 7-45 మ. రిలే, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం వా. 9-15 ఉ వా: 9-30 వి. రిలే, 9-45 వీణ, 10-30 అం. వా: 10-35 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - బి

కడప

252.1 మీ (1190 కి.హెర్ట్జ్)

విశాఖపట్నం

322.6 మీ (930 కి.హెర్ట్జ్)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39.42 మీ (3355 కి.హెర్ట్జ్)

(హైదరాబాద్ మార్గమే)

ఉదయం: 6.30 హై ఎ.వలె; 7.45 సమాప్తి.

49.02 మీ (6120 కి.హెర్ట్జ్)

8-00 హై ఎ. వలె; 9-00 సమాప్తి.

42 02 మీ (7140 కి.హెర్ట్జ్)

మధ్యాహ్నం: 11-45 హై. ఎ. వలె, 2-00 వాతావరణ సూచన, గానామృతం, 2-30 సమాప్తి

సాయంత్రం 6-00 హై. ఎ వలె; 6-20 గ్రామస్థుల కార్యక్రమం. 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు, 7-30 మ. రిలే, 7-45 హై ఎ. వలె, 8-15 ఆంగ్లమున; 8-25 విరామ సంగీతం, 8-30 హై ఎ. వలె, 8-45 వయొలిన్; 10-30 హై. ఎ. వలె; 10-35 సమాప్తి - జనగణమన.

మద్రాస్ - బి

211 3 మీ (1420 కి.హెర్ట్జ్)

60.98 మీ (4920 కి.హెర్ట్జ్)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళ గానం: 7-00 తె. వా, 7-15 సంగీతమంజరి; 7-30 నాదస్వరం; 8-00 అం. వా: 8-15 సమాప్తి

211.3 మీ 1420 కి.హెర్ట్జ్

41 90 మీ 7160 కి.హెర్ట్జ్

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు, 12-30 మ. ఎ. వలె, 1-00 మాదర్ సిగ్నేచ్ (స్త్రీలకు). 1-30 అం వా, 1-40 గీతమంజరి, 1-50 తె వా, 2-00 మధురగీతం, 2-10 మి. ఎ. వలె, 2-40 సమాప్తి

211 3 మీ (1420 కి.హెర్ట్జ్)

60.98 మీ (4920 కి.హెర్ట్జ్)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం 6-00 అం. వా, 6-05 ప్రాంతీయ తెయిదిగళ్, 6-20 వాతావరణసూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6-30 కార్యక్రమ వివరణ (తమిళం); 6-35 ఎస్ రామస్వామి 7-00 తె వా, 7-15 సంగీతహాల, 7-30 జయభేరి (రూపకం తెలుగు). 7-45 ఎమ్. ఎల్ వసంతకుమారి 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం వా, 9-15 ఆంగ్లమున, 9-30 ఆంగ్లప్రసంగం 9-40 విరామసంగీతం, 9-45 పాశ్చాత్య సంగీతం 10-00 అం వా, 10-30 సమాప్తి - జన గణ మన.

పెండ్లికానుక

అనంతపురంజిల్లా కంబదూరు సమితి అధ్యక్షులు శ్రీ జి. నారాయణరెడ్డిగారు తన వివాహ సందర్భంలో పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ నియోజకవర్గపు అభ్యర్థియైన శ్రీ విజయరామరాజుగారి ఎన్నికల నిధికి గాను రూ 10 ల కానుకను ఇచ్చారు.

ఎన్. జి. వోలు కార్యాచరణకు సంసిద్ధంగా వుండాలి

అనంతపురంలో సంఘ అధ్యక్షుని వివరణ

అనంతపురం జూలై 13

ప్రభుత్వం ధరల విషయంలో ఏమిచర్య తీసుకొనకపోతే ఆ అధిక ధరలవల్ల అల్లాడిపోతున్న ఎన్ జి వోలు ముందు కార్యాచరణకు సంసిద్ధంగా వుండాలని, ప్రదేశ్ ఎన్ జి వోల సంఘాధ్యక్షులు, శ్రీ ఎ. శ్రీరాములుగారు అనంతపురం సభలో మాట్లాడుతూ ఎన్. జి. వోలను హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.ఓల సంఘ అధ్యక్షులు శ్రీ ఏ శ్రీరాములుగారు యిక్కడికి వచ్చిన సందర్భమున రివిన్యూక్లబ్ ఆవరణములో సభజరిగింది సభకుప్రదేశ్ ఎన్. జి. ఓ సంఘ ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. మహబూబ్‌గారు అధ్యక్షత వహించారు. శ్రీ శ్రీరాములుగారు ఆహార పరిస్థితులను వివరించి రామరాజ్య విధంగా ప్రభుత్వము దుర్భర మవుతున్నయో చెప్పారు ఈ విషమ చక్రములో అన్ని వర్గాల ప్రజలు ఇరుక్కున్నారన్నారు ముఖ్యమంత్రివద్ద 8 సంఘాలవారు సమష్టిగా రాయబారం పోయి వివరించామని చెప్పారు ముఖ్యమంత్రి ఆగస్టు నెలవరకు ఓపిక పట్టవలె నన్నారనీ, దాదాపు అన్నిరాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ఆర్థికమంత్రి కృష్ణమాచారికి కేంద్ర ప్రభుత్వోద్యోగుల జీతాలకు సమానంగా రాష్ట్ర ఉద్యోగులకు కల్పించడానికి సహాయ మడిగామనీ, ఆగస్టులో నిర్ణయం జరుగునని తెలియజేశారనీ. తెలిపారు ఎన్ జి ఓల మైన తాము ఏరోజు ఒరగబెడతారనడం ప్రమాదపు పేడుకాదనీ తమ స్వశక్తిపై నిలబడి ఆగస్టు 20 వ తేదీనాటికి యేమి చేయలేక పోతే అందరితోకలసి యన్ జి. వోలు కూడా పోరాడవలసి వస్తుందని హెచ్చరించారు.

చీపురపల్లిలో నాటక స్టడీ సర్కిల్ వార్షికోత్సవం

చీపురుపల్లి జూలై 12

'పౌరాణిక సాంఘిక నాటకాలలో దేనిని ప్రదర్శించినా, ప్రేక్షకుల్ని రంజింప చెయ్యగలిగేటట్లుగా నటించాలి అదే ఉత్తమ నటన అని పించుకుంటుంది పౌరాణికాలకన్న సాంఘిక నాటకాలు ప్రదర్శించడం చాల కష్టం. ప్రేక్షకుడు నిత్యం చూసే సన్నివేశాన్ని యథాతథంగా రంగస్థలంమీద ప్రదర్శించాలి. ఏ రకం పాత్రను నటించినే ఆ రకం వ్యక్తి నటనికి ఆదర్శం. ఏ శాస్త్రంలోనూ అల్లాంటి నటన గురించి వ్రాయబడి వుండదు పూర్వపు నాటకాల్లో సంగీతమేప్రాధాన్యతవహించింది నటన మరుగున పడిపోయింది. కాని సంగీతమూ, నటనా రెండు విడదీయరానివి, రెండూ మిళితమయితేనే నటనకు ఉత్కృష్టత' అంటూనిన్నటికిన్నడజరిగిన శ్రీ కె. వేంకటేశ్వర స్టడీ సర్కిల్ నాలుగవ వార్షిక సభలో ప్రసంగిస్తూ ప్రఖ్యాత రంగస్థల నటుడు శ్రీ వెంకటేశ్వరరావుగా రన్నారు.

ఔత్సాహిక నాటక సమాజాల వారిలో విరుత్సాహం ప్రబలుతోంది. ఎంత ప్రదర్శించినా, ప్రజల్లో చైతన్యం కలుగడం లేదనీ, ఆర్థికంగా విజయవంతం కావడంలేదనీ నిరాశ చెందినందువల్ల ప్రయోజనంలేదు. ధైర్యంతో ముందుకు నాగాలి చివరకు విజయం మనదే', 'సినీమాలోచేరడమే మన ధ్యేయంకారాదు అక్కడకు వెళ్ళినందువల్ల ఆత్మగౌరవం నశిస్తుంది. వెయ్యిమందిలో ఏ ఒక్కడో గౌరవం నిలబెట్టుకోగలుగుతున్నాడు అనికూడా ఆయన అన్నారు.

సభాధ్యక్షత వహించిన జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మాజిస్ట్రేటు శ్రీ టి. తులసీరావుగారు ప్రసంగిస్తూ, సర్కిలువారు విద్యారంగంలో చేస్తున్న కృషిని మెచ్చుకున్నారు. అంతకుర్రాళ్ళే యీ వుద్యమాన్ని నడుపుతున్నందుకు తమ అనందాన్ని వ్యక్తపరిచారు ప్రజల తోడ్పాటు కూడా వీరికి వుంటే యింకా ఎక్కువ మంచి ఫలితాలు సాధింపగలరన్నారు.

హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ జి. వి. చిరంజీవరావుగారు తమ ప్రసంగంలో, విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందాలనీ, వెనుకబడిన పిల్లలకు పుస్తకాలు వగైరా అందించడంలోనూ విద్యలో వెనుకబడిన వారికి మంచి తర్ఫీదు నిచ్చుటలోనూ యీ సంఘ సభ్యులు ఆసక్తి కనబరుస్తున్నారని అన్నారు.

సంఘ కార్యదర్శి శ్రీ టి రామారావు సారస్వతసంఘ కార్యదర్శి శ్రీ వి ఎన్. ప్రసాదరావు తమనివేదికలను సమర్పించారు.

సంఘ సభ్యులగు విద్యార్థులు శ్రీ డి. వి. నరసరాజు రచించిన "నాటకం" ప్రదర్శించారు.

ఉదయం. సంఘ కార్యాలయంవద్ద డా॥సి. ఆనందరావుగారు జాతీయ పతాక ప్రతిష్ఠ గావించారు.

షోలాపూర్‌లో ఆహారధాన్యాల కొరత

షోలాపూర్, జూలై 10

ప్రభుత్వం అనుసరిస్తున్న ఆహార ధాన్యాల విధానానికి వ్యతిరేకంగా అభివృద్ధి కాముకు లందరు ఏకమై కృషిచేయాలనీ, కలెక్టర్ ప్రకటించినరోజు,కిలోఒక్కంటికి 55 పైబడిన అమ్మాలన్న, నిర్ణయాన్నునుసరించి వ్యాపారులు తొన్నులను అమ్మకపోగా మార్కెటులో వాటిని అదృశ్యం చేశారు గనక వివిధ రాజకీయపక్షాల రాజకీయ విభేదాలు విస్మరించి ఈ పరిస్థితిని ఎదుర్కొనటానికి కృషి సాగించాలని కన్నా చౌకు బహిరంగసభలో కాసనసభ్యులు శ్రీ మదూరువెంకటప్పగారు ఉద్బోధించారు

ఈ సభ లాల్ బావుటా చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యాన జరిగింది. ఈ సభకు 15 వేలమంది హాజరైనారు.

షోలాపూర్ మార్కెట్‌లో మంగళవారం సంతలోను, బుధవారం సంతల్లోను తొన్నులు దొరకటంలేదు. షోలాపూర్‌లో చాలామంది వారానికి సరిపడే ధాన్యాన్ని కొనుక్కుంటారు.

పట్టణంలో చాకిరిపోల్లో మనిషి ఒక్కంటికి నెలకు ఒకకిలో తొన్నులు ఇస్తామని కలెక్టరు ప్రకటించారు. కాని అదికూడా ఇంకా అందలేదు ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు సమిష్టి కృషి అవసరమని కాసనసభ్యులు శ్రీ వెంకటప్పగారు అన్ని రాజకీయ పక్షాలకు ఆహ్వానం పంపారు.

ధరలు తగ్గించాలని బొంబాయిలో ప్రజల ప్రదర్శన

బొంబాయి, జూలై 13

బొంబాయి వర్కీ కమ్యూనిస్టులాఖ అధ్వర్యాన పానేగురూజీ మైదాన్‌నుండి జూలై 8 న పెద్ద ఊరేగింపు బయలుదేరింది. వర్కీలోని ముఖ్యదుకాణముల ఎదుట అనాడు ప్రదర్శన జరిగింది.

ధాన్యం ధరలు తగ్గించాలనీ, ధాన్య వ్యాపారం ప్రభుత్వమే నిర్వహించాలనీ, బ్లాక్ మార్కెట్ దారులను శిక్షించాలనీ ప్రదర్శకులు నినాదాలు చేశారు. వర్షం కురుస్తున్నా ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రదర్శకులతరపున శ్రీ ఎం వి. రామదాస్ శ్రీ నామదేవ్, శ్రీ మిట్టపల్లి దండ్రయ్యగారలు ధాన్యం వ్యాపారస్తులను కలుసుకొని ధరలు తగ్గించాలనీ, ఈ విషయాలను బోర్డు వ్యాపారం ఆసోసియేషన్‌కు తెలియజరచాలనీ కోరారు ప్రదర్శన జరుగుతుండని తెలియగానే వర్కీలోని మొత్తం ధాన్యం దుకాణములవద్దపోలీసులుయినప్పెక్టర్లు పెద్దయెత్తున కాపలాపున్నారు ఊరేగింపుకు శ్రీ నామదేవ్, శ్రీ జి శ్రీసిద్దారాం. శ్రీ బి శ్రీసిద్దారాం, శ్రీ ఎల్ ఏకనాథ్ భగవత్ నాయకత్వం వహించారు తర్వాతజరిగిన సభలో శ్రీ ఎం. వి శ్రీరామదాస్ నామదేవ్ గారలు మాట్లాడారు.

భీమవరం

భీమవరంలో శ్రీ వాణి ట్యుటోరియల్ కాలేజీ భవనంలో జూలై 5 న శ్రీ అత్తిలి సూర్యనారాయణమూర్తి అధ్యక్షతను అంకాల అర్జున అకాడమీ" ప్రారంభోత్సవం జరిగింది పుర ప్రముఖులు పలువురు సభకు వచ్చారు

కళాతపస్వి" అంతర్జాతీయ చిత్ర శిల్పి స్టేట్ లలిత కళా అకాడమి పాలకవర్గ సభ్యులు శ్రీ అంకాల వెంకట సుబ్బారావు, తాము 13 నం॥ నుండి నిర్వహిస్తున్న ఆర్ట్ స్కూలు ఆశయాలను గూర్చి ఉపన్యసించారు.

శ్రీ రాయసం వెంకట్రామయ్య, శ్రీ మంగళంపల్లి సూర్యనారాయణ, శ్రీ చిరంజీవి వెంకట సూర్యనారాయణరాజులు ప్రభృతులు ప్రసంగించారు.

ఈ క్రింది వారు కార్యనిర్వాహక వర్గము నకు ఎన్నుకో బడినారు.

అధ్యక్షులు: శ్రీ అంకాల వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు: శ్రీ సున్నం అంజనేయులు శ్రీ అకుల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి శ్రీ సూకల రామానుజరావు, సహాయ కార్యదర్శులు శ్రీ సి. సుబ్బారావు, శ్రీ చిరంజీవి వెంకట సూర్యనారాయణరాజు శ్రీ కాసుమూరి వెంకటేశ్వరరావు కోశాధికారి శ్రీ జి ఉమామహేశ్వరరావు. కార్యవర్గ సభ్యులు మరొక 8 మంది.

వెదురు కూపులు వెంటనే తెరవాలి

చింతపల్లి తాలూకా అడవి కూలీ, రైతు సంఘ విజ్ఞప్తి

కృష్ణదేవిపేట, జూలై 12

ఇంతవరకూ తెరవకుండావున్న వెదురు కూపులను వెంటనే తెరవించాలని కోరుతూ విశాఖజిల్లా చింతపల్లి తాలూకా అడవి కూలీ-రైతుసంఘ సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశం యీనెల 7 వ తేదీన శ్రీ కోనేపు చిన్నయ్యగారి అధ్యక్షతను తోటలూరు గ్రామంలో జరిగింది తోటలూరు పంచాయతీ అధ్యక్షులు శ్రీ శ్యామల సన్యాసయ్య, రైతుసంఘ కార్యకర్తలైన శ్రీ పెదిశెట్టి నారాయణమూర్తి, కొమ్మిక పంచాయతీ అధ్యక్షులు శ్రీ సెగే రామమూర్తిగార్లు ఈ మహాసభలో పునన్యాసించారు చింతపల్లి తాలూకా అడవికూలీ-రైతుసంఘ అధ్యక్షులు శ్రీ మేకా సూరిబాబు పునన్యాసానంతరం మహాసభ యీ దిగువ తీర్మానాన్ని ఏకగ్రీవంగాఆమోదించింది.

వ్యవసాయాలు కూలిపోయి రెక్కఆడితేగాని దొక్క అడని పరిస్థితికిచేరిన అధిక సంఖ్యాకులైన, మన్య ప్రజలు కేవలం అడవి సంపదమీద, ముఖ్యంగా వెదురు నరుకు కూలీ పనిమీద ఆధారపడి జీవించుచున్న యీ తరుణంలో ఏ కారణమువల్లనో వెదురు కూపులు తెరవలేదు

ప్రతియేటా మే, జూన్ నెలలమధ్య వెదురు కూపుల వేలంజరిపి జూలై నెల మొదటి వారంలో వెదురుకూపులు తెరిచేవారు ఫలితంగా కూలీలకు జీవనాధారం కలిగేది.

ఈయేడాది కొన్ని కూపులకు యధాతథంగా వేలంపాటలు జరిగినాయి కాని యింత వరకు వాటిని భాయం చేస్తూ ఉత్తర్వులు లేవని తెలియుచున్నది. మిగిలిన కూపులకు ఎట్టి వేలమూ జరిపిందలేదని తెలిసి యీ మహాసభ మిక్కిలి ఆందోళన చెందుతున్నది.

కేవలం గిరిజనులేగాక, గిరిజనేతరులతో సహా అనేక వేలమంది వెదురు నరుకుకూలీల దారి తెన్నూ తెలియని స్థితిలోపడి ఘటుల భారాలతో, అల్లాడిపోయే పరిస్థితి ఏర్పడింది.

నిత్యవాడకపు వస్తువుల ధరలు పెరిగాయి. ముఖ్యంగా శేరు నియ్యం 14 అణాలు అమ్ముచున్న యీ తరుణంలో, అడవిపోయి రూపాయీ అర్థకూలి పని సంపాదించుకొని కుటుంబాలను పోషించుకునే, అడవి కూలీల ఎస్థితి అధ్వాన్నం కాక దాను. ఆ మేరలో ప్రమాద పరిస్థితి పెరగకుండాను ప్రభుత్వం వెనువెంటనే, వెదురుకూపులు తెరవాలని ఈ మహాసభ దిమాండుచేస్తున్నది. చౌకడిపోలు తెరవాలనికూడ కోరుతున్నది."

విద్యార్థియూనియన్లకు ప్రజాస్వామ్యబద్ధమైన ఎన్నికలు జరపాలి

విజయవాడ పట్టణ విద్యార్థి ఫెడరేషన్ విజ్ఞప్తి

విజయవాడ, జూలై 13

విజయవాడ పట్టణ విద్యార్థి ఫెడరేషన్ కన్వీనింగు కమిటీ సమావేశం శ్రీ బి అచ్యుతరావుగారి అధ్యక్షతను నేడు సీతారామపురంలో జరిగింది. సమావేశానికి ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావుగారు హాజరై ప్రస్తుతం విద్యార్థి ఫెడరేషన్‌కు నిర్మించవలసిన పద్ధతులపైన మాట్లాడారు సమావేశం ఈ క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆంగీకరించింది.

ప్రధాని నెహ్రూ, డా॥ జయసూర్య డా॥ బారిగార్ల మరణాలకు సంతాపం తెలియజేశారు

విజయవాడ అగ్నిబాధితులకు ప్రభుత్వం తగుసహాయం వెంటనే అందించాలనీ, ఈ ప్రమాదాలపై బహిరంగ న్యాయ విచారణ జరిపి దోషులను శిక్షించాలని కోరుతూ తీర్మానించారు.

పట్టణంలోని లయోలా కళాశాల, మెరీస్‌స్టెల్లా కళాశాల, ప్రభుత్వ కళాశాల మూడింటిలోను ప్రజాస్వామిక పద్ధతిపై విద్యార్థి యూనియన్ ఎన్నికలు జరపాలని ఆయా కళాశాల అధికార్లను కోరుతూ ఈ ఎన్నికలలో విద్యార్థులు కుల, మత, ఆర్థిక ప్రభావాలకు లోనుగాకుండా వ్యక్తి విజ్ఞతకు ప్రాధాన్యతనిచ్చి అభ్యర్థులను ఎన్నుకోవాలని విజ్ఞప్తిచేస్తూ తీర్మానించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని డిగ్రీకోర్సులోని డిటెన్షను రద్దుచేయాలని, ఉస్మానియా-శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాలలోడిటెన్షను రద్దుచేయగా యింకా ఆంధ్ర విశ్వ విద్యాలయములో కొనసాగించటం శోచనీయమని అలా రద్దుచేయించేందుకు విద్యా వేత్తలంతా తగు ప్రయత్నం చేయాలని కోరుతూ తీర్మానించారు.

పశ్చిమగోదావరిజిల్లా పోరాట నేతాజీ బాలసంఘాన్ని దేశరక్షణశాఖా ఉప మంత్రి కర్నూల్ డి. యస్ రాజు శ్రీ దాట్ల బలరామరాజు (ఎం. ఏ) గార్లు జూలై 12 వ తేదీన సందర్శించారు.

విజయపురి సమీపంలో అడవి భూమి సాగుదార్లను వెళ్లగొట్టేందుకు యత్నం

ఐదు అరకల జప్తు; నలభైమందిపై కేసులు

విజయపురి, జూలై 13

విజయపురి సమీపములోని లోయభూములు, నెల్లికిల్లు, చింతలపాలెం శివాలపల్లో ఎందుకూ పనికిరాని అడవిభూమిని పోడగొట్టి దాదాపు 5 సంవత్సరాలుగా సుమారు 200 కుటుంబాలు సాగుచేసు కొంటున్నారు. జిల్లా అధికారులకు ఫిర్యాదు అధికారులకు, ప్రభుత్వానికి స్వయంగా మంత్రులకు మెమోరాండాలు అందచేశారు.

ఈ విజయపురి మహాసూరా బంజరు పాగు దార్లలో అనేక ప్రాంతాలవారు ఈ ప్రాంతపు ప్రాంతంలో మునిగిపోతున్న గ్రామాలవారు కూడా వున్నారు. ఈ సాగుదార్లలో హరిజనులు, లంబాడీలు, వడ్డెర్లు, మురారసి, పాలి, వాకలి, మంగలి చెంచులు మొదలైన వెనుకబడిన జాతులవారూ వున్నారు. కలక్టరి రెవిన్యూ సర్కిల్లో గల దిమార్కెట్లో డప్పునికుంట 424 నెంబరు విజయపురి తూర్పు, పురం వాగు ప్రాంతాలలో సుమారు 2000 ఎకరాలు పేదలు సాగుచేసుకొని జీవిస్తున్నారు.

1961 సంవత్సరం నుండి 1963 సంవత్సరం వరకు ఈ సాగుదార్లు శిస్తు చెల్లించారు. ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా దున్ని విత్తనాలు వేసుకుంటున్న సాగుదార్లను పారెస్టు అధికారులు ముఖ్యంగా డి యఫ్. ఓ. (సల్లగొండ) మిరియాలగూడెం రేంజికి చెందిన పారెస్టు అమీనుల నాయకత్వాన పోలీసువారు రైతులపై దాడిచేసి అరకలు విప్పి ఇప్పటికి అయిదు అరకలు జప్తు చేశారు

మిగతా సాగుదార్లు ఎవరైనా అరకలు కడితే అన్నీ జప్తు చేస్తామని నిత్యమూ బెదిరిస్తున్నారు 40 మంది సాగుదార్లపై కేసులు పెట్టి కోర్టు చుట్టూ త్రిప్పుచున్నారు.

సాగుదార్ల గ్రామమయిన నాగార్జున పీటమ తగులపెడతామని నిత్యం పారెస్టు అధికారులు బెదిరిస్తున్నారు.

నాగుదార్లకు చెందిన 4 జతల ఎద్దులను 2 జతల దున్నపోతులను బందెకు తోలారు. గొర్రెలు మేకలు మొత్తం కలిపి 66 జీవాలను నెల్లికిల్లుగ్రామం బందెకు తోలి రు. 175 లు జరిమానా విధించారు. 100 కష్టెల మోపులను స్వాధీనం చేసుకొన్నారు

నెల్లూరుజిల్లా కావలి తాలూకా, బోడగుడిపాడు గ్రామంలో జూలై 9 న గ్రామంలో రైతులు, కూలీలతో మిడిల్ స్కూలు నిర్మాణమునకు సంబంధించిన ఏర్పాట్లకై శ్రీ వెలనేని చిన మాలకొండయ్యగారి అధ్యక్షతను సభ జరిగింది సమావేశములో కావలి తాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ సేకు భాసింగారు మాట్లాడారు. తదునరి 25 మందితో ఒక విస్తృత కమిటీని, 9 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

విజయవాడ అగ్ని బాధితులకు విరాళాలు

విజయవాడ జూలై 15

విజయవాడ అగ్నిబాధితులకు క్రింది విరాళాలు వచ్చాయి.

శ్రీయుతులు వి. సుబ్బయ్య మద్రాస్ రూ. 5, డా పి. వెంకట్రామయ్య పంచాయతీ మెంబరు 5, రెడ్డి గోవిందరావు పంచాయతీ అధ్యక్షులు 5, పి. యస్ యస్. రామచంద్ర మూర్తి 5, దొడ్డివట్ల వెంకటరత్నం 5, క్రిష్టా రైసుమిల్లువారు 5, రామాయణం సత్యానందం 5, పెన్మత్స రామచంద్రరాజు 5, సుంకర నాగేశ్వరరావు 3, యస్. ఆర్. నిట్టల 3, పెన్మత్స వెంకట కృష్ణ రాజు 3, వెంకటేశ్వర జూయలరీషాపు 3, సానబోయిన రామప్రసాద్ 2, జంపన సత్యనారాయణ రాజు 2 దోడపునేని సత్యనారాయణ 2 ఆర్ కొండలరావు 2 జి. వెంకట్రావు 2 వత్సవాయి కృష్ణరాజు 2, పాత్తూరి వెంకట్రాజు 2, వెత్సా సూర్యనారాయణ 2, పుల్సా లక్ష్మీనారాయణ 2, పిళ్ళా వెంకట్రావు 2, పలాది సత్యనారాయణమూర్తి (సోమదేవరపాడు పంచాయతీ అధ్యక్షులు) 2 కోటిపల్లి సుబ్బారావు 2, తాడి శ్రీరాములు 2, పలాది సుబ్బారావు 2, పెన్మత్స సోమరాజు 2, అయ్యల సోమయాజి విశ్వనాథశర్మ 2, పాత్తూరి సత్యనారాయణరాజు 2 డా కె చంద్రశేఖర్ 2 ఇ. యం శర్మ 2 దూళిపూడి సత్యనారాయణ 2, చాగా మల్లికార్జునుడు 2 పులిశెట్టి శ్రీరాములు 2, లక్ష్మీ వెర్రెటిస్టోర్సు 2 పీహెచ్ రామచంద్రరావు 1 రేమల్లబుచ్చిరాముడు యస్. కృష్ణమూర్తి 1 జయంతిసీతారామయ్య 1 యస్. భరతరావు 1, ఎళ్ళ సూర్యనారాయణ 1, వద్దపట్ల సత్యనారాయణరాజు 1, జగతా దానయ్య 1, బొక్కా సత్యనారాయణ 1, విస్సాప్రగడ బసవరాజు 1, హోతా వీరభద్రరావు 1 పెన్మత్సని వెంకటబ్రహ్మాణ్యవర్మ 1, కాకర్లపూడి కృష్ణంరాజు 1, అడపా సత్యనారాయణ 1 అందే చంద్రన్న 1, దొమ్మేటి వెంకటరత్నం 1, పనదర్ల సత్యనారాయణ 1, వల్లమాటి సూర్యనారాయణ 1 ఉతాపల్లి సత్యనారాయణ 1, గోంకోటి సూర్యనారాయణ 1, త్రిపురసుందరి మెడికల్ స్టోర్సు 1, చొక్కా శ్రీరామమూర్తి 1, దండ్రపంకదేవరస్వామి 1, సన్నా సుబ్రహ్మణ్యం 1, తుమ్మనబోయిన సూర్యారావు 1, పిరిపల్లి సత్యనారాయణరాజు 10, న. పై చింతపెంట భీమశంకరం 50 న, పై, చింతపెంట శ్రీరామమూర్తి 50 న, పై మొత్తం రు.124 50

జూన్ 19, 20 22, జూలై 3 తేదీలలో ప్రకటించినది రు. 1347 00, కాగా ఈనాటికి మొత్తం రు. 1471.50.

(22-6-64 లో శ్రీమతి యార్లగడ్డ భాగ్యవతి (హైదరాబాద్) గారు రు 20 ల విరాళం పంపగా అది పొరపాటున రు 2 లు అచ్చయింది)

ఆంధ్ర పేపర్‌మిల్లు పబ్లిక్ వాటాల అమ్మకం

ఆర్యా

రాజమండ్రిలోని ఆంధ్రా పేపరు మిల్లును ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా తాయిటు స్టాకు కంపెనీకి మన ప్రభుత్వం బదలాయించేసింది. ఇందులో వాటాలు ప్రభుత్వానికి 55 శాతమూ, ప్రైవేటు వ్యక్తులకు 45 శాతం, వుండగలదని ఆశిలో ప్రభుత్వం తెలియచ్చింది కాని దర్శిలా ప్రభుత్వానికి, సోమానీ కంపెనీకి, చెరి మూడవవంతు వాటాలుంచి మిగతా మూడవవంతు వాటాలను ప్రజలకు విక్రయం చేయాలని నిర్ణయించింది. అయితే ప్రజలకు పేరు మార్కెటులో ఈ వాటాలను యెప్పుడు విక్రయించారో తెలియదు పైగా ఈ లావాదేవీలలో ప్రజలకు అనేకఅనుమానాలు కలుగుతున్నాయి అనుమానాల నివారణకై ఈదిగువ సమాచారాన్నిబహిరంగపరచమని ప్రభుత్వాన్ని కోరుచున్నాం.

1) ప్రజలకు కేటాయించిన షేర్లు ఏషేరు మార్కెట్టులో యెప్పుడు విడుదల చేశారు? వాటిని కొన్న వాటాదార్లు యెవ్వరు?

2) పేపరుమిల్లు యెంతకు యెవరు విలువ కట్టారు? దిగుమతిచేయించిన సూదన వరికరాలకు యెంత విలువ కట్టారు? వాటికి 'డిప్రిసియేషన్' యెంత యిచ్చారు?

3) పేపరుమిల్లుకు అనేక లారీలు, వాహనాలూ స్టేషనువాగన్లూ ఉన్నవి. వాటివిలువను యెంత కట్టారు?

4) నిర్మాణంలోవున్న భవనాల విలువ యెంత కట్టారు?

5) జూలై ఒకటినుండి ఈ మిల్లు ప్రయివేటు కంపెనీకి బదిలీ చేశారు కదా, అందుకు నిబ్బందికి యాజమాన్యానికి జరిగిన ఒప్పంద మేమిటి? ఇది ప్రభుత్వ అంగీకారంతోనే జరిగిందా?

6) ఆఫీసు సిబ్బందిని కంపెనీలోవుంచదలస్తే వారి పాత సర్వీసును వదలుకోవాలనీ జూలై ఒకటినుండీ వారి సర్వీసును పరిగణిస్తామని అడుకు అంగీకరిస్తే మూడు నెలలు దాటిన తర్వాత మూలవేతనానికి 25 శాతం హెచ్చిస్తామని తెలియజేశారు. ఈ ఎత్తిపనకు ఎవ్వరూ అంగీకరించలేదనీ తెలుస్తున్నది. అయితే యెంతవరకు నిజం?

7) పేపరు మిల్లుకు రైల్వే సైడింగు యిచ్చే నిమిత్తమై రాజమండ్రి స్టేషనునుండి హుకుంపేట మీదుగా గ్రాండ్ ట్రంకురోడ్డును దాటి పేపరు మిల్లుకు రైల్వేలైను వేయాలన్నది పేపరుమిల్లు విస్తరణ కార్యక్రమంలో ఒకభాగం. అందు కొవలసిన భూమిని కొనగోలు చేసేందుకు, రాజమండ్రిలో ప్రత్యేక తాసీల్దార్ నూ, నిబ్బందినీ నియమించారు అనని చుచుకూ జరుగుచున్నది. కాని, యిప్పుడు ప్రైవేటు యాజమాన్యానికి బదిలీ చేసినందున ఈ భూమి కొనుగోలును ప్రభుత్వ నిబ్బందితో ప్రజాధనంతో జరిపించడటం యెంతవరకు సమంజసం?

ఆంధ్ర పేపరుమిల్లు విన్న మొన్నటి వరకూ ప్రజల సొత్తు దానిని ప్రజా ప్రభుత్వం ఇతరులకు విక్రయి చినప్పుడు యెంతకు విక్రయించినదో దాని వివరాలు ప్రజలకు తెలియచరచదాలి ప్రజలకు తెలుసుకునేందుకు గల హక్కును యెవ్వరూ విస్మరించరాదు.

ఇట్లు,
వీర్ని బేబీరావ్, రాజమండ్రి.

ప్రభుత్వ బహుమతి బాండ్లు

ఆర్యా,

ప్రజలు ప్రభుత్వ కార్యాలయము లన్నిటిలోను బహ

కరువుభత్యం నూటికి నూరుశాతం పెంచాలి

ప్రభుత్వానికి శ్రీ వాసవదా విజ్ఞప్తి

అహమ్మదాబాద్, జూలై 13

జీవనవ్యయం పెరుగుదలను పూర్తిగా సర్దుబాటు చేయటానికి కరువుభత్యాన్ని నూటికి నూరుశాతం పెంచాలనే సూత్రాన్ని వర్కర్స్ ప్రైవేటు రంగాలలోని ప్రభుత్వం యజమానులు తప్పకుండా అంగీకరించాలని అఖిలభారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. వాసవదా నే డిచ్చట తెలియజేశారు.

ఇచ్చట పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, 1949 సంవత్సరం నుండి జీవన వ్యయం చెప్పుకోదగినంతగా పెరిగిందనీ, అందువలన కనీస వేతనాలు పొందేవారికి జీవనవ్యయం పెరుగుదల పూర్తిగా సర్దుబాటు చేయక తప్పదన్నారు.

ఈ సూత్రాన్ని గనుక అంగీకరించకపోతే దేశంలోని పారిశ్రామిక శాంతికి ప్రమాదం సంభవించేంతగా అసంతృప్తి పెరుగుతుందని హెచ్చరించాడు.

పేద, మధ్య తరగతి ప్రజలకు న్యాయమైన ధరలకు అత్యవసర పదార్థాలను అంగీకరించేటానికి దేశమంతటా పౌరసరఫరాలు ప్రభుత్వం తెరవాలని శ్రీ వాసవదా కోరారు.

ప్రస్తుత ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి అది తోడ్పడుతుందన్నారు.

రైల్వే ఫెడరేషన్ అష్టమ వార్షికోత్సవం కలకత్తాలో జూలై 18 నుండి 20 వరకూ జరుగుతుందనీ, ఈ సమావేశంలో ఈ రెండు కోర్కెలు కోరతామనీ తెలియజేశారు.

1954 సంవత్సరం వరకు రైల్వే కార్మికులకు సబ్సిడీ ఇచ్చిన చౌక దుకాణాలు ఉన్నాయనీ, ఇప్పుడు అవి ఎందుకు ఏర్పాటు చేయకూడదో కారణం కనపడటంలేదనీ, ప్రస్తుత పరిస్థితిలో వాటి అవసరం ఎంతగానో ఉందనీ తెలియజేశారు

ప్రభుత్వోద్యోగులకు మధ్యవర్తి యంత్రాంగం ఏర్పాటుచేయటంలోజాగు చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పుడు ఏర్పాటు చేస్తామని అయిదు సంవత్సరాల క్రితం వాగ్దానం చేశారనీ, కానీ యింతవరకూ ఏమీ చేయలేదన్నారు.

అటువంటప్పుడు యీవిషయంలో న్యాయం సంపాదించుకోవటానికి సమ్మె తప్ప మరొక మార్గంలేదని కార్మికులు ఒక నిర్ణయానికి వస్తే వారిని ఏ విధంగా నిందించగలమన్నారు.

ఈ విషయంపై మహాసభ ఒక నిర్దిష్టమైన డిమాండ్ చేస్తుందనీ, ఈ సమస్యా పరిష్కారానికి ప్రభుత్వం యింక ఏ మాత్రం జాగు చేయదని ఆశిస్తున్నాననీ చెప్పారు.

ప్రభుత్వానికి రు. 11లక్షలు ఎగవేత

కేరళ భూస్వాముల అక్రమం

తిరువనంతపురం, జూలై 13

ప్రభుత్వాధికారులు కొందరు అనుకోకుండా కొన్ని పొరపాట్లు చేసిన పలితంగా రాష్ట్ర ప్రభుత్వానికి రు. 11 లక్షల రూపాయలు నష్టం వచ్చింది.

ఈ మొత్తాన్ని కుట్టనాడ్‌లో సంపన్న భూస్వాములయిన "కయార్ రాజు" లకు ఋణంగా ఇవ్వబడింది. వారితో అగ్రిమెంటు వ్రాసుకోని కారణంగా ఆ మొత్తాన్ని వసూలు చేసే అవకాశంలేదు.

న్యాయచట్టాలను అవకాశంగా తీసికొని ఋణాన్ని ఎగవేయటానికి భూస్వాములు ప్రయత్నిస్తున్నారు.

14 లక్షల రాష్ట్రపెట్టుబడులు

రాష్ట్రంలో పరిశ్రమను అభివృద్ధిచేసే పథకంలో భాగంగా రాష్ట్రప్రభుత్వం అలెప్పీ జిల్లా కుట్టనాడు ప్రాంతంలో రు 14,67,795 పెట్టుబడి పెట్టింది.

1534 ఎకరాలలో ఒక వంటకు బదులు, రెండు వంటలు పండించేందుకై అనకట్టను పొడిగించే పనికి భూస్వాములు పూనుకున్నారు పబ్లిక్ వర్క్సు శాఖ సాంకేతిక పర్యవేక్షణలో ఈ కట్టడాన్ని భూస్వాములు నిర్మిస్తారు

ఈ పథకాన్ని అమలు జరిపేందుకు ప్రభుత్వం మంజూరుచేసే ధనంలో 75 శాతం ఈ పథకంవల్ల లాభం పొందేవాళ్ళు తిరిగి చెల్లింతవలసి వుంటుంది మిగతా ధనం ప్రభుత్వ సబ్సిడీగా భావించబడుతుంది.

మొత్తంమీద ఈ పథకంవల్ల లాభంపొందే భూస్వాములు కట్టడం నిర్మాణానికయ్యే వ్యయంలో తమ భాగానికి సంబంధించిన అగ్రిమెంటు వ్రాసి ఇవ్వలేదు.

పథకం అమలు జరుపబడింది. వేలకొంది ధాన్యపుబస్తాలు భూస్వాములు తమ ఇండ్లలో పోసుకుంటున్నారు. ప్రభుత్వానికి తిరిగి యివ్వవలసిన పైకాన్ని మాత్రం భూస్వాములు ఎగవేశారు.

పుదుచ్చేరి శాసనసభ ఎన్నికల కార్యక్రమం

న్యూఢిల్లీ జూలై 13

పుదుచ్చేరి శాసనసభకు జరిగే ఎన్నికల కార్యక్రమానికి ఎన్నికల కమిషన్ తుదిరూపం యిచ్చింది.

ప్రస్తుత శాసనసభాకాలం ఆగస్టు 25 తో ముగుస్తుంది.

నామినేషన్లు వేయటానికి ఆఖరు తేదీ జూలై 28

నామినేషన్ల పరిశీలన జూలై 30. ఉప సంహరణలకు ఆఖరుతేదీ ఆగస్టు 3.

పోలింగు – ఆగస్టు 23

ఎన్నికల ముగింపు ఆగస్టు 28

భారతభూభాగాన్ని పాక్ పౌరులు అతిక్రమించలేదట

పాక్ అధికారుల ప్రకటన

కరాచీ, జూలై 12

కాశ్మీరులోని యుద్ధవిరమణరేఖేని పాకిస్తాన్‌కు చెందిన సాయుధులైన కొంతమంది పౌరులు అతిక్రమించుకున్నారన్న విషయాన్ని చర్చించేందుకు భారత పాకిస్తాన్ దేశాల సమావేశమవుతాయన్న విషయం తమకు తెలియదని అధికారవర్గాలవారు నేడిక్కడ తెలిపారు.

బారస సైనిక ముఖ్య సలహాదారు జనరల్ నింబ్‌మో ఈ సూచన చేశారు.

సాయుధులైన పాకిస్తాన్‌పౌరులు కొంతమంది భారత భూభాగంలో ప్రవేశించారన్న విషయం వాస్తవం కాదని ఇక్కడ అధికారులు తెలియ జేశారు.

అందుచేత ఈ విషయమై భారత-పాక్ దేశాలమధ్య ఉన్నత స్థాయిలో సంభాషణలు జరిగే సమస్య లేనేలేదని వారన్నారు.

పశ్చిమగోదావరి జిల్లా ఆర్. టి. సి. కార్మికుల సమ్మె బ్యాలెట్

ఏలూరు, జూలై 12

ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్సుపోర్టుకార్పొరేషన్‌లో పనిచేయుచున్న కార్మికులు. అధిక దరలను అదుపులో పెట్టలేకపోవడం, కరువుభత్యం పెంపుదల చేయకపోవడం. అనేక పర్యాయములు కార్మికుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వచ్చినప్పటికి వాటి పరిష్కారానికై తగు దర్యాప్తు తీసుకొనకపోవడం చేత, రాష్ట్ర యూనియన్ ఆదేశాను సారము ఈనెల 6 వ తేదీనుండి 13 తేదీవరకు పశ్చిమగోదావరి రీజియన్‌లోని అన్ని డిపోలలోను సమ్మె బ్యాలెట్ తీసుకొనుచున్నారు.

వందలకొలది కార్మికులు ఉత్సాహంగాఅన్ని డిపోల్లోనూ సమ్మె బ్యాలెట్‌లో పాల్గొంటూ సుమారు కరువుభత్యం 15 రూపాయలు పెంచాలని యూనియన్ సమర్పించిన 31 కోర్కెలను అంగీకరించాలనే వాంఛ వెలిబుచ్చుతున్నారు.

పై కోర్కెల సాధనకై 3 తేదీన నిరసన ప్రదర్శం జరిపారు. (వి. వి.)

ముజఫర్‌పూర్ జిల్లాలో పొలాలు జలమయం

ముజఫర్‌పూర్, జూలై 13

గత వారమంతా భారీవర్షాలు కురవటం మూలకంగా ముజఫర్‌పూర్ జిల్లాలోని అనేక ప్రాంతాలలోని వందలాదిమందిని జలమయమయ్యాయని యిచ్చటకందిన వార్తలను బట్టి తెలుస్తోంది.

వర్షాలమూలకంగా బాగ్‌మతి, గండక్, బుర్హిగండక్, వదులలోని నీటిమట్టం వేగంగా పెరుగుతోంది.

భారీవర్షాల మూలకంగా గ్రామీణప్రాంతాలలోవ్యవసాయ పనులుఆపివేయవలసివచ్చింది.

ఒరిస్సా మంత్రులపై ఫిర్యాదుల దర్యాప్తు

కాంగ్రెసు న్యాయవాదుల ఉప సంఘంచే

భువనేశ్వర్, జూలై 13

నీరాజుద్దీన్ కంపెనీకి సంబంధించిన వ్యవహారాలలో ఒరిస్సా రాష్ట్రమంత్రులలో కొందరికున్న సంబంధాన్ని గురించి దర్యాప్తు జరిపేటందుకు యీ వారం ఇక్కడకు వచ్చిన న్యాయవాదుల కమిటీ కన్వీనర్ శ్రీ దివిక్ చౌదరి నిన్న యిక్కడ తనపని ముగించుకొని ఢిల్లీ వెళ్ళిపోయారు.

ఆయన రాష్ట్ర రాజధానిలో ఉండగా తాను సదాచారసమితి రాష్ట్రశాఖ యేర్పాటుకోసమే యిక్కడకు వచ్చినట్టు చెబుతూ వచ్చాడు

నిన్న ఢిల్లీ బయలుదేరేముందు మాత్రం ఆయన పత్రికలవారితో అసలువిషయం బైట పెట్టాడు.

నీరాజుద్దీన్ కంపెనీకి సంబంధించిన భాగాపుస్తకాల్లో తమపేర వున్న సర్దుబాటు అత్యంతరకరమైనవేమీ కావని ఈ రాష్ట్ర మంత్రులు కొందరు కాంగ్రెస్ అధ్యక్షునికి ఇటీవలవ్రాశారు. వారి వాదన యెంతవరకు నిజమో పరిశీలించే ఉండుకే తాను అధ్యక్షుని పనుపున యిక్కడకు వచ్చానని ఆ పని పూర్తిచేసుకొని వెళ్ళన్నానని ఆయన వెల్లడించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బిరేన్‌మిశ్రా, హోం మంత్రి శ్రీ నీలమణి రౌతే, రెవిన్యూ మంత్రి శ్రీ సదాశివత్రిపాఠీ ముగురికి నీరాజుద్దీన్ కంపెనీతో భారీ ఆర్థిక లావాదేవీ లుండినట్లు కొన్ని ఆరోపణలున్నవి. కేంద్రం పనుపున వచ్చిన శ్రీ చౌదరి వారి వాఙ్మూలాలు తీసుకొన్నాడు. శ్రీ మిశ్రాను ఢిల్లీరావలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షుడు కబురు పెట్టారనీ, యీ వారాంతం ఆయన ఢిల్లీకి వెళ్ళక తప్పదనీ అనుకుటున్నారు.

రెండు మురాల పరస్పర ఆరోపణలు

ఈ మధ్య కొంతకాలంగా అడుగునపడిన నీరాజుద్దీన్ కంపెనీ వ్యవహారం శ్రీ చౌదరి రాకతో తిరిగి రచ్చకెక్కింది. బిహార్ మిశ్రాపై ఆరోపణల దర్యాప్తుకై ఆయన వచ్చారని మెహతాబ్ గ్రూపుప్రచారంచేసింది. శ్రీ చౌదరి మెహతాబ్‌తోకూడాసంభాషించినవార్త అధారంగా ముఖ్యమంత్రి వర్గంవారు యిదంతా మెహతాబ్ వర్గంపై విచారణేనని ప్రచారం చేశారు.

నీరాజుద్దీన్ కంపెనీ పుస్తకాలలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ మెహతాబ్‌కు, మరో మాజీ మంత్రి శ్రీప్రధాన్‌కు భాగాలున్న పుటల పోటో కాపీలు కొన్ని తన దృష్టికి తేబడ్డవని కూడా శ్రీ చౌదరి పత్రికల వారికి చెప్పాడు. తా నీ సమాచారమంతటినీ ప్రాతమిక విచారణ పూర్తి చేసుకొని వెళ్తున్నానని, తన నివేదికను కాంగ్రెస్ అధ్యక్షునికి త్వరలో సమర్పిస్తానని ఆయన చెప్పారు.

బిలాయ్ ఉక్కుఫ్యాక్టరీలో ఒకరోజు లాంఛనసమ్మె

ఆగస్టు 11వ తేదీకి వాయిదా

రాయ్‌పూర్, జూలై 13

బిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీలో జూలై 14 వ తేదీన జరుపదామనుకున్న ఒక రోజు లాంఛన సమ్మెను ఆగస్టు ఎదకొండవ తేదీకి వాయిదా వేసినట్లు హింద్ మజ్దూర్ సభ బిలాయ్ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రకాంత దేశాయ్ నేడు ప్రకటించారు.

ఉత్పత్తి బోనస్, యితర సౌకర్యాల కోసరం యీ లాంఛనసమ్మె తలపెట్టామనీ, ఫ్యాక్టరీలోఉన్న మరో రెండు కార్మికసంఘాలు కూడా పాల్గొనేందుకు వీలుగా యిప్పుడు వాయిదా వేశామని ఆయన తెలియ జేశారు.

"శాంతియుత ఆర్థిక పోటీలో సోవియట్ విజయం తథ్యం"

సుప్రీమ్ సోవియట్ సమావేశంలో క్రుశ్చేవ్ పునరుద్ఘాటన

మాస్కో, జూలై 13

పెట్టుబడిదారీ దేశాలతో శాంతియుత ఆర్థిక పోటీలో సోవియట్ దేశాలకు విజయం తప్పదని సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ నేడు,సుప్రీమ్ సోవియట్ ఉభయసభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ అన్నాడు

సుప్రీమ్ సోవియట్ సమావేశం ప్రారంభం సందర్భంలో ఈ సంయుక్త సమావేశంక్రెమ్లిన్ భవనంలో జరిగింది.

థోరేకు శ్రద్ధాంజలి

క్రుశ్చేవ్ ప్రసంగించడానికి ముందు సమావేశం ప్రెంచి కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు మారిస్ థోరే ఆకస్మిక మరణానికి సంతాపం తెలుపుతూ ఒక నిమిషం మౌనం పాటించింది.

పెట్టుబడిదారీ దేశాలతో శాంతియుత పోటీని గురించి క్రుశ్చేవ్ ప్రస్తావించి, "ఈ పోటీ పలితంపై మా కేలాంటి సందేహమూ లేదు మాకు విజయం తథ్యం' అని ఆయన అన్నాడు

యిరుసు సోవియట్‌లో పనులు సరిగా లేకపోవడమూ, విదేశాల్లో ఒక కోటి 20 లక్షల టన్నుల ఆహార ధాన్యం కొనడం గురించి ప్రస్తావించి క్రుశ్చేవ్ ఇలా అన్నాడు

అలా కొనవలసిన అవసరం లేకుండానే గడిపి ఉండేవారమే కాని, అలా చేసినట్లయితే రొట్టె విషయంలో మరింత పొదుపు అవసరమయేది. వాడకాలకు పరిమితులు పెట్టడమూ కొన్ని రకాల ఆహారవస్తువుల ఉత్పత్తిని ఆపివేయడమూ మొదలయిన చర్యలు అవసరమయేవి. అటువంటి పద్ధతిని అవలంబించడానికి సోవియట్ ప్రభుత్వం నిరాకరించింది" అని ఆయన వివరించాడు

సోవియట్ ప్రజల జీవనస్థాయిని పెంచేందుకు కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమాన్ని అమలు జరపడానికి తీసుకుంటున్న చర్యలను కూడా ఆయన వివరి చాడు.

సోవియట్ జాతీయ సంపద 1962 లో 9.7 శాతం పెరిగిందని ఆయన తెలిపాడు.

ప్రతి సంవత్సరం ఉత్పత్తిలో తొమ్మిది పది, శాతం అభివృద్ధిని సాధించడం సోవియట్ ఆర్థికవ్యవస్థ లక్ష్యం అని క్రుశ్చేవ్ తెలిపాడు.

అయితే 1962 లో పారిశ్రామికరంగంలో మాత్రం ఉత్పత్తి 8¾ శాతం పెరిగిందన్నాడు. పంటలు దెబ్బతినడం ఇందుకు కారణమన్నాడు. ఇంజినీరింగ్ రంగంలో ఉత్పత్తి 14 శాతమూ, రసాయనిక పరిశ్రమలో 15 శాతమూ పెరిగిం దన్నాడు. ఉక్కు, నూనె, బనిజ వాయువుల ఉత్పత్తి ప్రణాళికా లక్ష్యాలను మించి సాగిం దన్నాడు.

వారానికి అయిదు రోజులు, పలభైగంటల పని విధానాన్ని ప్రవేశపెట్టడం గురించీ, రైతులకు పింఛను విధానాన్ని ప్రవేశపెట్టడం గురించీ ఉపాధ్యాయుల, ఆరోగ్య సిబ్బంది, హోటలు సిబ్బంది మొదలయినవారి వేతనాలను పెంచడం గురించీ సుప్రీమ్ సోవియట్ సమావేశంలో చర్చిస్తారని అనుకొంటున్నారు

రుమేనియా ప్రధాని ఇండొనీషియా విదేశాంగ మంత్రి హాజరు

ఈ సమావేశానికి ప్రస్తుతం మాస్కోలో ఉన్న రుమేనియా ప్రధాని జార్జి మోరర్ ఇండొనీషియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాంద్రియోలు కూడా హాజరయారు మోరర్ క్రుశ్చేవ్ ప్రక్కనే కూర్చున్నారు, సుబాంద్రియో ఆయన వెనుక కూర్చున్నారు.

కామన్వెల్తు సభలో బ్రిటన్ గిజగిజ

దక్షిణ రొడీషియా సమస్యపై అత్యధికరాజ్యాల తీవ్ర ప్రతిఘటన

అక్కడి శ్వేతజాతి మైనారిటీ ప్రభుత్వాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండు

లండన్, జూలై 13

దక్షిణ రొడీషియాలో మైనారిటీగా ఉన్న శ్వేతజాతి ప్రభుత్వాన్ని రద్దుచేసి, మెజారిటీగా ఉన్న ఆఫ్రికా జాతీయుల ప్రభుత్వం ఏర్పరచాలన్న సమస్యపై కామన్వెల్తు సమావేశంలో బ్రిటన్‌కు పచ్చి వెలక్కాయ గొంతుకపడిన పరిస్థితి ఏర్పడింది. కామన్వెల్తు సమావేశానికి హాజరవుతున్న రాజ్యాలలో మెజారిటీగా ఉన్న ఆసియా – ఆఫ్రికా రాజ్యాలు దక్షిణ రొడీషియా స్వాతంత్ర్యాన్ని ప్రజాస్వామిక హక్కును బలపరుస్తూండటం ఆఖరుకు కెనడాకూడా ఈ వైఖరికే బలపడడంతో బ్రిటన్ మరీ ఉక్కిరి బిక్కిరికి లోనయింది.

ఈవేళ సాయంత్రం రెండు గంటల సేపు జరిగిన కామన్వెల్తు సమావేశంలో బ్రిటిష్ ప్రధాన మంత్రి డగ్లస్ హోమ్ మాట్లాడుతూ కామన్వెల్తులో "విస్మయ కరమైన సూత్ర పరిణామాలు" సంభవించాయని పరోక్షంగా ఒప్పుకొన్నారు.

దక్షిణ రొడీషియా సమస్యపై రెండురోజులుగా కామన్వెల్తు సమావేశంలో జరిగిన చర్చ నేటితో ముగిసింది. దక్షిణ రొడీషియాలో ఒక రౌండుసేపిల్ సభను జరపాలనీ, మైనారిటీగా ఉన్న శ్వేతజాతి చేతినుండి మెజారిటీగా ఉన్న ఆఫ్రికాజాతికి అధికారాన్నిహస్తాంతరాలనీ అడుగు కొనవలసిమితినికూడా ఏర్పరచాలనీ బ్రిటన్‌పై వత్తిడి ఎక్కువైంది

మూడు ఆఫ్రికా రాజ్యాలు ఒక ఆసియా దేశం నేటి సమావేశంలో ఈ కోర్కెలను బలపరుస్తూ మాట్లాడాయి.

బుధవారంనాడు దక్షిణ రొడీషియా సమస్యపై జారీచేసే తుది ప్రకటనలో ఈ సమస్యపై బ్రిటన్ ఏమి చేయదలచుకున్నదీ విస్తృతంగా తెలియజేయాలని తా మాశించుకున్నట్లు అనేకమంది ఆఫ్రికా నాయకులు ఖండితంగా చెప్పారు.

సుక్రుమా హెచ్చరిక

మన అధ్యక్షుడు క్వామే సుక్రుమా నేటి సమావేశంలో మాట్లాడుతూ సూతన దక్షిణ రొడీషియా రాజ్యాంగసభ జరుపుతామని బ్రిటన్ ఇచ్చితంగా చెప్పాలన్నాడు. ప్రకటన అవిధంగా జారీచేయాలని అన్నాడు. అందుకు నాందిగా ప్రస్తుతం జైళ్ళలో నిర్బంధింపబడిన ఆఫ్రికా నాయకులను విడుదల చేయాలనీ, ఆఫ్రికా జాతుల రాజకీయ పక్షాలపై విధించిన నిషేధాలను తొలగించాలనీ, వచ్చేకొంది వారాల్లో బ్రిటన్ ఈ చర్యలను తీసుకోవాలనీ అన్నాడు.

"దక్షిణ రొడీషియా సమస్యను బ్రిటన్‌కే వదలివేయడానికి కామన్వెల్తు ప్రధానులుఅంగీకరించినట్లు ఒక పొరపాటు అభిప్రాయం కల్గించబడింది, పలన దేశాల స్వాతంత్ర్యం పొందేటట్లు చేయవలసిన అంతిమ బాధ్యత బ్రిటన్‌దేనని అందరూ అన్నమాట నిజమే.

కాని,దక్షిణరొడీషియాప్రస్తుతరాజ్యాంగాన్ని రద్దు చేయాలనీ, ఒక కొత్త రాజ్యాంగ నిర్ణయసభ జరపాలనీ, ఆ పలసలోని ప్రజలందరకు సంపూర్ణ హక్కులు కలిగించాలనీ, భారత చేసిన తీర్మానాన్ని కామన్వెల్తులోని అత్యధిక సంఖ్యాక దేశాలు బలపరుస్తున్నాయి

ప్రస్తుతం దక్షిణరొడీషియాలో కొనసాగుతున్న పరిస్థితి బారత ప్రశాంతికాప్రకారం బ్రిటన్ నిర్వహించదలచిన బాధ్యతలకు విరుద్ధంగా ఉంది' అని సుక్రుమా అన్నాడు.

కెన్యట్టా ప్రసంగం

కీన్యా ప్రధానమంత్రి జోమో కెన్యట్టా బ్రిటన్ బాధ్యతను నొక్కి చెబుతూ కేంద్ర ఆఫ్రికా పలసమైన దక్షిణ రొడీషియాలో మెజారిటీ ప్రజల పరిపాలననుతీసుకు రావడంకోసం అక్కడివారిని వత్తిడి చేయాలని అన్నారు. (దక్షిణ రొడీషియాలో 40లక్షల మంది ఆఫ్రికా జాతీయులు, 2¾ లక్షలమంది యూరపియన్లు ఉన్నారు.) రొడీషియా ఆఫ్రికా నాయకులను వెంటనే విడుదల చేయాలని అన్నాడు.

ఆల్బర్ట్ మరాగీ ఉద్ఘాటన

నీయా రాలిమోనీ అధ్యక్షుడు రూపా ప్రధాని ఆల్బర్ట్ మరాగీఉకూడా అత్యధిక సంఖ్యాకులైన దక్షిణ రొడీషియా ఆఫ్రికా జాతీయులకు అచ్చితమైన హామీ ఇవ్వాలన్నారు. వయోజన వోటింగ్ ప్రాతిపదికపై అధిక సంఖ్యాకుల పరిపాలనను ఏర్పరచాలన్నారు. ఆల్బర్ట్ మరాగీ బ్రిటిష్ ప్రధాని హోమ్‌కు ఉద్దేశించి మాట్లాడుతూ "ఆఫ్రికా రాజ్యాలు ఈ విషయంలో ఐక్యకంఠంతో దక్షిణ రొడీషియాలో మెజారిటీ పరిపాలన ఏర్పడాలని కోరుతున్నాయనే విషయం మీకు తెలుసు. దక్షిణ రొడీషియా రాజ్యాంగసదస్సున్ని పస్సెంధుచేసే హక్కు బ్రిటన్‌కు ఇంకా మిగిలిఉంది. అందుచేత ఈ అధికారాన్ని వినియోగించి అక్కడి తెల్ల ప్రభుత్వాన్ని కాళ్ల పేరానికి తీసుకురావచ్చు ఈ తెల్లప్రభుత్వంస్వాతంత్ర్యాన్ని ప్రకటించుకుంటే ఆఫ్రికా రాజ్యాలు ఏమీ గుర్తించవు. దక్షిణ రొడీషియా అంతరంగిక విషయాలలో జోక్యం కల్గించుకోడానికి హక్కులేదని బ్రిటన్, ఆఫ్రికా రాజ్యాలకు సమాధానం చెబుతుంది. ఇప్పు అక్కడి శ్వేత జాతి ప్రభుత్వ ధోరణి మరింత గట్టిపడటానికే దారితీస్తుంది. దక్షిణ రొడీషియా శ్వేత ప్రభుత్వం తనంత తాను స్వాతంత్ర్యం ప్రకటించుకుంటే అది అక్రమమూ, నిషిద్ధకరమూ అని బ్రిటన్ స్పష్టంగా ప్రకటించాలి" అన్నారు.

కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో దక్షిణ రొడీషియా, బ్రిటిష్ గయానా సమస్యలపై చర్చ నేడు ముగిసింది.

ఈ వేళ ఉదయం కెనడా ప్రధాని లెస్టర్ పియర్సన్‌తో సహా మరొక ఏడుగురు ప్రసంగిస్తూ, మొత్తంమీద ఆసియా, ఆఫ్రికా దేశాల వైఖరిని బలపరదారని సమావేశ వర్గాలవల తెలుస్తుంది.

దక్షిణ రొడీషియాలో రాజకీయ కైదీలను విడుదల చేయాలనీ, ఆఫ్రికా జాతీయులపై ఆంక్షలు విధించే చట్టములను నిసర్జించాలనీ, బ్రిటిష్ ప్రభుత్వం అక్కడ రాజ్యాంగ నిర్ణయ సభను జరపాలనీ, సమావేశంలో శేషిన అభిప్రాయాలని తెలుస్తూ ఉంది.

ఈ ప్రధాన సమస్యపై సమావేశ ప్రకటన పాఠం ముసాయిదాను రూపొందించేందుకు వర్గానిమిది ప్రతినిధివర్గాల అధికారులవ్వరు ప్రత్యేకంగా సమావేశ మవుతారు. ఈ ముసాయిదాను రేపుగాని, బుధవారం గాని ప్రధానుల సమావేశానికి సమర్పిస్తారు, ఆయా దేశాలనాయకులు వ్యక్తం చేసిన అభిప్రాయాలను ఈప్రకటనలో పొందుపరుస్తారనీ, ఈ అభిప్రాయాలు మొత్తంమీద మంచివేకాని, దక్షిణ రొడీషియా ప్రధాని ఇయాన్ స్మిత్‌తో తాను ముందుగా సంప్రదించదలచుకున్నామన్న బ్రిటిష్ ప్రభుత్వ వైఖరిని కూడా అందులో తెలుపుతారనీ తెలుస్తూంది.

నేటి సమావేశంలోబ్రిటిష్ ప్రధాని హోమ్ కామన్వెల్తు వ్యవహారాలమంత్రి డంకన్ శాండీస్ కూడా పాల్గొన్నారనీ, చర్చలు స్నేహపూర్వకంగానూ జరిగాయనీ తెలుస్తూంది. దక్షిణ రొడీషియా విషయమై బ్రిటిష్ ప్రభుత్వ ఉద్దేశాలను సమావేశ ప్రకటనలో విస్పష్టంగా పేర్కొనాలని ఆఫ్రికాదేశాల వారు గట్టి పట్టుపట్టారని తెలుస్తూంది.

సింహళ ప్రధాని శ్రీమతి బండారనాయకే మాట్లాడుతూ దక్షిణ రొడీషియా సమస్యను పరిష్కరించడంలో బ్రిటన్‌కు తోడ్పడటం తమ విద్యుక్త ధర్మమని తాము భావించుతున్నట్లు తెలియజేశారు. అక్కడి వర్ణవివక్ష తపాగడం, నాగరికమైన విధానాలకు తలవంపులు కల్గించిందని అన్నారు

వ్యక్తిగత భావాలు ఏవిధంగా ఉన్నప్పటికి చాలా జాగ్రత్తగా ఈ పరిస్థితిని పరిశీలించాలనీ, చాలా ఓర్పుతోను సహనంతోను ఈ విషయాన్ని పరిష్కరించవలసి ఉంటుందన్నారు, ఈ దృష్టితో తాను మూడు మార్గాలను సూచించాలని అన్నారు. (1) రాజకీయ కైదీలను విడుదల చేయాలి (2) ఆఫ్రికా జాతీయులపట్ల విదక్షణమాపే చట్టాలను రద్దుచేయడం (3) వయోజన వోటింగు హక్కు ప్రాతిపదికపై ప్రజా ప్రాతినిధ్యంగల శాసనసభను ఏవిధంగా ఎన్నుకోవాలో ఆలోచించాలి, అందుకు ఆఫ్రికా నాయకులు పాల్గొనదగు పథకాన్ని దానిని జరపాలి.

ఈ సూచనలు కామన్వెల్తు నాయకుల సర్వసాధారణ ఆమోదాన్ని పొందగలవని శ్రీమతి బండారునాయకే అన్నారు.

పూర్వణలతో అల్లకల్లోలంగా ఉన్న గయానా గురించి శ్రీమతి బండారు నాయకే మాట్లాడుతూ ఈ విషయంలో మన అధ్యక్షుడూ ప్రధాని చేసిన యత్నాలు విపలమైనాయని అన్నారు,

ఈ వలస ప్రాంతాన్ని పరిశీలించడానికి బరాన ఎన్నిక ప్రతినిధివర్గాన్ని నంపించాలన్న ప్రతిపాదనను బ్రిటన్ అంగీకరించలేదు.

కాంగోలో జాతీయ విముక్తిదళాల పురోగమనం

మరికొన్ని పట్టణాల స్వాధీనం

బుజుంబార (బురుండి), జూలై 13

కాంగో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉత్తర కాటంగా, దక్షిణ కివూ రాష్ట్రాలలో జాతీయ విముక్తి దళాలు గత వారాంతంలో మరికొన్ని విజయాలు సాధించినట్లు యిచ్చట కందిన నమ్మకమైన వార్తలనుబట్టి తెలుస్తోంది

అల్బర్టువిల్కి కెరువందలమైళ్లు తూర్పుగా ఉన్న కదాలో పట్టణాన్ని విముక్తి దళాలు స్వాధీనం చేసుకున్నట్లు వ్యాపారసంస్థల ప్రతినిధులద్వారా అందిన సమాచారాన్ని రేడియో ప్రసారం చేసింది

కాసంగోకు తూర్పుగా ముప్పైమైళ్ళ దూరంలో ఉన్న బామబా పట్టణాన్ని కూడా విముక్తి దళాలు గత శుక్రవారం పట్టుకున్నట్లు ఆ వార్తలు తెలియ జేశాయి కదాలో పట్టుకున్నప్పుడు 23 మంది ప్రభుత్వ సైనికులు చనిపోయినట్లు కూడా తెలుస్తోంది. భయభ్రాంతులైన ప్రజలు యిలాబానది దాటుతూండగా అనేకమంది మునిగిపోయినట్లుకూడా తెలుస్తోంది.

ప్రభుత్వ సైనికులు కాసంగోలో నట్నాన్ని ఖాళీ చేశారు.

కాంగోలో నుండి కిందుకు వచ్చిన కాందిశీకులలో వెయ్యిమంది ప్రభుత్వ సైనికులు, రెండువేలమంది పౌరులు ఉన్నట్లు ఆ వార్తలు తెలియజేస్తున్నాయి.

విముక్తి దళాలకు సహాయం చేయటం ద్వారా చైనా తన అంతర్గత వ్యవహారాలలో జోక్యంకల్గించుకుంటున్నందుకువిద్రోహ చోంబే ప్రభుత్వం చైనా ప్రభుత్వానికి తన నిరసన తెలియజేసినట్లు కైరాన్‌లో అధికార రీత్యా తెలిసింది,

ఈ విషయాన్ని యీ వారంలో కైరోలో జరగబోయే ఆఫ్రికా ఐక్యతా సంఘానికి కూడా తెలియ జేశారు

ఆఫ్రో-ఆసియా సంప్రీతిసమితి కార్యదర్శివర్గానికికూడా, జాతీయ విముక్తి దళాలకు చైనా చేస్తున్న సహాయం గురించి తెలియ జేశారు.

ఉన్నితన్ కమిటీనివేదిక

గ్రామోద్యోగుల తిరస్కృతి

హైద్రాబాద్, జూలై 13

ఉన్నితన్ కమిటీ నివేదిక రాష్ట్రంలో గ్రామోద్యోగుల వంశ పారంపర్య హక్కును నిర్మూలిస్తుందనీ తమతో ప్రభుత్వం యీ విషయం సంప్రదించనే లేదనీ, అందుకని తాము నివేదికలోని సిఫార్సులకు బద్ధులం కాజాలమనీ, ఆంధ్ర గ్రామోద్యోగుల సంఘ కార్యవర్గం నిన్న యిక్కడ తీర్మానించింది.

థోరే మృతికి విజయవాడలో సంతాప సభ

విజయవాడ, జూలై 13

అంతర్జాతీయ కమ్యూనిస్టుఉద్యమ నిర్మాతల్లో ఒకరుప్రెంచి కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడూ అయిన మారిస్ థోరే మృతికి సంతాపం తెలియజేస్తూ విజయవాడ ఎట్టా కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన నేడు సభజరిగింది

24 వ వార్డు అజయఘోష్ స్మారక గ్రంథాలయంవద్ద జరిగిన ఈ సభకు వార్డు పార్టీశాఖ కార్యదర్శి శ్రీ లంకా గోవిందరాజులు అధ్యక్షత వహించారు. పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ వెల్లంకి సుబ్బారావు, విశాలాంధ్ర సహాయ సంపాదకులు శ్రీ ఎరకాల పట్టాభి రామారావు మారిస్ థోరే జీవిత విశేషాలను ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం వివిధ దశలలో ఆయన నిర్వర్తించిన పాత్రను వివరించారు.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం క్లిష్టదశలో ఉన్న నేడు మారిస్ థోరే మృతిచెందడంవల్ల ఎంతో లోటు ఏర్పడిందనీ కామ్రేడ్ థోరే జీవిత ఆదర్శాన్ని అనుసరించుకూ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతకుకృషిచేయాలని శపథంచేస్తూ సభలో తీర్మానం ఆమోదించాడు. థోరెకు

రేడియో

గురువారం, జూలై 16
శక 1886 ఆషాఢ 25

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు; 6-40 అం. వా. 6-45 అధ్యాత్మ రామాయణ కీర్తనలు; 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె. వా; 7-15 కదంబం 7-30 అధికార్ల నరసింగరావు, 8-00 అం వా 8-15 ప్రాంజలి; 8-30 నాదస్వరం 9-00 సమాప్తి

మధ్యాహ్నం: 11-30 గానమధ 11-45 మిడిల్ స్కూళ్ళకు, 12-15 వార్తలు - వ్యాఖ్యలు, 12-30 హై రిలే; 1-00 అధికార్ల నరసింగరావు; 1-30 సినీమ్మసంగీం 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా; 6-15 ప్రస్తుతాంశం, 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 హై రిలే; 7-40 విరామసంగీతం, 7-45 మ. రిలే; 8-30 ధి రిలే, 8-40 లలితసంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా, 9-15 ఆంగ్లమున, 9-25 విరామసంగీతం; 9-30 మ. రిలే, 10-00 గోటువాద్యం; 10-30 అం. వా; 10-35 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఏ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం; కార్యక్రమ వివరణ; 6-40 అం. వా; 6-45 మి. రిలే; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా; 7-15 సంకీర్తనం, 7-30 ఎస్. వి వసంతలోకిలం; 7-45 సంగీతశకుణ; 8-00 అం. వా; 8-15 వి. వలె; 8-30 మి. వలె; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 వి. రిలే; 12-15 లలితసంగీతం; 12-30 కార్మికులకు; 1-00 శ్రీలకు (ఉర్దూ); 1 30 లలితసంగీతం, 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 హై. వి. వలె, 2-10 ఉ. వా, 2-20 హై. వి. వలె; 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6.05 ప్రాం వా, 6-15 ప్రస్తుతాంశం; 6-20 చహల్ చహల్ (ఉర్దూ); 7-00 తె. వా; 7-15 మరాఠీ శ్రోతలకు 7-30 హై వి వలె; 7-45 మ. రిలే, 8-30 ధి. రిలే; 8-40 విరామ సంగీతం, 8-45 మాస్టర్ కృష్ణారావు, జనవరాచ్, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం. వా, 9.15 ఉ. వా 9-30 మ. రిలే; 10-00 ఇయార్, 10-30 అం. వా; 10-35 సమాప్తి- జన గణ మన.

హైద్రాబాద్ - బి

తరచ

252 1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322 6 మీ (930 కిలోసై)
సాయంత్రం 6-00 నుంచి రాత్రి 9-30 వరకు
39.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై.ఎ.వలె; 7.45 సమాప్తి.
49.02 మీ (6120 కిలోసై.)
8-00 హై. ఎ. వలె; 9-00 సమాప్తి.
42.02 ఎం (7140 కిలోసై)

మధ్యాహ్నం: 11-45 హై. ఎ. వలె. 1.00 పర్వతనేని వీరయ్యచౌదరి; 1 30 హై ఎ వలె, 2-00 వాతావరణ సూచన, పర్వతనేని వీరయ్యచౌదరి, 2-30 సమాప్తి

సాయంత్రం: 6-00 హై ఎ వలె; 6-20 గ్రామస్థుల కార్యక్రమం; 7-00 తె వా; 7-15 గ్రామస్థులకు 7-30 జరుగుతున్న సంఘటనలు; 7-40 విరామసంగీతం; 7-45 హై ఎ. వలె 8-45 ఈమాసపుపాటు; 8-50 విరామసంగీతం, 8-55 హై. ఎ. వలె; 9-15 ఆంగ్లమున, 9-25 విరామ సంగీతం; 9-30 హై ఎ. వలె; 10-35 సమాప్తి-జనగణమన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)
60 96 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా; 6.45 మంగళ గానం, 7-00 తె. వా; 7-15 సంగీతమంజరి; 7-30 మ. ఎ. వలె; 8-00 అం. వా; 8-15 సమాప్తి.

211.3 మీ 1420 కిలోసై
41.80 మీ 7160 కిలోసై

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు; 12-30 మ. ఎ. వలె 1-00 తె. సైదేహి, తె. వల్సల 1-30 అం. వా; 1.40 గీతమంజరి, 1-50 తె. వా; 2-00 మధురగీతం; 2-10 మ. ఎ. వలె 2-40 సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
60 96 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం, 6-00 అం వా; 6-05 ప్రాంతీయ తెయిదిగళ్; 6-20 వాతావరణసూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమ వివరణ (తమిళం); 6-35 వయోలిన్; 7-00 తె. వా; 7-15 వీణ, క్లారినెట్; 7-30 తె సైదేహి, తె. వల్సల. 7-45 ఉ. రిలే; 8-30 శ్రోతల కోరినపాటలు, 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 ఆంగ్లమున; 9-30 రోగులపాలిట దేవతలు - నర్సింగ్‌వృత్తి (రూపకం, తెలుగు); 10-00 మ ఎ. వలె 10-30 అం. వా. 10-35 సమాప్తి - జన గణ మన.

ఆంధ్ర కార్మిక, రవాణామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి జూలై 15 వ తేదీన శ్రీనగర్‌కు బయలుదేరివెళ్ళి అక్కడ 24 వ తేదీ వరకూ వుంటారు.

కేంద్రంచే విద్యుత్ పథకాల నిర్వహణ

ప్రణాళికా సంఘం యోచన

న్యూఢిల్లీ జూలై 14

దేశంలో విద్యుచ్ఛక్తి సరఫరా పథకాలు కేంద్రప్రభుత్వమే హెచ్చుభాగం బాధ్యతవహించాలనే ఒక ప్రతిపాదన ప్రస్తుతం ప్రణాళికా సంఘం యోచనలోవున్నట్లు తెలుస్తున్నది

ఈ రకమైన పథకాల కయ్యే అప్పు చాలా హెచ్చు. వాటి ఖర్చులు భరించవలసి రావడంతో రాష్ట్ర ప్రణాళికలు తారుమారౌతున్నవి ఈ పథకాల క్రింద వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి బాగా ఋణపడుతున్నవి గూడా ఈ పరిస్థితి అంతటి దృష్ట్యా వివిధ విద్యుచ్ఛక్తి పథకాలకు కేంద్రమే బాధ్యత వహించడం ఉచితంగా వుంటుందని ప్రణాళికా సంఘ సభ్యులు భావిస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం యీ బాధ్యత తీసుకుంటే విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో దేశ మంతటికీ ఒకేరకమైన విధానమేర్పాటు చేయవచ్చనీ ఉత్పత్తి ఖర్చులు తగ్గించడానికీ, సైపుణ్యాన్ని పెంచడానికిగూడా వీలవుతుందని వీరు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది.

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, జూలై 14

విజయవాడ రీజనల్ అసిస్టెంట్ మార్కెటింగుడైరెక్టరు నేడు అందజేసిన ఉత్పత్తి దాదులనుండి 13-7-54న కొనుగోలుచేయబడిన బోకుదరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు, చేళ 220½ పౌనులు)

ధాన్యం

(75 కిలో గ్రాములకు)

నంబర్లు: విజయవాడ	రు.	46 66	35 00
„ కాకినాడ		48 88	38 50
„ చిత్తూరు		53 33	40 00
అక్కుల్లు: విజయవాడ		41 33	31 00
„ కాడేపల్లిగూడెం		42 67	31 98
„ కాకినాడ		43 33	32 50
„ ముదాలవలస		44 33	33 25
సన్నకృష్ణ కాటుకలు:			
కాడేపల్లిగూడెం		44 67	33 50
సన్నలు: ఆముదాలవలస		45 66	34 20
మొలకొలుకులు: నెల్లూరు		48 24	36 18

మిల్లు బియ్యం

నంబర్లు: విజయవాడ	రు.	80 00	
„ కాకినాడ		78 39	
అక్కుల్లు: విజయవాడ		64 50	
„ కాడేపల్లిగూడెం		66 22	
„ కాకినాడ		69 32	
„ ముదాలవలస		71 22	
సన్నకృష్ణ కాటుకలు:			
„ కాడేపల్లిగూడెం:		71 62	
నంబర్లు: చిత్తూరు		85 48	
సన్నలు: ఆముదాలవలస		78 32	
మొలకొలుకులు: నెల్లూరు		78 50	

పేరుశనగ

కాయలు	విజయవాడ	86 95	
„	నంద్యాల	92 50	
„	ఆదోని	96 25	
„	విజయనగరం	84 44	
పప్పు	విజయవాడ	127 50	
„	నంద్యాల	117 50	
„	ఆదోని	125 00	
„	విజయనగరం	128 00	
నూనె	విజయవాడ	245 00	
„	నంద్యాల	235 00	
„	ఆదోని	238 00	
„	విజయనగరం	251 00	

అపరాలు

కందులు: విజయవాడ	రు.	78 00	
„ గుంటూరు		82 00	
„ ముదాలవలస		78 48	
మినుములు: విజయవాడ		73 00	
„ గుంటూరు		70 00	
„ ముదాలవలస		68 44	
పెసలు: విజయవాడ		89 00	
„ గుంటూరు		87 00	
„ ముదాలవలస		82 79	
శనగలు: విజయవాడ		70 00	

కొన్నలు

అనంతపురం:	తెల్లని	54 00
నంద్యాల:	నల్లని	47 00

వెల్లం

అనకాపల్లి:	మొదటిరకం	88 50
„	మూడవరకం	71 20
చిత్తూరు	మొదటిరకం	87 96
„	మూడవరకం	70 32

బీడిపప్పు

నేటిపాలెం: అమెరికన్‌రకం	రు.	705 00
„ దేశవాళి		682 00
„ బద్దలు		800 00
„ ముక్కలు		509 00

మిర్చి

#2 ఒకటవ రకం గుంటూరు		180 00
#1 రెండు 2వ రకం „		175 00
#2 తర్ల రకం „		195 00

వెయ్యి

	పల్నాడు	దేశవాళి
గుంటూరులో	605 00	615 00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు) కొత్తవి: పాతవి

విజయవాడ:	160 00	210 00
రాజమండ్రి	145 00	190 00
పాలకొల్లు	150 00	190 00

పసుపు

దుగ్గిరాలలో:	కొమ్ములు రు.	126 50
„	కాస్పారు	140 50
„	దుంపలు	110 00
కడవలో	కొమ్ములు	117 00
„	దుంపలు	108 50

జనపనార

విజయనగరం:	మొదటిరకం	66 98
	రెండవరకం	80 82
	మూడవరకం	56 26
ఆముదాలవలస	మొదటిరకం	60 00
	రెండవరకం	57 33
	మూడవరకం	54 00

శ్రీ లక్ష్మీనరసయ్యపై హక్కుల తీర్మానం

స్పీకరుచే త్రోసివేత

హైదరాబాద్ జూలై 13

పంచాయితీరాజ్ మంత్రి డాక్టర్ యమ్ యస్ లక్ష్మీనరసయ్యకు వ్యతిరేకంగా నేషనల్ డెమాక్రట్స్ పక్ష నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు శాసనసభలో హక్కుల తీర్మానాన్నొకదానిని ప్రతిపాదించారు.

శాసన సభలో కొంది రోజుల క్రితం చేసిన ప్రకటనకు విరుద్ధంగా, జిల్లా కలెక్టర్లకు, బి. డి. ఓలకు మంత్రి సూదనబిల్లు విషయం సభా హక్కుల భంగకరమని ప్రశ్నోత్తరాల సమయం పూర్తి కాగానే శ్రీ విశ్వనాథం తన తీర్మానాన్ని ప్రతిపాదించారు.

కలెక్టర్లకు, బి. డి. ఓలకు ఎటువంటి సూదనలు ఇవ్వలేదని కొంది రోజుల క్రితం శ్రీ లక్ష్మీ నరసయ్య, శాసన సభలో ప్రకటించారని శ్రీ విశ్వనాథం అన్నారు. కాని తిరిగి ప్రభుత్వ ఆర్డర్లు పంపేవరకు స్థాయీ సంఘాల ఎన్నికలు జరపవలసిందని ప్రభుత్వం ఆర్డర్లు పంపింది అని విశ్వనాథంగారన్నారు. ప్రభుత్వం పంపిన ఆర్డర్లలోని కొన్ని భాగాలను ఆయన సభవారికి చదివి వినిపించారు.

ఈ విషయాన్ని హక్కులకమిటీకి వప్పగలవిందిగా శ్రీ విశ్వనాథం స్పీకర్‌ను కోరారు

సమితి స్థాయీసంఘాలఎన్నికలను వాయిదా వేయమని సూదనలు పంపినమాట వాస్తవమేనని డాక్టర్ లక్ష్మీనరసయ్య అన్నారు

శ్రీ కె గోవిందరావు: హైకోర్టు తీర్పు గురించి సమితి అధ్యక్షులు, పత్రికలు, రేడియో ల ద్వారా తెలుసుకుంటారు గనుక ప్రభుత్వం సూదనలివ్వలేదని ఇనివరకు మంత్రిగారు చెప్పారు. ఇప్పుడేమో సూదనలిచ్చామని అంటున్నారు.

మంత్రి: అవును, హైకోర్టు తీర్పు వర్యవసానాన్ని వారంతట వారే తెల్సుకోవాలి. ప్రత్యేక సూదనలేమి అక్కరలేదు.

రాజగోపాల్ నాయుడు పార్టీ తీసుకోవాలా అక్కరలేదా అనే విషయంలో బి డి, ఓ లకు సూదనలివ్వటం ప్రభుత్వ బాధ్యతా కాదా?

మంత్రి: ఇవ్వనవసరంలేదు

స్పీకరు: ఒక పనిచేసే ముందవలసిందని మీరంటున్నారు. ప్రభుత్వం అలా అని భావించకపోవచ్చు పునర్వ్యవస్థీకరించిన బ్లాకుల ఎన్నికలకు ఇప్పుడు ఇబ్బందేమీలేదు. ఏమయినా ప్రభుత్వం ఈ విషయమై ఒక నిర్ణయం తీసుకొని బి. డి. ఓ లకు సూదనలివ్వటం అవసరం. ఈ విషయాన్ని అంత గట్టిగా పట్టుకోలాగవద్దు.

శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి: జిల్లాపరిషత్ ఎన్నికల నామినేషన్‌కు ఆఖరిరోజు జూలై 16 వ తేదీ అనీ, అధ్యక్షఎన్నిక 29 వ తేదీన జరుగుతుందనీ, నాకు నోటీసువచ్చింది. నల్గొండ జిల్లా కలెక్టరు నాకీ నోటీసు పంపించారు.

మంత్రి: కలెక్టరు ఒక సర్క్యులరిక్ ఏమి వ్రాసారో నాకు తెలియదు.

జి సి. వెంకయ్య, జూలై 1 వ తేదీనుండి పంచాయితీ సమితి అధ్యక్షులు పని ప్రారంభించారు. వారు ఆర్డర్లుకూడా వేస్తున్నారు ఈ ఆర్డర్లు చెల్లుతాయో లేదో తెలుసుకోగోరుతున్నాను

మంత్రి సమాధానం లేదు.

వావిలాల: స్పష్టత లేనప్పుడు ముందు మంత్రి ఒక సంగతి చెప్పి, తర్వాత మరొక సంగతి ఎందుకు చెప్పారు?

స్పీకర్: స్థాయీసంస్థల ఎన్నికలు నిలిపివేయమని ప్రభుత్వం బి. డి. ఓలకు ఆర్డర్లు పంపింది. సమితులకు ఏ ఆర్డర్లూ పంపలేదు

వావిలాల: హైకోర్టు తీర్పు అందిన తర్వాత ప్రభుత్వం ఏ సూదనలయినా పంపిందా? అని ప్రత్యేకంగా అడిగాం. దానికి మంత్రిలేదని సమాధానం చెప్పారు.

స్పీకరు "స్థాయీ సంఘాల ఎన్నికలు అవసరమని సూదనలిచ్చాం. ఇకపోతే ఏ సూదనలివ్వలేదు' అని మంత్రిగారు చెప్పివుండవలసింది.

వెల్లంకి విశ్వేశ్వరరావు: ఒక నిర్ణయానికి రావటంలో మద్రాసులో జరిగిన సివిల్ సప్లయి కమీషనర్లసమావేశం విఫలమయ్యింది. దానిపై జూలై 19 వ తేదీన ఒక ప్రకటన చేస్తానని ముఖ్యమంత్రి వాగ్దానం చేసారు. ఇంతవరకు అటువంటి ప్రకటన ఏదీచేయలేదు.

ముఖ్యమంత్రి: ఒక నిర్ణయానికి రావటంలో సివిల్ సప్లయి కమిషనర్లు విఫలమయినారు. యూనియన్ ఆహారమంత్రి, సివిల్ సప్లయి కమిషనర్లు, ఆహారమంత్రుల సమావేశం తిరిగి జూలై 14 వ తేదీన ఏర్పాటు చేస్తున్నారు. ఆహారమంత్రులు సమావేశంలోగా పాల్గొనడానికి వీలుగా సమావేశాన్ని 16 వ తేదీకి వాయిదా వేస్తారు

పూంచ్ సరిహద్దులో కాపలా యేర్పాట్లు

పౌరగస్తీ దళాల యేర్పాటు గూడా

జమ్మూ, జూలై 14

విధ్వంసకారులూ, పాకిస్తాన్ దుండగులూ దేశంలో ప్రవేశించకుండా పూంచ్ జిల్లా సరిహద్దు (పాక్ ఆక్రమిత కాశ్మీర్ సరిహద్దున వున్న జిల్లా) పొడుగునా అధికారులు గట్టి బందోబస్తు ప్రారంభించారు.

సరిహద్దు గ్రామాల ప్రజలుగూడా నిర్బంధ పౌర గస్తీ దళాలుగా యేర్పడాలని అధికారులు ఉత్తర్వులిచ్చారు

సరిహద్దు అవతలనుండి పాక్ దుండగులు పడేపడే కాల్పులు జరుపుతున్నా, పూంచ్ పౌరులు మనస్థైర్యం గట్టిగానే వుంచి అధికారులు చెబుతున్నారు.

మంత్రి శ్రీ ఏ.వి. సుబ్బారెడ్డి జూలై 15 వ తేదీన వరంగల్‌వెళ్ళి 16 వ తేదీన తిరిగి హైద్రాబాద్‌కు చేరుకొంటారు.

"భారత్ - పాకిస్తాన్ స్నేహ సాధనకు కాశ్మీరును పణంగా పెట్టజాలం"

— సాదిక్

శ్రీనగర్, జూలై 13

పాకిస్తాన్‌తో భారతదేశం స్నేహసంబంధాలను నెలకొల్పుకోవాలని గట్టిగానే వాంఛించుతున్నదనీ అయితే ఈ లక్ష్యాన్ని సాధించేందుకు కాశ్మీరును వదులుకోజాలదని కాశ్మీర ప్రధాని శ్రీ జి. యం సాదిక్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

ఇప్పుడున్న ఏర్పాట్లను విచ్ఛిన్నంచేసే ప్రయత్నాలన్నింటినీ 45 కోట్ల భారతీయుల వ్యతిరేకించి తీవ్రతరని అయ సన్నారు

శ్రీ సాదిక్ మృతవీరుల స్మారక దినోత్సవ సందర్భంలో జరిగిన సభలో ఆయనమాట్లాడారు.

కాశ్మీరును భారతదేశాన్నుండి విడదీయడానికి అటు అమెరికాగాని, ఇటు బ్రిటన్‌గానీ ఎలాంటి ప్రయత్నాలు చేసినప్పటికీ అవి విఫలమౌతాయనీ తప్పవన్నారు. పై పెచ్చు అలాంటి ప్రయత్నాలు విద్వేషాలను పెంచగలవనీ, వాటిని అతరువాత అధిగమించడం కష్టసాధ్యం కాగలదని కూడా హెచ్చరికచేశారు.

పాకిస్తాన్‌కు తూర్పు బెంగాల్ ఎలాంటిదో భారతదేశానికి కాశ్మీరు అలాంటిదే. తూర్పు బెంగాల్‌ను పాకిస్తాన్ వదులుకో లేనప్పుడు కాశ్మీరును భారతదేశం ఎలా వదులుకోగలుగుతుందని శ్రీ సాదిక్ ప్రశ్నించారు.

పాకిస్తాన్‌తో స్నేహసంబంధాలనేగాక, పాకిస్తాన్ సౌభాగ్యాన్నికూడా భారత్ అభిలషించుతుందని, అయితే అందుకు కాశ్మీరును పణంగా వొడ్డజాలమని శ్రీ సాదిక్ ఖండితంగా చెప్పారు.

సరిహద్దులో పాకిస్తాన్ శత్రుతర్యలు, యుద్ధవిరమణరేఖనువుల్లంఘించడం - యివన్నీ ఉభయదేశాలమధ్య సర్వసంబంధాలను పాడుచేస్తున్నాయని శ్రీ సాదిక్ అన్నారు. పాకిస్తాన్ అనవసరమైన శత్రుభావాన్ని వదలుకొనే పక్షంలో సరిహద్దులో ప్రజలు స్వేచ్ఛగా తిరిగేందుకుగల ఆంక్షలన్నింటినీ భారతదేశం రద్దు చేయగలదని కూడా ఆయన అన్నారు.

పాకిస్తాన్‌కు ప్రవహించే నదులన్నీ కాశ్మీర్ నుండే ప్రారంభమవుతున్నందున పాకిస్తాన్ కాశ్మీర్‌ను కోరుతున్న దవి ఇజీవల అయూబ్‌ఖాన్ అన్న విషయాన్ని గురించి ప్రస్తావించి ఆ వాదనలో ఏ మాత్రం న్యాయం లేదన్నారు. ఈ వాదనను అంగీకరించితే ఆయా దేశాల్లో ప్రవహించే నదులు ఎక్కడ జన్మించాయో ఆ ప్రదేశాలన్నింటినీ ఆ దేశాలు ఆక్రమించుకో వలసి వస్తుందన్నారు. ఇది అంతర్జాతీయ న్యాయసూత్రాలన్నింటికీ విరుద్ధమైనది.

బలప్రయోగంతో కాశ్మీరును తమ "దాని నత్వంలోకితెచ్చుకోవడంలో విఫలమైన" పాకిస్తాన్ ఇలాంటి అర్థంలేని, అసమంజసమైన వాదనలను తెస్తోంది. కాశ్మీరు రక్షణకోసం వచ్చింది గాంధీజీ, నెహ్రూలే కాని జిన్నా కాదు. అందువలన కాశ్మీరు ప్రజలు భారతదేశంపట్ల ప్రత్యేకమైన ప్రేమనుకలిగివున్నారు. భారతదేశంనుండి కాశ్మీరును వేరుచేయడానికి ఏ మాత్రం సహించబోమని శ్రీ సాదిక్ స్పష్టంచేశారు.

భారత దేశంలోని యితర రాష్ట్రాల్లోవలెనే కాశ్మీరులో కూడా ప్రజాతంత్ర వాతావరణం నెలకొల్పడానికి తన ప్రభుత్వం కృతనిశ్చయమై వుందని శ్రీ సాదిక్ చెప్పారు భారతీయులంతా ప్రజాతంత్ర హక్కులన్నింటినీ సంరక్షించుకోవడం మన కర్తవ్యమన్నారు.

కాశ్మీరుకు స్వయం నిర్ణయ హక్కుపై అబ్దుల్లా పాతపాట

శ్రీనగర్, జూలై 13

కాశ్మీరు భవిష్యత్తును కాశ్మీరు ప్రజలు మాత్రమే నిర్ణయించాలని నేడిక్కడ షేక్ అబ్దుల్లా పునరుద్ఘాటించారు.

మృతవీరుల దినోత్సవ సందర్భంలో జరిగిన ఒక పెద్ద సభలో షేక్ అబ్దుల్లా మాట్లాడుతూ కాశ్మీరు సమస్యపై నిర్ణయం బ్రిటన్‌లోగాని, అమెరికాలోగాని, మరొకచోటగాని తీసుకునేందుకు వీలులేదన్నారు. దానిని కాశ్మీరు ప్రజలు మాత్రమే నిర్ణయించవలసివుంటుందన్నారు.

కాశ్మీరుకుగల ఈ హక్కును భారత-పాకిస్తాన్ దేశాలు రెండూ గుర్తించాయి అందువలనదానిని ఎలాంటి జాప్యం లేకుండా అమలు జరపాలని అబ్దుల్లా అన్నారు

"కాశ్మీరులకుగల ఈ హక్కును గుర్తించే వారంతా మన మిత్రులు. వ్యతిరేకించేవారంతా మన శత్రువులు' అని ఆయనన్నారు.

అంతకు ముందు ముజిహద్ మంజిల్‌నుండి మృతవీరుల స్మారకవాటికవద్దకు (అయిదు మైళ్ళ దూరం) సాగిన పూలేగింపుకు అబ్దుల్లా నాయకత్వం వహించారు.

కాశ్మీరీల స్వాతంత్ర హక్కును సాధించుకోకుండా ఎవ్వరూ అడ్డవడ జాలరనీ, ఈ విషయాన్ని భారతదేశంలోని కొందరు గుర్తించడం అవసరమనీ అబ్దుల్లా అన్నారు.

క్విట్ కాశ్మీర్ అనే నినాదాన్ని కానివ్వదలచలేదని శ్రీ అబ్దుల్లా అన్నారు

పాకిస్తాన్‌కు అమెరికా అప్పు

ఒప్పందంపై సంతకాలు

కరాచీ, జూలై 13

పాకిస్తాన్‌కు అమెరికా 10 కోట్ల డాలర్లు ఋణంగా ఇచ్చేందుకు నేడిక్కడ ఒప్పందం జరిగింది.

పాకిస్తాన్ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక జయప్రదంగా పూర్తయ్యేందుకు కావలసిన ఇనుము ఉక్కు, తదితర సరకులను కొనుగోలు చేసేందుకు యీ ఋణం వినియోగింపబడుతుంది

40 సంవత్సరాలలోపు డాలర్లలో తిరిగి ఈ ఋణాన్ని పాకిస్తాన్ చెల్లించవలసివుంది. మొదటి 10 సంవత్సరాలకు మూడుంపాతిక శాతం వడ్డీని, ఆ తరువాత రెండు శాతం వడ్డీని చెల్లించాలి.

అప్పుల రూపంలోగాని, గ్రాంటురూపంలోగాని, సాంకేతిక సహాయంగాగాని 1951 నుండి ఇప్పటివరకు పాకిస్తాన్‌కు అమెరికా ఇచ్చిన మొత్తం 293 కోట్ల డాలర్లు.

బద్రీనాథ్ యాత్రికుల బస్సు దుస్సంఘటన

మేజస్ట్రేట్‌చే దర్యాప్తు

ఋషీకేష్ జూలై 13

ఋషీకేష్ - బద్రీనాథ్ రూట్‌లో ప్రయాణించుతున్న బస్సుకు ప్రమాదంజరిగి 28 మంది ప్రాణాలను పోగొట్టుకొన్న దుస్సంఘటనపై మేజస్ట్రేట్ దర్యాప్తు వివరాలను ఇప్పుడు ప్రకటించారు.

బస్సు మోటారులోవున్న యంత్రం లోపం వల్లనే ఈ దుస్సంఘటన జరిగిందనే నిర్ణయానికి ఆ దర్యాప్తు జరిపిన మేజస్ట్రేట్ వచ్చారు.

ఈ దుస్సంఘటనలో 28 మంది తమ ప్రాణాలతోపాటు మరో ఎనిమిది మంది గాయపడ్డారు.

బ్రిహీగర్వాల్ జిల్లామేజస్ట్రేట్ శ్రీ మానిక్ వర్వానీ ఈ దర్యాప్తు జరిపారు.

గాయపడినవారిలో ఒక్కరుతప్ప తతిమ్మా వారందరూ ఋషీకేష్ ఆసుపత్రినుండి విడుదల చేయబడ్డారనీ, మరణించిన యాత్రికులకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులను మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి సంపించి వేయబడ్డాయని జిల్లా మేజస్ట్రేట్ పత్రికలవారికి తెలిపారు.

జాఫనా ఘటనలపై భారత్‌కు సింహళం సమాచారం

కొలంబో జూలై 13

సింహళంలోని భారత రాయబారి శ్రీ బి. కె. కపూర్‌ను వెనక్కి పిలిపించవలసిందిగా ప్రత్యక్షంగాగాని లేదా పరోక్షంగాగాని భారత ప్రభుత్వాన్ని సింహళ ప్రభుత్వంకోరలేదు

అయితే జాఫనాలో జరిగిన వాస్తవ విషయాలను భారత ప్రభుత్వం దృష్టికి సింహళ ప్రభుత్వం తెచ్చింది

సింహళ విదేశాంగ మంత్రిత్వ శాఖ నేడొక ప్రకటన చేస్తూ ఈ విషయాన్ని తెలిపింది.

ద. వియత్నాం యుద్ధం విస్తరణవల్ల ప్రమాదం

లండన్ పత్రికా గోష్ఠిలో ఆయూబ్ హెచ్చరిక

లండన్, జూలై 13

దక్షిణ వియత్‌నాంలో యుద్ధాన్ని ఏమాత్రం విస్తరింపచేసినా, అది ప్రపంచయుద్ధంగా మారే ప్రమాదం ఉందని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడు హెచ్చరించారు.

విదేశ పత్రికాసంస్థ ఏర్పాటుచేసిన విందులో ప్రశ్నలకు అయూబ్‌ఖాన్ సమాధానమిస్తూ కొరియావలె అది స్థానిక యుద్ధంగా మాత్రం ఉండబోదని అన్నారు.

ఆగ్నేయాసియాలో యుద్ధానికైనా సిద్ధపడి అమెరికా చేస్తున్న సన్నాహాల పరిణామాలను గురించి ఒక విలేకరి ప్రశ్నించగా అయూబ్‌ఖాన్ పై విధంగా సమాధాన మిచ్చారు

అమెరికా, ప్రజాచైనాలమధ్య మధ్యవర్తిత్వ పాత్రను మీరు నిర్వహించటానికి సిద్ధమేనా అన్నప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ ముఖ్యంగా ఆసియాలో శాంతికై కృషిచేయవలసి వస్తుందని అన్నారు

అమెరికా చైనాల మధ్య ఏదో కొంత అవగాహన ఏర్పడకుండా ఆసియాలో శాంతి సాధ్యంకాదని, ఈ విషయమై పాకిస్తాన్ ఏదైనా సహాయం చేయగల్గితే, అది తమ తెంతో సంతోషదాయకమైనదని అయూబ్‌ఖాన్ తెలియచేశారు.

లావోస్ పరిస్థితి మరింత క్షీణించకుండ తమ వలుకుబడినిఉపయోగించేలా మారవలసిందిగా చైనాను కోరవలసిందిగా పాకిస్తాన్‌ను అమెరికా అడిగిందని అయూబ్‌ఖాన్ చెల్లడి చేసారు.

దీనికి సమాధానం తమకు అందగా దానిని వాషింగ్‌టన్‌కు పంపిందామని ఆయన అన్నారు.

తటస్థ చైనా ప్రధాని చౌఎన్‌లై పాకిస్తాన్ సందర్శించినపుడు సంభాషణలు జరగం భాగం అమెరికాకోగల సంబంధాలపైనే జరిగాయని ఆయన అన్నారు.

భారత చైనాలమధ్య సంపర్కణను విస్తరించగలమనే విశ్వాసాన్ని ఆయన ప్రకటించారు.

ఇది పరిమితమయిన సంపర్కణమాత్రమేనని, భారతదేశాన్ని జయించే లక్ష్యంతో టిబెట్‌ను స్థావరంగా చైనా ఉపయోగించుకుంటుందనితాననుకోవటంలేదని ఆయనన్నారు.

సమ్మెకు మద్రాసురాష్ట్ర యస్.జి.వో.ల సన్నాహాలు

తమ కోర్కెలను అంగీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఒకనెల గడువుయిస్తూ తీర్మానం

మద్రాసు, జూలై 14

ఒకనెల రోజుల వ్యవధిలో తమ కరువు భత్యం రేట్లను, ఇండ్ల అద్దె అలవెన్సు రేట్లను కేంద్ర ఉద్యోగుల స్థాయికి పెంచని పక్షంలో కాల నిర్ణయం లేని సమ్మె జరిపేందుకు రిపబ్లిక్ తీసుకోవాలని తమిళనాడు ఎస్ జీ ఓల సంఘం మహాసభవారు నేడు నిర్ణయం తీసుకొన్నారు

ఈ విషయమై మహాసభ ఒక తీర్మానం చేసింది.

ఆంతకుముందు మహాసభలో ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం ప్రసంగించారు.

సులేఖా పోటీలు

ఈనెల 3 వ తేదీన కలకత్తా యూనివర్శిటీ దర్బారు హాలులో వివేకానంద జయంతోత్సవ సులేఖా వ్యాసరచన పోటీకమిటీ మీటింగు జరిగింది

ఇంగ్లీషు పోటీ విజేతలపేర్లు డాక్టర్ శ్రీ కుమార్ బెనర్జీ, హిందీ, బెంగాలి విజేతల పేర్లు ప్రొ కృష్ణ గోపాల గోస్వామి ప్రకటించారు

ఇంగ్లీషు పోటీలో విజేతలు: ప్రథమశ్రేణి రాంచి యూనివర్శిటీకి చెందిన దిలీప్‌కుమార్ దాస్, మద్రాసు క్రిస్టియన్ కాలేజీకి చెందిన శ్రీ యస్. శివరామ్, వివేకానంద కాలేజీకి చెందిన రూపక్‌దత్ వరుసగా ద్వితీయ, తృతీయ శ్రేణులలోను గెలుపొందినారు

హిందీపోటీ రాయపూర్‌దుర్గామహా విద్యాలయానికి చెందిన రమాకాంత వంద్రాకర్, ఢిల్లీ యూనివర్శిటీకి చెందిన మిస్ ఊర్మిలా కుమారి, పాట్నా ఉమన్స్ కాలేజీకి చెందిన సుధా సహాయి, వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణులలో గెలుపొందినారు.

బెంగాలీ పోటీ బేలూరు రామకృష్ణమిషన్ విద్యాపీఠమునకు చెందిన శ్యామల కుమార్ చక్రవర్తి, కలకత్త